RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 180, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 10 - అక్టోబర్ - 2025 , వెల రూ.5/-

## ఉపాధికి వరం 'మహీంద్రా ఐటీఐ'.. ప్రారంభించిన ప్రధాని మోదీ



మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మహీంద్రా ట్రాక్టర్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

2లో

## బహిరంగ సభలు పెట్టావో జాగ్రత్త.. నటుడు విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు



కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత తాజా పరిణామం

చెన్నైలోని నివాసం వద్ద భారీ భద్రత ఏర్పాటు

2లో

## సీజేఐపైకి చెప్పు విసిరే యత్నం... సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సంచలన నిర్ణయం



సీజేఐ గవాయ్‌పైకి చెప్పు విసిరేందుకు యత్నించిన న్యాయవాది

న్యాయవాది రాకేష్ కిషోర్‌పై కఠిన చర్యలు

సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేసిన సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్

2లో



2లో

## గ్రూప్-1 రగడ... ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత పోరాట ప్రకటన

- గ్రూప్-1 విషయంలో ప్రభుత్వ తప్పులు ఎండగడతామన్న కవిత
- 15వ తేదీ వరకు నిరసన కార్యక్రమాల నిర్వహిస్తామని వెల్లడి
- నియామకాలు రద్దు చేసి మళ్లీ పరీక్ష పెట్టాలని డిమాండ్

## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్.. గెలిస్తేనే పలుకుబడి : బండి సంజయ్

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న బండి సంజయ్

తనకు గ్రూపులు లేవని వెల్లడి

రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను వెల్లడిస్తుందన్న సంజయ్



2లో

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన

# స్థానిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం...

## అభ్యర్థులకు ఎస్ఈసీ కీలక సూచనలు

- తొలి దశ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ
- ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ
- ఈ నెల 11 సాయంత్రంతో ముగియనున్న గడువు
- పోటీ చేసే అభ్యర్థులకు పలు సూచనలు చేసిన ఎన్నికల సంఘం
- నామినేషన్ దాఖలుకు ఐదుగురికి మించి రావొద్దని ఆదేశం
- కేటగిరీల వారీగా డిపాజిట్ ఫీజుల ఖరారు



2లో

హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. తొలి విడత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ వెలువడటంతోనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఎన్నికల బరిలో నిలవాలనుకునే అభ్యర్థుల కోసం ఎస్ఈసీ పలు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,963 ఎంపీటీసీ, 292 జడ్పీటీసీ స్థానాలకు తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాల్సి ఉంటుంది. స్వీకరించిన నామినేషన్లను

## భారత్-యూకే సహజ భాగస్వాములు

- ఢిల్లీలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో ప్రధాని మోదీ భేటీ
- ప్రపంచ స్థిరత్వానికి భారత్-యూకే బంధం ఓ ఆధారం అన్న మోదీ
- భారత్‌లో 9 యూకే యూనివర్సిటీల ఏర్పాటుకు అంగీకారం
- యూకే రాయల్ ఎయిర్‌ఫోర్స్‌కు శిక్షణ ఇవ్వనున్న భారత పైలట్లు
- ఉక్రెయిన్, గాజా సమస్యలపై చర్చలు, దౌత్యానికే మా మద్దతు
- ఇండో-పసిఫిక్‌లో సముద్ర భద్రతపై కలిసి పనిచేయాలని నిర్ణయం



2




2

## స్థానిక ఎన్నికలకు తెలంగాణ హైకోర్టు బ్రేక్... బీసీ రిజర్వేషన్ల జీవోపై స్టే

## 'పీకే' తొలి జాబితాలో 51 మంది అభ్యర్థులు



2లో

పట్నా: బీహార్‌లో నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో సందిడి నెలకొంది. పార్టీలలో చేరికలు కొనసాగుతున్నాయి. పోటీలో దిగేందుకు పలువురు నేతలు ఉబలాటపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ నేత ప్రశాంత్ కిషోర్(పీకే)కు చెందిన జన్ సురాజ్ పార్టీ 51 మంది అభ్యర్థులతో ?కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. వీరిలో 16 శాతం ముస్లిం అభ్యర్థులు ఉన్నారు. 'పీకే' ప్రకటించిన తొలి జాబితాలో మాజీ అధికారులు, రిటైర్డ్ పోలీసు అధికారులు, వైద్యులు మొదలైనవారు ఉన్నారు. వచ్చే నెలలో బీహార్‌లో జరగబోయే రెండు దశల ఎన్నికల్లో పోటీచేయబోయే జన్ సురాజ్ అభ్యర్థుల మొదటి జాబితా ఇది.

## శేషగిరిరావు కుటుంబ బాధ్యత నాదే: మంత్రి లోకేశ్



2

- టీడీపీ కార్యకర్త శేషగిరిరావు ఫ్యామిలీతో మంత్రి లోకేశ్ భేటీ
- ఎన్నికల్లో ఈవీఎం ధ్వంసాన్ని అడ్డుకున్న శేషగిరిరావు
- కుటుంబ బాధ్యత వ్యక్తిగతంగా తీసుకుంటానని హామీ

# ఏపీలో వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ఫోకస్..

## ఆర్ఎస్కేల ప్రక్షాళనకు ఆదేశం

- సచివాలయంలో వ్యవసాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్కే) పునర్వ్యవస్థీకరణకు ఆదేశం
- భూసారం పెంచి ఉత్పాదకత సాధించాలని అధికారులకు సూచన
- 2026 ఖరీఫ్ నాటికి సేంద్రియ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలన్న సీఎం
- రసాయన ఎరువుల వాడకం తగ్గింపుపై రైతులకు అవగాహన కల్పించాలన్న చంద్రబాబు



2లో

అమరావతి: రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కొత్త దిశానిర్దేశం చేసేలా సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్కే) స్వరూపాన్ని పూర్తిగా మార్చి, వాటిని రైతులకు సమస్త సేవలు అందించే కీలక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..

## అధికారంలో ఉన్నా, లేకున్నా స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్



2లో

- విశాఖ ఉక్కు కార్మికులతో మాజీ సీఎం జగన్ భేటీ
- ప్రైవేటీకరణను అడ్డుకుంటామని స్పష్టమైన హామీ
- తమ పోరాటానికి మద్దతివ్వాలని జగన్‌ను కోరిన కార్మిక సంఘాలు

అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో తమ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్మికుల పక్షానే నిలబడతామని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గురువారం నర్సీపట్నం, విశాఖపట్నం పర్యటనలో

## ఏపీ గ్రామీణ బ్యాంకుల విలీనం.. ఐదు రోజుల పాటు నిలిచిపోనున్న సేవలు



2

ఏపీలోని నాలుగు గ్రామీణ బ్యాంకులు ఒకే గొడుగు కిందకు

విలీన ప్రక్రియ కారణంగా ఐదు రోజుల పాటు సేవలకు అంతరాయం

ఈ నెల 9న సాయంత్రం 6 నుంచి 13 ఉదయం 10 వరకు లావాదేవీలు బంద్

ఏటీఎం, యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు కూడా నిలిపివేత

అమరావతి: ముందుగానే ప్లాన్ చేసుకోవాలని ఖాతాదారులకు బ్యాంకు సూచన ఏపీలోని నాలుగు గ్రామీణ బ్యాంకుల ఖాతాదారులకు ఇది ముఖ్యమైన వార్త. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు రాష్ట్రంలోని గ్రామీణ బ్యాంకుల విలీన ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో

## ఉపాధికి వరం 'మహీంద్రా ఐటీఐ'..
## ప్రారంభించిన ప్రధాని మోదీ

ముంబై: మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మహీంద్రా ట్రాక్టర్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని వర్చువల్‌గా గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కేంద్రం గ్రామీణ యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలలో శిక్షణ అందించడం, వారి నూతన అవకాశాలను కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. మహీంద్రా ట్రాక్టర్స్ వృత్తి విద్య, శిక్షణ విభాగం (డీవీఈటీ).. మహారాష్ట్ర రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంఘం (ఎంఎస్ఎస్‌డీఎస్) భాగస్వామ్యంతో గడ్చిరోలిలోని ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటీఐ) కళాశాలలో ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పింది. గడ్చిరోలిలో ఏర్పాటు చేసిన ఈ ట్రాక్టర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా మహీంద్రా సంస్థ ట్రాక్టర్, తరహా వ్యవసాయ యంత్రాల వినియోగంలో యువతకు నైపుణ్యాన్ని అందిస్తుంది. ఇందుకోసం అత్యుత్తమ నిపుణుల సేవలను వినియోగించుకోనుంది. ఈ కేంద్రం బహుళ కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తుంది. ఈ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, ఫార్మ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ ప్రెసిడెంట్ విజయ్ నక్రా మీడియాతో మాట్లాడుతూ 'గడ్చిరోలిలో మహీంద్రా ట్రాక్టర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించినందుకు ఎంతో సంతోషిస్తున్నాం. మహారాష్ట్ర కేవలం ఒక ప్రముఖ పారిశ్రామిక కేంద్రం మాత్రమే కాదు.. వ్యవసాయ రంగానికి కూడా ప్రాధాన్యత కలిగిన రాష్ట్రం. గ్రామీణ యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం చేసుకోవడం మాకు గర్వకారణం' అని అన్నారు. 1963లో స్థాపితమైన మహీంద్రా ట్రాక్టర్స్ నాలుగు దశాబ్దాలుగా భారతదేశంలో నంబర్ వన్ ట్రాక్టర్ బ్రాండ్‌గా నిలిచింది. ఇటీవల 50కిపైగా దేశాలలో నాలుగు మిలియన్ ట్రాక్టర్లను విక్రయించి, మరో మైలురాయిని దాటింది. మహీంద్రా ట్రాక్టర్స్ మన్నిక, పనితీరు, విశ్వసనీయతకు పేరొందింది. ఈ ట్రాక్టర్లు వ్యవసాయ పనులకు అత్యుత్తమంగా ఉపయోగపడేలా తీర్చిదిద్దారు. నాణ్యత, తయారీ ప్రమాణాలలో అత్యుత్తమ ప్రతిభకు డెమింగ్ అవార్డును మహీంద్రా ట్రాక్టర్స్ అందుకుంది. 300కు మించిన ట్రాక్టర్ మోడళ్లతో, స్థిరమైన అమ్మకాలు కలిగి, అంతర్జాతీయంగానూ మహీంద్రా ట్రాక్టర్స్ పేరుగాంచింది.

## బహిరంగ సభలు పెట్టావో జాగ్రత్త..
## నటుడు విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు

ఢిల్లీ: ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు రావడం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. భవిష్యత్తులో బహిరంగ సభలు నిర్వహిస్తే ఆయన ఇంటికి బాంబు పెడతామని ఓ ఆగంతుకుడు పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నీలాంగరైలోని విజయ్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసుల కథనం ప్రకారం కన్యాకుమారి నుంచి ఓ వ్యక్తి అత్యవసర నంబర్ 100కు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇటీవలే కరూర్‌లో విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించిన విషాద ఘటన నేపథ్యంలో ఈ బెదిరింపు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం పోలీసులు ఫోన్ కాల్ ఆధారంగా నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు కరూర్ ఘటన తర్వాత విజయ్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మృతుల కుటుంబసభ్యులకు వ్యక్తిగతంగా వీడియో కాల్స్ చేస్తూ పరామర్శిస్తున్నారు. "నేను మీకు అండగా ఉన్నాను" అని వారికి భరోసా ఇస్తూ, త్వరలోనే నేరుగా కలుస్తానని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని కూడా ఆయన ప్రకటించారు. అయితే, ఈ ఘటనపై విజయ్ న్యాయపరమైన చిక్కులను కూడా ఎదుర్కొంటున్నారు. తొక్కిసలాట జరిగిన తర్వాత విజయ్ ఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారని మద్రాస్ హైకోర్టు విమర్శించింది. ఈ ఘటనపై కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ విజయ్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కాగా, ఈ దుర్ఘటనపై సీబీఐ విచారణ జరపాలని మృతులలో ఒకరైన 13 ఏళ్ల బాలుడి తండ్రి పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం.

## సీజేఐపైకి చెప్పు విసిరే యత్నం...
## సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సంచలన నిర్ణయం

ఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్‌పైకి చెప్పు విసిరేందుకు యత్నించిన ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అనూహ్య పరిణామం నేపథ్యంలో, న్యాయవాది రాకేష్ కిషోర్‌పై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఆయన తాత్కాలిక సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న ఈ ఘటనను ఎస్‌సీబీఏ తీవ్రంగా పరిగణించింది. రాకేష్ కిషోర్ తాత్కాలిక సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తున్నామని, అసోసియేషన్ సభ్యుల జాబితా నుంచి ఆయన పేరును తొలగిస్తున్నామని ఎస్‌సీబీఏ ఓ తీర్మానంలో స్పష్టం చేసింది. ఈ మేరకు లైవ్ లా నివేదించింది. ఇదిలా ఉండగా, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) కూడా రాకేష్‌ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. మరోవైపు, ఆయనపై క్రిమినల్ కోర్టు ధిక్కారణ చర్యలు చేపట్టేందుకు కూడా రంగం సిద్ధమవుతోంది. 71 ఏళ్ల రాకేష్ కిషోర్‌పై చట్టపరమైన చర్యలు ప్రారంభించేందుకు అనుమతి కోరుతూ అటార్నీ జనరల్‌కు ఇప్పటికే ఓ లేఖ పంపినట్లు సమాచారం. ఈ ఘటన న్యాయవ్యవస్థలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## గ్రూప్-1 రగడ...
## ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత పోరాట ప్రకటన



హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-1 నియామకాల వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వరుస ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గ్రూప్-1 అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ నెల 15న డివిజన్ బెంచ్ వెలువరించబోయే తీర్పు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని కవిత పేర్కొన్నారు. అందుకే, ఆ రోజు వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆమె స్పష్టం చేశారు. విద్యార్థి అమరవీరుల సాక్షిగా తమ పోరాటాన్ని నిన్ననే ప్రారంభించామని ఆమె గుర్తుచేశారు. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఫలితాలు వెలువడే వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం తప్పులు చేసిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ఈ అంశాన్ని తాను శాసనమండలిలో ప్రస్తావించినప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. ప్రస్తుతం చేపట్టిన నియామకాలను వెంటనే రద్దు చేసి, మళ్లీ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆశిస్తున్నట్లు కవిత తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ఒత్తిడితోనైనా ప్రభుత్వం స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాన్ని గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని కవిత హెచ్చరించారు. అభ్యర్థులకు తమ సంస్థ 'జాగృతి' ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.

## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్..
## గెలిస్తేనే పలుకుబడి : బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు. అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది" అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## భారత్-యూకే సహజ భాగస్వాములు

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల్లో భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి, ఆర్థిక ప్రగతికి ఒక ముఖ్యమైన స్తంభంలా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో గురువారం రాజ్‌భవన్‌లో జరిగిన భేటీ అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య రక్షణ, విద్య, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రక్షణ రంగంలో ఇరు దేశాలు ఒక చరిత్రాత్మక ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం, భారత వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్లు యూకేలోని రాయల్ ఎయిర్‌ఫోర్స్‌లో శిక్షకులుగా పనిచేయనున్నారు. ఇది ఇరు దేశాల సైనిక సహకారంలో ఒక కొత్త అధ్యాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. అదేవిధంగా, విద్యారంగంలోనూ భారీ ముందడుగు పడింది. యూకేకు చెందిన తొమ్మిది ప్రముఖ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను భారత్‌లో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ఇటీవలే సౌతాంప్టన్ యూనివర్సిటీ గురుగ్రామ్‌లో తన క్యాంపస్‌ను ప్రారంభించిందని, తొలి బ్యాచ్ విద్యార్థులు ప్రవేశాలు కూడా పొందారని ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. ఉక్రెయిన్, గాజాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతిని పునరుద్ధరించే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని మోదీ పునరుద్ఘాటించారు. ఇండో-పసిఫిక్, పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం, సముద్ర భద్రతలో సహకారాన్ని పెంచుకోవాలని ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టబద్ధమైన పాలన వంటి ఉమ్మడి విలువలపై ఇరు దేశాల సంబంధాలు ఆధారపడి ఉన్నాయని మోదీ అన్నారు. యూకేలో స్థిరపడిన 18 లక్షల మంది ప్రవాస భారతీయులు ఇరు దేశాల మధ్య సజీవ వారధిగా నిలుస్తున్నారని, వారి సహకారంతోనే మన స్నేహం మరింత బలపడిందని కొనియాడారు. సాంకేతికత, ప్రతిభ ఆధారంగా మన భాగస్వామ్యం విశ్వసనీయంగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా) తర్వాత యూకే ప్రధాని భారీ వ్యాపార ప్రతినిధి బృందంతో భారత్‌కు రావడం.. ఇరు దేశాల మధ్య ఏర్పడిన కొత్త ఉత్తేజానికి నిదర్శనమని ప్రధాని మోదీ అభివర్ణించారు.

## స్థానిక ఎన్నికలకు తెలంగాణ హైకోర్టు బ్రేక్...
## బీసీ రిజర్వేషన్ల జీవోపై స్టే

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు ఆరంభంలోనే బ్రేక్ పడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.9 అమలును నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నిన్న విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్‌పై ప్రతిష్టంభన నెలకొంది. ప్రభుత్వం జారీ చేసిన ఈ జీవోను సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై రెండు రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న న్యాయస్థానం, జీవో అమలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం సమర్పించే కౌంటర్‌పై అభ్యంతరాలు తెలిపేందుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో శుక్రవారం నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఎన్నికల భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. తదుపరి విచారణలో వెలువడే న్యాయస్థానం తీర్పుపైనే ఎన్నికల ప్రక్రియ ఆధారపడి ఉంటుంది.

## స్థానిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం...
## అభ్యర్థులకు ఎస్ఈసీ కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

అభ్యర్థులు తమ నామినేషన్లను ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాల్సి ఉంటుంది. స్వీకరించిన నామినేషన్లను అక్టోబర్ 12న అధికారులు పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 15వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో, జడ్పీటీసీ అభ్యర్థులు జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చెల్లించాల్సిన డిపాజిట్ వివరాలను కూడా ఎస్ఈసీ స్పష్టం చేసింది. జడ్పీటీసీ బరిలో నిలిచే జనరల్ అభ్యర్థులు రూ.5,000, రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులు రూ.2,500 చొప్పున డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఎంపీటీసీ స్థానానికి పోటీపడే జనరల్ అభ్యర్థులు రూ.2,500, రిజర్వ్ అభ్యర్థులు రూ.1,250 డిపాజిట్‌గా చెల్లించాలని తెలిపింది. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థులు పూర్తి ధృవపత్రాలు, ఫోటోలు, డిపాజిట్ రసీదును తప్పనిసరిగా జతచేయాలని ఎస్ఈసీ పేర్కొంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు కేవలం నలుగురు మాత్రమే కార్యాలయంలోకి రావాలని, మొత్తం ఐదుగురికి మించి అనుమతి లేదని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

## 'పీకే' తొలి జాబితాలో 51 మంది అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి

వచ్చే నెలలో బీహార్‌లో జరగబోయే రెండు దశల ఎన్నికల్లో పోటీచేయబోయే జన్ సురాజ్ అభ్యర్థుల మొదటి జాబితా ఇది. ఈ జాబితాలో 16 శాతం ముస్లిం అభ్యర్థులతో పాటు 17 శాతం మంది వెనుకబడిన వర్గాలకు చెందినవారున్నారు. ఎన్నికల వ్యూహకర్త నుండి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ రాజకీయాల్లో పేరుకుపోయిన అవినీతిని ఎత్తిచూపారు. ఈ నేపథ్యంలోనే పార్టీ నుంచి పోటీచేసే అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి క్లీన్ ఇమేజ్ కీలక అంశంగా గుర్తించారు. ఇదిలావుండగా బీహార్ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని ప్రశాంత్ కిశోర్ ఇటీవల స్పష్టం చేశారు. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)తో జతకడతారంటూ వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. తమ కూటమి ప్రజలతోనే ఉంటుందని అన్నారు. బీహార్‌ను దోచుకోవడానికే పోరాటం జరుగుతోందని, ఇది సీట్ల కోసం జరుగుతున్న యుద్ధం కాదని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమిలో సీట్ల పంపకాలపై తీవ్ర చర్చలు జరుగుతున్న తరుణంలో ప్రశాంత్ కిశోర్, చిరాగ్ పాశ్వాన్ మధ్య పొత్తు కుదరవచ్చనే ప్రచారం జరిగింది. కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్, మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీకి 40 సీట్లు కేటాయించాలని కోరుతున్నారని సమాచారం. గత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు స్థానాల్లోనూ తాము గెలిచామని, ఈసారి కూడా తమకు అదే స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలని పాశ్వాన్ డిమాండ్ చేస్తున్నారు.

## శేషగిరిరావు కుటుంబ బాధ్యత నాదే: మంత్రి లోకేశ్

అమరావతి: టీడీపీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని, మనమంతా ఒకే కుటుంబమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ నేతల దాడికి గురై, ఇటీవల గుండెపోటుతో మరణించిన పల్నాడు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు కుటుంబానికి ఆయన పూర్తి భరోసా ఇచ్చారు. ఆ కుటుంబ బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటున్నట్లు ప్రకటించారు. గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో శేషగిరిరావు భార్య కృష్ణవేణి, వారి కుమారుడు, కుమార్తెతో లోకేశ్ మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. తామంతా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని సూచించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో అప్పటి వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో పోలింగ్ ఏజెంట్‌గా ఉన్న శేషగిరిరావు ఆయనను వీరోచితంగా అడ్డుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ కార్యకర్తల దాడిలో ఆయన గాయపడ్డారు. కాగా, రెండు నెలల క్రితం ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన శేషగిరిరావు పోరాటం మా అందరికీ స్ఫూర్తిదాయకం. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటాం. శేషగిరిరావు కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాదు, వారి బాధ్యతను నేను వ్యక్తిగతంగా తీసుకుంటున్నాను" అని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ గ్రామీణ బ్యాంకుల విలీనం..
## ఐదు రోజుల పాటు నిలిచిపోనున్న సేవలు

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు రాష్ట్రంలోని గ్రామీణ బ్యాంకుల విలీన ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో దాదాపు ఐదు రోజుల పాటు కీలక బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రకటించింది. సాంకేతిక అనుసంధాన పనుల కారణంగా ఈ అంతరాయం ఏర్పడనుందని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే... ఏపీలో కార్యకలాపాలు సాగిస్తున్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులను కలిపి 'ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు'గా ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నాలుగు బ్యాంకుల డేటాను ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకొచ్చే ప్రక్రియలో భాగంగా ఈ నెల 9వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ ఉదయం 10 గంటల వరకు అన్ని రకాల బ్యాంకింగ్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. ఈ ఐదు రోజుల వ్యవధిలో బ్యాంక్ బ్రాంచ్‌లతో పాటు ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఐఎంపీఎస్ వంటి ఆన్‌లైన్ సేవలు కూడా పనిచేయవని బ్యాంకు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కాలంలో అక్టోబర్ 11 (రెండో శనివారం), 12 (ఆదివారం) బ్యాంకులకు సెలవులు అయినప్పటికీ, సాధారణంగా పనిచేసే ఆన్‌లైన్ సేవలు కూడా అందుబాటులో ఉండవని పేర్కొంది. ఈ ప్రక్రియ వల్ల ఖాతాదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని బ్యాంకు యాజమాన్యం పేర్కొంది. సేవల్లో అంతరాయం ఏర్పడనున్నందున, ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించింది. అవసరమైన నగదు విత్‌డ్రాలు, ఇతర పనులను ఈ నెల 9వ తేదీ సాయంత్రం 6 గంటలలోపే పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. విలీనం పూర్తయిన తర్వాత ఖాతాదారులకు మరింత మెరుగైన, సమర్థవంతమైన సేవలు అందిస్తామని బ్యాంకు హామీ ఇచ్చింది.

## అధికారంలో ఉన్నా, లేకున్నా
## స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్

మొదటి పేజీ తరువాయి





కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గురువారం నర్సీపట్నం, విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన ఉక్కు పరిశ్రమ ఉద్యోగులకు జగన్ ఈ మేరకు హామీ ఇచ్చారు. పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు జగన్‌ను కలిసి, తమ ఆందోళనలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నికలకు ముందు ఉక్కు కర్మాగారాన్ని కాపాడతామని వాగ్దానం చేసిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పూర్తిగా విస్మరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని కార్మికులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు వైసీపీ వర్గాలు వెల్లడించాయి. కర్మాగారం మనుగడ కోసం తాము చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు జగన్‌ను అభ్యర్థించారు. కార్మికుల విజ్ఞప్తిపై జగన్ సానుకూలంగా స్పందించారు. "అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే మా వైఖరిలో మార్పు లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవడమే మనందరి ఉమ్మడి లక్ష్యం. మీ పోరాటంలో వైసీపీ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుంది" అని ఆయన కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ పోరాటంలో తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వం ముందు మూడు కీలక డిమాండ్లను ఉంచారు. కేంద్ర ప్రభుత్వంపై రాజకీయంగా ఒత్తిడి తీసుకొచ్చి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకునేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేకంగా క్యాప్టివ్ గనులను కేటాయించాలని, తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని కోరారు. కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (%ూూ×ూ%)లో విలీనం చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో ఉద్యోగాల నుంచి తొలగించిన కార్మికులందరినీ బేషరతుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కూడా వారు తమ డిమాండ్లలో పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఏపీలో వ్యవసాయంపై
## సీఎం చంద్రబాబు ఫోకస్..
## ఆర్ఎస్కేల ప్రక్షాళనకు ఆదేశం

మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు ప్రభుత్వ సేవలు అందించడంలో ఆర్ఎస్కేలే ప్రధాన పాత్ర పోషించాలని స్పష్టం చేశారు. రైతులు ప్రతి చిన్న అవసరానికి వేర్వేరు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అన్ని సేవలు ఒకేచోట లభించేలా ఆర్ఎస్కేలను పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు భూసారాన్ని పరిరక్షించడం అత్యంత ముఖ్యమని చంద్రబాబు పేర్కొన్నారు. భూమికి అవసరమైన పోషకాలను అందించి, సారాన్ని పెంచడం ద్వారానే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. భూసారంలో ఉన్న లోపాలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో సేంద్రియ, ప్రకృతి సేద్యానికి పెద్దపీట వేయాలని సీఎం స్పష్టం చేశారు. 2026 ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు పెద్ద ఎత్తున సేంద్రియ సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం వల్ల పర్యావరణానికి, రైతు ఆరోగ్యానికి, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో వివరించి వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న ఏ మార్పు అయినా క్షేత్రస్థాయి సిబ్బందికి ముందుగా పూర్తిస్థాయిలో తెలిసి ఉండాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తా..
## తేజస్వి యాదవ్ సంచలన ప్రకటన




ఢిల్లీ: బీహార్‌లో ఎన్నికల సమరం రసవత్తరంగా సాగుతోంది. షెడ్యూల్ కంటే ముందే ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకుపోగా.. ప్రస్తుతం ఎన్నికల షెడ్యూల్ విడుదలవ్వడంతో ఇప్పుడు మరింత వేగం పుంజుకుంది. అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు తాయిలాలు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆయా వర్గాలను ఆకట్టుకునేందుకు హామీలు కుమ్మరించారు. తాజాగా ఆ జాబితాలో ఆర్జేడీ కూడా చేరింది. యువతే లక్ష్యంగా తేజస్వి యాదవ్ అతి పెద్ద సంచలన హామీ ప్రకటించారు. తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ సంచలన ప్రకటన చేశారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి రాగానే అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని అతి పెద్ద హామీ ప్రకటించారు. తన వాగ్దానానికి ఎలాంటి ధోకా లేదని.. డేటా ఆధారంగానే ఈ హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే బాధ్యత తనదేనని తేజస్వి యాదవ్ చెప్పుకొచ్చారు. అది కూడా ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోపు అందుకు వీలుగా చట్టం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. బీహార్‌లో ఉద్యోగం లేని ఇల్లు లేకుండా చేయడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 20 ఏళ్లుగా బీహార్ నిరుద్యోగ సమస్యతో కొట్టిమిట్టాడుతోందని విమర్శించారు. బీహార్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని తెలిపారు. ఎన్డీఏ భాగస్వాములైన జేడీయూ, బీజేపీలు ఉద్యోగ హామీ ఇవ్వడం లేదని, నిరుద్యోగ భృతిని ఇస్తామని చెబుతున్నాయన్నారు. కానీ విపక్ష కూటమి అధికారంలోకి రాగానే 20 రోజుల్లోపు ఉద్యోగాల కోసం చట్టాన్ని తీసుకువస్తామని వివరించారు. ఇక 20 నెలల్లోపు ప్రభుత్వ ఉద్యోగం లేని బీహార్ ఇల్లు లేకుండా చేయడమే తమ సంకల్పం అని పేర్కొన్నారు. 'ఇది నా ప్రతిజ్ఞ.. జుమ్లేబాజీ కాదు' అని తెలిపారు. బీహార్ ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారని.. సామాజిక న్యాయంతో పాటు బీహార్ ప్రజలకు ఆర్థిక న్యాయం కూడా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇది సాధ్యమే.. దీనికి సంకల్ప శక్తి అవసరం అని చెప్పారు. మా హామీలను ఎన్డీఏ కూటమి కాపీ కొడుతోందని విమర్శించారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మాత్రం నవంబర్ 14న జరగనుంది. ఓ వైపు ఎన్డీఏ-ఇండియా కూటమిలు నువ్వానేనా? అన్నట్టుగా ఫైటింగ్ చేస్తుండగా.. ఇంకోవైపు ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ ఎన్నికల అరంగ్రేటంతో పోరాడుతున్నారు. అయితే ఈసారి ప్రజలు ఏ పార్టీకి అధికారం కట్టబెడతారో వేచి చూడాలి.

## ఎన్ ఐఆర్ డి ఆధ్వర్యంలో "జలసంవాద్" నీటి ప్రాముఖ్యత పై సెమినార్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్ ఐఆర్ డి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవెలప్మెంట్ రాజేంద్రనగర్



లో రెండు రోజు ల జలసంవాద్ నీటి ప్రాముఖ్యత అనే అంశం పై శిక్షణ కార్యక్రమం విభవాని ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజీవ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విభవాని ఇండియా, ప్రదీప్ కుమార్ సింగ్ డైరెక్టర్ ఉన్నతి భారతి అభియాన్, డాక్టర్ రమేష్ డైరెక్టర్ ఎన్ ఐఆర్ డి ఇన్స్టిట్యూట్ , హరిప్రసాద్ స్టేట్ కోఆర్డినేటర్ విభవాని ఇండియా ఈ శిక్షణ లో భాగంగా నీటిని ఏ విధంగా ఒడిసి పట్టాలి, ప్రజల బాధ్యత, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల బాధ్యత అనే అంశాలు చర్చించి తీసుకోవాల్సిన చర్యలు జాగర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, కేరళ రాష్ట్రాల నుండి స్వచ్ఛంద సంస్థలు, విద్య సంస్థలు, టెక్నికల్ ఇన్స్టిట్యూట్లు నుండి 60 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 23 లోపు మ్యానువల్ స్కావెంజర్స్ పై అభ్యంతరాలు అందించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నేటి శుభోదయ ::: అక్టోబర్ 23లోపు మ్యానువల్ స్కావెంజర్స్ పై అభ్యంతరాలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు, భారత ప్రభుత్వం జారీ చేసిన మాన్యువల్ స్కావెంజర్స్ యొక్క మార్గదర్శకాలను అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం 2013 ప్రకారం మాన్యువల్ స్కావెంజర్ సర్వే కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన సర్వేలో ఖమ్మం జిల్లాలో ఎటువంటి మ్యానువల్ స్కావెంజర్స్ గుర్తించలేదని తెలిసిందని దీనిపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 23 సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయం, కలెక్టరేట్, రూమ్ నెంబర్ %ూ%-34 నందు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 23 సాయంత్రం ఐదు గంటల వరకు ఎటువంటి అభ్యంతరాలు రాకపోతే ఖమ్మం జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ లేని జిల్లాగా ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైద్యరంగంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కూటమి ప్రభుత్వం ముందంజ....



కూనవరం అక్టోబర్ 9: (నేటి శుభోదయం): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కోతులు గుట్ట కమ్యూనిటీ హాస్పిటల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ద్వారా ప్రజలకు వైద్య అధికారి సూపర్నెంట్ మహేష్ గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ద్వారా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వైద్యరంగంలో ప్రతి పేద మధ్యతరగతి కుటుంబం లబ్ధి పొందే విధంగా ముఖ్యంగా లైఫ్ ఇన్సూరెన్స్ అనేది గతంలో 18% ఉండేది ఇప్పుడు జీరో పర్సెంట్ అవ్వడం జరిగింది అలాగే తగ్గిన జీఎస్టి ద్వారా కోవిడ్ వ్యాక్సిన్లు ఆక్సిజన్ దీర్ఘకాలిన వ్యాధులతో బాధపడేవారు గుండె జబ్బు షుగర్ ఎన్నో రకాలైన వ్యాధులకు జీఎస్టీ ద్వారా మందులు రేట్లు తగ్గడం జరిగింది అని ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని ఎంపీడీవో జగన్నాథ రావు కూనవరం మండల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి ఎడ్ల రాంబాబు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలి

### ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జ్ గ్రంధీ ప్రవీణ్ కుమార్



వైరా, నేటి శుభోదయ ::: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు సీట్లు కేటాయించి సముచిత స్థానం ఇవ్వాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇన్చార్జ్ గ్రంధీ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఆర్యవైశ్యులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ చైర్మన్ గా కల్వ సుజాతను నియమించారని ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ,వార్డు మెంబర్ల సీట్లను ఆర్యవైశ్యులకు కొన్ని కేటాయించాలని రిజర్వేషన్ ప్రకారం ఆయన అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజాపాలన ప్రభుత్వాన్ని దీవించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ముందుకు తీసుకొచ్చి ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందటమే ప్రభుత్వ ఉద్దేశం అని ఆయన అన్నారు.

## పాత కాంగ్రెస్ మిత్రుల కలయిక



ఖమ్మం , నేటి శుభోదయ ::: యువజన కాంగ్రెస్ జిల్లా, రాష్ట్ర నేతలు, కాంగ్రెస్ పార్టీలో జిల్లాలో తమకుంటు ఒక రాజకీయ ముద్ర వేసుకొని స్వచ్ఛమైన రాజకీయ నాయకులుగా నిస్వార్థ సేవలందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్, నాగుబండి రాంబాబులు కలిసిన ఆనంద వేళ. సోదర సమానులు నాగుబండి రాంబాబు స్వగృహం నందు గురువారం ఆనందంగా గడిపి గత తాలుకా రాజకీయ అనుభవాలను నేమరవేసుకోవడం జరిగింది. నాగుబండి రాంబాబును కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ , బచ్చు మధు, శెట్టి రంగారావు, జివివిఎల్ నరసింహారావు, చౌడం నరసింహారావు తదితరులు వున్నారు. వీరందరు రాంబాబుతో గడిపిన అనేక జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆప్తులను కలిస్తే ఆ ఆనందాలే వేరు అన్న తీరుగా వుంది వీరి కలయిక.

# విజయ వాడ, హైదరాబాద్ హైవే విస్తరణ

- కిలోమీటర్‌కు రూ.45 కోట్ల అంచనా
- హైదరాబాద్-విజ యవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ
- నవంబర్ నాటికి డీపీఆర్ పూర్తి చేయాలని లక్ష్యం
- మొత్తం రూ.10,391 కోట్లతో భారీ ప్రాజెక్టు
- వచ్చే ఏడాది మార్చి కల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి
- ఏపీలో కొత్తగా 162 హెక్టార్ల భూసేకరణకు ఏర్పాట్లు
- 231 కిలోమీటర్ల మేర విస్తరణ పనులు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత కీలకమైన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) ఆరు వరుసల విస్తరణ పనులు ఊపందుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను నవంబర్ మొదటి లేదా రెండో వారంలోగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం వచ్చే ఏడాది మార్చి నాటికి టెండర్ల ప్రక్రియను ముగించి, వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తెలంగాణలోని దండుమల్కాపూర్ సమీపంలోని ఆందోల్ మైసమ్మ ఆలయం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కనకదుర్గమ్మ గుడి వరకు మొత్తం 231.32 కిలోమీటర్ల మేర ఈ రహదారిని విస్తరించనున్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం మొత్తం రూ.10,391.53 కోట్లు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో నిర్మాణ పనులకు రూ.6,775.47 కోట్లు, భూసేకరణ వంటి ఇతర అవసరాలకు రూ.3,616.06 కోట్లు కేటాయించారు. దీని ప్రకారం కిలోమీటర్ నిర్మాణానికి సగటున రూ.44.92 కోట్లు ఖర్చు చేయనున్నారు. ప్రాజెక్టులో భాగంగా రహదారి వెంట పలు కీలక నిర్మాణాలు చేపట్టనున్నారు. 33 మేజర్ జంక్షన్లు, 105 మైనర్ జంక్షన్లతో పాటు 4 కొత్త ఫ్లైఓవర్లు, 17 వెహికల్ అండర్‌పాస్‌లు, ఓవర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఏపీ పరిధిలో రెండు కొత్త బైపాస్‌లను కూడా నిర్మించనుండగా, మొత్తం ప్రాజెక్టులో 22.5 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ విధానంలో రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం 94 చోట్ల విశ్రాంతి ప్రాంతాలు, 16 బస్ షెల్టర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ పరిధిలో కొత్తగా 162 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని, దీనికి సుమారు రూ.1,414 కోట్లు అవసరమని అధికారులు తేల్చారు. భూసేకరణ, ఇతర అడ్డంకులపై చర్చించేందుకు ఇటీవలే ఎన్‌హెచ్ఏఐ, రోడ్లు-భవనాల శాఖ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖలతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. డీపీఆర్‌ను ఖరారు చేసేందుకు వీలుగా రహదారి మార్గంలోని విద్యుత్ స్తంభాలు, చెట్లు, ఇతర నిర్మాణాల వివరాలను అక్టోబర్ చివరి నాటికి అందించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలన్నీ పూర్తయ్యాక, తుది డీపీఆర్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనున్నారు.

## అవధానిగా క్రమాంతం పట్టా సాధించిన ఋత్విక్ శర్మ

### విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటూ వేద పరిరక్షణకు తోడ్పడాలి
### డాక్టర్ కాపా మురళీకృష్ణ
### వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన చిరు సత్కారం



వైరా, నేటి శుభోదయ ::: వైరా లోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల వేద పండితులైన దుర్భాకుల కుమార్ శర్మ, రాధిక కామేశ్వరి దంపతుల కుమారుడు ఋత్విక్ శర్మ జాతీయ స్థాయిలో





పలు వేద పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణుడయ్యాడు. క్రమాంతం పట్టా సర్టిఫికెట్ ను అవధానిగా ప్రథమంగా జాతీయ స్థాయిలో అందుకొని ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత పొందాడు. వేద పండితులు దుర్భాకుల కుమార శర్మ మాట్లాడుతూ తన కుమారుడు తొమ్మిదో సంవత్సరం ఉపనయన అనంతరం పదో సంవత్సరంలో హైదరాబాదులోని శ్రీ వెంకటేశ్వర విద్యారణ్య చేర్యాల నందు వేద విద్యాభ్యాసం చేసి వేద విద్యలో మూలం క్రమం పూర్తి చేసుకుని జాతీయ స్థాయిలో పలు వేద పరీక్షల్లో శృంగేరి మఠం రాజమండ్రి వేములవాడ విజయవాడ కౌతాపూర్ణానంద వారిచే నిర్వహించబడిన స్వధర్మ స్వరాజ్య సంగం మణి మనోహర సంస్థల్లో క్రమాంతం పట్టా సర్టిఫికెట్ అందుకని అవధానిగా పేరుగాంచాడని తెలిపారు. ఈ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి వేద పాఠశాలలో గురువారం



ఋత్విక్ శర్మకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ చిన్న వయసులోనే వేద విద్య అభ్యసించటం మంచి వరం అని అన్నారు. వేద విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటూ వేద పరిరక్షణకు తోడ్పడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఋత్విక్ శర్మ భవిష్యత్తులో మరెన్నో వేదాలలో ఘనాపాటి అవ్వాలని కోరుతూ దృశ్యాలువాతో అభినందనలు తెలియజేసి సత్కరించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత తదితరులు ఋత్విక్ శర్మను ఘనంగా సన్మానించారు. అవధానిగా పట్టా సర్టిఫికెట్ అందుకున్న శర్మను శ్రీ సత్యసాయి వేద పాఠశాల విద్యార్థులు సత్యసాయి


वेद शास्त्र परिषत् - राजमहेन्द्रवरम्
VEDA SASTRA PARISHAT - RAJAMAHENDRAVARAM
వేద శాస్త్ర పరిషత్తు - రాజమహేంద్రవరము
पञ्जीकृत सङ्ख्या : 1/1937-38 दि. 13.04.1937
Regd No : 1/1937-38 dt 13.04.1937
రిజిష్టర్ నెం : 1/1937-38 తేదీ 13.04.1937
web : www.vsprjyindia.com
PATTA NUMBER / प्रमाणपत्र सङ्ख्या / పట్టా నెంబరు 1092
वेदो धर्ममूलम्
Vedo Dharmamoolam
వేదో ధర్మమూలమ్
साङ्गो वेदोऽध्येतव्यः
Sango Vedodhyetavyaha
సాఙ్గో వేదోஉధ్యేతవ్యః

वेदशास्त्र परिषत् राजमहेन्द्रवरम् कार्यनिर्वाहक वर्गेण नियुक्तैः परीक्षाधिकारिभिः श्री विश्वावसु नाम संवत्सरे श्रावणबहुलाष्टम्यां (श्रीकृष्णजन्माष्टम्यां१६.०८.२०२५) कृतायां कृष्णयजुर्वेदीय तैत्तिरीय शाखायाः क्रमांत परीक्षायां ब्रह्म श्री दुर्भाकुल ऋत्विक् उत्तीर्णः ।

Brahmasri Durbhakula Rutwik passed Krishnayazurvedam,Taittireeya sakha, Kramantam Examination conducted by the examinors appointed by the executive committee of Veda Sastra Parishat, Rajamahendravaram on Sri Viswavasu Nama Samvastara Shravana Bahulastami ( Sri Krishna Janmastami i.e. 16.08.2025 ).

వేదశాస్త్రపరిషత్తు, రాజమహేంద్రవరము కార్యనిర్వాహక వర్గము చేత నియమింపబడిన పరీక్షాధికారులచే శ్రీ విశ్వావసునామ సంవత్సరము శ్రావణ బహుళాష్టమి (శ్రీకృష్ణజన్మాష్టమి,అనగా 16.08.2025) న జరుపబడిన కృష్ణయజుర్వేదము, తైత్తిరీయశాఖ, క్రమాంతం పరీక్షలో బ్రహ్మశ్రీ దుర్భాకుల ఋత్విక్ ఉత్తీర్ణులయినారు.

1) पितृ नाम : श्री दुर्भाकुल कुमार एवधानि ।
Father's Name : Sri Durbhakula Kumara Avadhani.
తండ్రి పేరు : శ్రీ దుర్భాకుల కుమార అవధాని.
2) गुरु नाम : श्री कोटंराजु सीताराम धनपाठी ।
Teacher's Name : Sri Kotamraju Seetha rama Ghanapathi.
గురువు పేరు : శ్రీ కోటంరాజు సీతారామ ఘనపాఠీ.
3) वासस्थानम् : नंदिगाम, कृष्णा जिल्ला, आन्ध्रप्रदेश् ।
Address : Nandigama, Krishna Dist, Andhra Pradesh.
చిరునామా : నందిగామ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.

परीक्षाधिकारिणः/Examiners/పరీక్షాధికారులు
1)
2)
3)
स्थापनम् 13-4-1937
राजमहेन्द्रवरम्
Rajamahendravaram
రాజమహేంద్రవరము
दिनाङ्कः/Date/తేదీ : 16.08.2025
अध्यक्ष/President/అధ్యక్షులు ( Signature of President )
कार्यदर्शी /Secretary/కార్యదర్శి ( Signature of Secretary )

ప్రేమామృత ట్రస్టు నిర్వాహకులు కుటుంబ సభ్యులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఏజెన్సీ చట్టాలను అమలు చేయని అధికారులపై క్రిమినల్ కేసులు వెయ్యండి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్

కూనవరం: అక్టోబర్ 9:(నేటి శుభోదయం) : గురువారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో వేలేరుపాడు లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భారత రాజ్యాంగం ఆదివాసుల హక్కుల రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ చట్టాలను అమలు చేయని ఏజెన్సీ ప్రాంత అధికారులు పై క్రిమినల్ కేసులు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలేరుపాడు మరియు ఏలూరు జిల్లా ఏజెన్సీ ఉన్న ప్రాంతంలో ఆదివాసి చట్టాలను అమలు చేయకుండా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీని మూలాన ఏజెన్సీ ప్రాంత హక్కులు ఆదివాసులకు అందని ద్రాక్ష గానే మిగులుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. వేలేరుపాడు మండలంలో పోలవరం ప్రాజెక్టు కింద ముంపుకు గురవైన ఆదివాసులకు చాలా మందికి



ఇప్పటికీ సరైన న్యాయం జరగలేదని భూమికి భూమి కోసం నష్టపరిహారం కోసం ఇంకా కార్యాలయాలు చుట్టూ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆయన అన్నారు. అన్ని హక్కుపత్రాలు ఉన్న కొంత మందికి భూమి లేదంటూ సాకులు చూపిస్తూ, ఆదివాసిల దగ్గర ఉన్నవి నకిలీ ధ్రువపత్రాలని అధికారులు చెప్పటం దుర్మార్గమైన విషయమని అన్నారు. కానీ మైదాన ప్రాంతాల నుండి పలసల వచ్చి వేలేరుపాడు ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టానికి వ్యతిరేకంగా నివాసాలు ఏర్పరచుకొని అక్రమ కట్టడాలు కట్టుకొని భూకబ్జాలు చేసి ప్రభుత్వ భూములను ఆదివాసి భూములను ఆక్రమించుకొని వ్యవసాయం చేసుకుంటున్న వారికి మాత్రం ఎటువంటి కొర్రి లేకుండా దొడ్డిదారిలో కోట్ల రూపాయలు పోలవరం నష్టపరిహారం చెల్లించారని ఆయన మండి పడ్డారు. నాన్ ట్రైబల్స్ కి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పోలవరం ప్యాకేజీ ఏవిధంగా ఇచ్చారో బహిరంగంగా తెలియజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలేరుపాడు మండల కేంద్రం మొత్తం కూడా నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు మరియు వ్యాపార దుకాణాలు నడుస్తున్నాయని ఆర్ అండ్ బి స్థలాలను కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తా ఉంటే 1/70 చట్టం, 1905 భూ అక్రమ నిషేధిత చట్టం మరియు 188 జీవో ప్రకారం వాటిపై చర్యలు తీసుకోకుండా రెవెన్యూ, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారు తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు. చట్టాలకు విరుద్ధంగా మైదాన ప్రాంతాల నుండి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ కి స్థిర నివాసాలు కట్టుకోవటానికి వ్యాపారాలు నిర్వహించడానికి ఎన్. ఓ. సి. లు జారీ చేస్తున్న స్థానిక పంచాయతీ రెవిన్యూ అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఉయిక ముత్యాలరావు, ఏవీఎస్పీ మండల అధ్యక్షులుపొట్ల మోహన్ దొర, శ్రీకాంత్, గణేష్, బ్రహ్మయ్య, పుల్లారావు, వెంకటేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు...

## సర్వీస్ నౌ సర్టిఫికేషన్స్ సాధించిన 33 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ బహుళజాతి సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ నిర్వహించే సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ (సి.యస్.ఏ) పరీక్షలో తమ కళాశాలకు చెందిన 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అమెరికా కేంద్రంగా ఆటోమేటెడ్ బిజినెస్ వర్క్ ఫ్లో, ఐ.టి. సంబంధిత సేవలు అందిస్తున్న సర్వీస్ నౌ లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరచడం ద్వారా ప్రపంచ స్థాయి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందించి అభినందించారు. సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ ఉద్యోగాలకు ప్రముఖంగా సర్వీస్ నౌ వారి సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ నే అన్ని కంపెనీలు ప్రామాణికంగా పరిగణిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. సాఫ్ట్ వేర్ రంగంలో గత 5 సంవత్సరాలుగా ఈ సర్టిఫికేషన్ పొందిన వారి కొరత ఉందని, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ విషయాన్ని గ్రహించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. వాల్మార్ట్, అమెజాన్ తో పాటు వివిధ ఫార్చ్యూన్ 500 కంపెనీలు క్లయింట్ గా కలిగిన సర్వీస్ నౌ తమ కళాశాలను గుర్తించి, తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ కు అవకాశం కల్పించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ సాధించటంలో తోడ్పాటును అందించిన లాజిక్ వైల్ ట్రైనింగ్ సంస్థకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సమరశీల పోరాటాలకు యువత సిద్ధం కావాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ: యువజన సమస్యలపై రానున్న కాలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు యువత సిద్ధం కావాలని డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ రాథోడ్ పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) పాలేరు డివిజన్ నూతన అధ్యక్షులుగా మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన భూక్య వనజ రాథోడ్ గత బుధవారం తిరుమలయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో జరిగిన 13వ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొలుత డివైఎఫ్ఐ పతాకాన్ని సంఘం సీనియర్ నాయకులు పొన్నం మురళి ఆవిష్కరించారు. అనంతరం విప్లవ వీరులు భగత్ సింగ్, చేగువేరా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన మహాసభలో 27 మందితో కూడిన నూతన డివిజన్ కమిటీని, 13 మందిని ఆఫీస్ బేరర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ నూతన అధ్యక్షురాలు భూక్య వనజ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువజన, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే యువత పట్ల వారికి ఉపాధి ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఫలితంగా సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాల్సిన యువత నేడు చదువును నిర్లక్ష్యం చేస్తూ, సామాజిక బాధ్యతలను విస్మరించి, చెడు వ్యసనాలకు బానిసలై తమ విలువైన జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం, దేశం సమాజం అభివృద్ధి సాధించాలంటే పాలకులు యువత పట్ల సరైన దృష్టి సారించాలని, సామాజిక చైతన్యాన్ని పెంచాలన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువత ఆశలను నిర్వీర్యం చేస్తూ మతం పేరుతో కులం పేరుతో వారి మధ్య అంతరాలను సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను విస్మరించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. సమాజంలో అంతరాలు పోవాలంటే యువత సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతం కావాలని, తద్వారా పాలకుల విధానాలలో మార్పు తెచ్చేందుకు యువజన సమస్యలు పరిష్కరించేందుకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ నాయకులు రాసాల నవీన్, దొండా నరసింహారావు, బొడ్డు వెంకటేశ్వర్లు (సెల్వరాజ్), షేక్ జానీ, పెదపాక వినయ్, రాయపాటి సిద్ధు, కొలికపొంగు సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం అధ్యక్షులు తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ పోలవరం ముంపు భూములైన స్థానికేతర భూస్వాముల భూములపై గిరిజన సంఘం చేస్తున్న పోరాటం పై ఐటీడీఏ



కూనవరం: అక్టోబర్ 9: (నేటి శుభోదయం) మండలం లోని గిరిజన సంఘం అధ్యక్షులు తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ పోలవరం ముంపు భూములైన స్థానికేతర భూస్వాముల భూములపై గిరిజన సంఘం చేస్తున్న పోరాటం పై ఐటీడీఏ. పిఓ అధికారికి ఈ నెల ఆరవ తేదీన మెమోరాణం ఇవ్వడం జరిగింది. పిఓ మాట్లాడుతూ నేను 20 రోజుల్లోపు ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. పి ఓ ఆర్డర్ ను స్థానికంగా ఉన్నటువంటి రైతులు అందరు కూడా పాటించాలి. కొంతమంది గిరిజన నేతర కౌలు రైతులు ఆ భూములపై సాగుకు వెళ్ళిన ఎడల గిరిజన సంఘం జెండా పాతటం జరుగుతుంది. ఇట్టి విషయమై సదరు రైతులు గమనించగలరు. ఈ విషయం పైన స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో భూ యజమానులను వారికి అనుకూలమైన వ్యక్తులను కనీసం ఈ ప్రాంతంలో భూమిలేని వారితో చర్చలు జరపడం పైస్థాయి అధికారులకు మీరిచ్చే నివేదిక గిరిజనులకు మేలు చేసేదేనా. స్థానిక ఎమ్మార్వో కి గిరిజన సంఘం తరపున జూన్ నెలలో మెమోరాణం ఇవ్వడం జరిగింది. భూస్వాములు భూములు స్థానికంగా లేనటువంటి వారి భూములను గిరిజనులకు వ్యవసాయ సాగుకు కల్పించాలని అడగడం జరిగింది కానీ ఇంతవరకు దానిపై స్పష్టత ఇవ్వకపోగా, గిరిజన నేతరుల ఫిర్యాదులు మాత్రం అధికారుల నుండి ఆగ మేఘాల మీద చర్చలు జరపడం దేనికి సంకేతం.. ఈ ప్రాంతంలో గిరిజనులు చట్టాలు ఎవరికి చుట్టాలుగా ఉన్నాయి గిరిజన హక్కులు, గిరిజన నేతరులకు చుట్టాలుగా మారుతున్నాయని విమర్శించారు

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 09 (నేటి శుభోదయ): స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ,జెడ్.పీ.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్,బోధన్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 18 మండలాలైన బోధన్,చందూర్, కోటగిరి,మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్,సాలూర,వర్ని,ఎడపల్లి, ధర్పల్లి,డిచ్పల్లి,ఇందల్వాయి, మాక్లూర్,మోపాల్,నవీపేట్, నిజామాబాద్,సిరికొండ జెడ్పీటీసీ స్థానాలతో పాటు,పై మండలాల పరిధిలోని 177 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు.ఈ నేపథ్యంలో మోస్రా,చందూర్, రుద్రూర్ మండల కేంద్రాలలోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి,అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారా అని పరిశీలించారు.హెల్ప్ డెస్క్,వీడియోగ్రఫీ,పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు.నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని,నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ,జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలకు సూచించారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా,పై అధికారులను సంప్రదించాలని సూచించారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,స్థానిక అధికారులు ఉన్నారు.






# పాఠశాలలు,ఏ.టీ.సీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: అక్టోబర్ 09 (నేటి శుభోదయ): ప్రభుత్వ పాఠశాలలు, ఐ.టీ.ఐలలో కొనసాగుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.చందూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు,అదే ఆవరణలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు.ముఖ గుర్తింపు విధానం(ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థులు హాజరు తీసుకున్నారా అని పరిశీలించారు.విద్యార్థులు కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు.డైనింగ్ హాల్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్,పనులను పూర్తి చేయించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఫోన్ ద్వారాఆదేశించారు.అనంతరం బోధన్ పట్టణం,నిజామాబాద్ నగరంలలో ప్రభుత్వ ఐ.టీ.ఐ లకు అనుసంధానంగా ప్రభుత్వం నూతనంగా నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు.ఈ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



# ఖమ్మం ఉమ్మడి జిల్లాలో జోరుగా రేషన్ బియ్యం దందా

**ప్రతి గ్రామంలో ఆ మాఫియా దే రేషన్ హవా**

**సివిల్ , పోలీసు, రెవెన్యూ సంబంధిత అధికారుల కనుసన్న లోనే రేషన్ వ్యాపారం?**

**రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకుగుట్టుగా రవాణా**

**పైసలు పుచ్చుకొని నామమాత్రపు కేసులా?**

**నిద్రావస్థలో సివిల్ సప్లయ్ అధికార యంత్రాంగం?**

**సన్న బియ్యం వచ్చిన తీరు మారని వైనం**

ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఏ గ్రామం కాని, మండలం కాని, పట్టణ,నగరం చూసిన రైస్ దందా జోరుగా సాగుతోంది.గ్రామం, మండల కేంద్రంలో పిడిఎస్ రైస్ ను తరలిస్తున్న సంబంధించిన సివిల్ సప్లై అధికారులు పట్టుకోవడాన్నిమీనా మీసాలు లెక్కిస్తున్నారు. ముందస్తు వారికి సమాచారం ఇచ్చి వెళ్ళడం జరుగుతుంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లా, మండలానికి సంబంధించిన అనేక మంది కలిసి రైస్ వ్యాపారం చేస్తున్నట్టు సమాచారం. రేషన్ బియ్యాన్ని ఓ ఇంట్లో నిలువ చేసి రవాణా చేయడం షరా మామూలే. ఈ రేషన్ బియ్యం ను పలు చోట్ల నిలువ చేసి రాత్రి పూట తరలింపు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పలు చోట్ల రేషన్ బియ్యం ను నిలువ చేసి అక్కడి నుండి మరొక ప్రాంతానికి తరలించి అధిక ధరకు విక్రయించడం వీరి నిత్య పని. ప్రజల దగ్గర అతి తక్కువకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. అందులో భాగంగానే ఖమ్మం , వైరా, కొణిజర్ల, చింతకాని, బోనకల్లు, మధిర, ఖమ్మం రూరల్, రఘునాథపాలెం, కూసుమంచి, టి పాలెం, ముదిగొండ, నేలకొండపల్లి తదితర కేంద్రంలోనూ భారీగా ఈ దందా యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోనే నాథుడే కనిపించడం లేదు. రేషన్ బియ్యం వ్యాపారం చేసే వారు పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే తపన తో ఎంతటి అకృత్యాల కైనా వెనుకాడే పరిస్థితి లేదు. అనేక మంది తమ ఇంట్లో నిలువ ఉంచినట్టు సమాచారం రాగా ఇంట్లో నిల్వ ఉన్న సమాచారాన్ని తెలుసుకున్న సివిల్ సప్లై అధికారులు, సిబ్బంది అక్కడికి వెళ్ళే లోపే అక్కడ ఉన్న రేషన్ బియ్యం ను వేరే చోటికి మార్చి సొమ్ము చేసుకున్న పరిణామాల అనేకం ఉన్నాయి. రేషన్ బియ్యాన్ని పట్టుకున్న నామ మాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం తప్ప పిడి యాక్ట్ నమోదు చేసిన జాడలు కనిపించడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల సివిల్ సప్లై అధికారి పాషా బియ్యం నిల్వ ఉన్న ఇంటి (టేకులపల్లి)కి చేరుకునే లోగా భారీ మొత్తంలో ఉన్న పీడీఎస్ రైసు అప్పటికే కొంత రైసు అక్రమంగా తరలింపు జరిగిందనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో సివిల్ సప్లై అధికారి పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేగాక రైస్ దందా లో ఒక వ్యక్తి పైనే కేసు నమోదు చేశారు. అయితే రైస్ దందాతో సంబంధం ఉన్నా ఓ ఇద్దరు తో పాటు ఆటోని కేసులో లేకుండా అధికారులు తప్పించారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో బియ్యం దందా చేసే వ్యక్తులకు సివిల్ సప్లై అధికారి పాషకు మధ్య ఒప్పందం ఉన్నట్టు ప్రజలు అనుమానిస్తున్నారు. సివిల్ సప్లై అధికారికి బియ్యం సమాచారం తెలియజేస్తే ఆ రేషన్ మాఫియాతో ముడుపులు అందుకొని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలిపెడుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా సివిల్ సప్లై అధికారి పాషాకు గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సార్లు సస్పెండ్ అయిన చరిత్ర ఉందని తెలిసింది. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పిడిఎస్ రైసు యొక్క లక్ష్యం నెరవేరకుండా పోతుంది. రేషన్ మాఫియా, అధికారుల అవినీతి ఫలితంగా చౌక బియ్యం పేదలకు అందకుండా పోతుంది. అధికారులు నామమాత్రపు దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో రేషన్ మాఫియా రెచ్చిపోతుంది. రేషన్ మాఫియా పట్ల అధికారుల ఉదార స్వభావం రేషన్ దందాకు ఒక ఆయుధంగా ఉపయోగపడుతుందని పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న సన్న బియ్యం బయట మార్కెట్లో అధిక ధర పలుకుతున్నందున రేషన్ వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ లాభార్జన చేస్తున్నారు. ఇది రేషన్ మాఫియా కు అలవాటుగా మారింది. తాము ఏమి చేసినా అడిగేవాడే లేదు అన్నట్టుగా రేషన్ వ్యాపారస్తులు వ్యవహరిస్తున్నారు. ఏ లక్ష్యం కోసమైతే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ప్రజలకు సరఫరా చేస్తుందో రేషన్ మాఫియా వల్ల ఆ లక్ష్యము నీరు గారి పోతుంది. అధికారుల చేతివాటం బలంగా ఉన్నందున ఈ రేషన్ దందా మరింత రెచ్చిపోతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సన్న బియ్యం పేదలకు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. డిటి వివరణ కోరగా ఇన్ఫర్మేషన్ ఎక్కడున్నా అక్కడికి వెళ్లి రైడ్ చేస్తూ ఉంటాం. మంగళవారం పట్టుకున్న రేషన్ బియ్యం కేసులో ఒక వ్యక్తి మాత్రమే ఉన్నాడు. సకాలంలో అందుకోవడానికి నా వెహికల్ పాడైపోయింది. వేరే వెహికల్ తీసుకొని వచ్చేసరికి అక్కడ ఐదు కింటాల రేషన్ బియ్యం మాత్రమే దొరికాయని వారు తెలిపారు. ఎవరి ఇన్ఫర్మేషన్ ఇచ్చిన హుటాహుటిన వచ్చి రైడ్ చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకుంటాం అని ఆయన తెలిపారు.

# యువత పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ్ కుమార్:అక్టోబర్ 9 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ అర్సపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందుగా విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీని డిఎంహెచ్ఓ జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీలో పొగ ఉత్పత్తుల నిషేధం పై వీధుల్లో నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీని




నిర్వహించి,తిరిగి పాఠశాల ఆవరణలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ఈ టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుండి 60 రోజులు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలలో,కళాశాలలో పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం,జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు,కళాశాలన్నీ టొబాకో ఫ్రీ పాఠశాలలు కళాశాలలుగా గుర్తించడం,జిల్లావ్యాప్తంగా కనీసం 30 గ్రామాలను టొబాకో ఫ్రీ గ్రామాలుగా గుర్తించడం,ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ద్వారా పొగ ఉత్పత్తులను అక్రమంగా అమ్మే వారిపై చర్యలు తీసుకోవడం,సోషల్ మీడియా ద్వారా ఈ కార్యక్రమాలన్నీ విస్తృతంగా ప్రచారం చేయడం లాంటివి జరుగుతాయని అన్నారు.విద్యార్థి దశ నుంచే పొగాకు ఉత్పత్తులు వాడడం ద్వారా విద్యార్థుల యొక్క భవిష్యత్తు నాశనం అవుతుందని,శారీరక మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా గుండె జబ్బులు,క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు గురయ్యే ఆస్కారం ఎక్కువగా ఉందని అన్నారు.విద్యార్థులు ఎవరు యాక్టివ్ స్మోకర్స్ కి దగ్గరగా వెళ్లకుండా వారు వారి యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలియజేశారు.జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ విద్యార్థులు పాన్పరాగ్,గుట్కా,సిగరెట్,డ్రగ్స్ లాంటి వాటికి అలవాటు పడకుండా ఉండాలన్నారు.పొగాకు ఉత్పత్తులు,డ్రగ్స్ ఇవి శరీరంలోకి తీసుకోవడం అంటే దేశంలోనికి ప్రవేశించే తీవ్రవాదులు లాంటివారని వీటి ద్వారా అనేక శారీరక మానసిక అనారోగ్యాలు,రుగ్మతలు సంభవిస్తాయన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నిజామాబాద్ ఉత్తర మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆర్ వి ఎన్ గౌడ్,ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సామ్రాట్ యాదవ్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ లక్ష్మి,ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ విజయభాస్కర్,డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ కస్తూరి గంగా కిషన్,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,ఎన్ సి డి కోఆర్డినేటర్ పి వెంకటేశం,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధనేతర-విద్యాశక్తి కార్యక్రమాలు బహిష్కరణ

**ఫ్యాప్టో పోరుబాట పిలుపు.**



కూనవరం: అక్టోబర్ 9: (నేటి శుభోదయం) మండల విద్యా వనరులు కేంద్రంలో యు. టి. ఎఫ్. కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గారికి మెమోరాండం ఇవ్వడానికి వెళ్ళిన సందర్భంలో మండల విద్యా శాఖ అధికారులు లేని కారణంగా కంప్యూటర్ అపరేటర్ శ్రీమతి సత్యవతి గారికి అక్టోబర్ 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన పోరుబాట పిలుపు లో భాగంగా బోధనేతర పనులను అక్టోబర్ 10వ తేది నుండి బహిష్కరిస్తున్నట్లు మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యు. టి. ఎఫ్. మండల అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు మాట్లాడుతూ మితిమీరిన బోధనేతర కార్యక్రమాలు వలన బోధనా సమయం హరించుకుపోతున్నదని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని పలు ధఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఏమాత్రం పట్టించుకోనందున బోధనేతర పనులు విషయంలో బహిష్కరణకు పిలుపు ఇవ్వడం జరిగిందని, ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజన పథకంకు సంబందించిన పనులు మాత్రమే చేపడుతారని, మూల్యాంకనానికి సంబందించి పరీక్షల నిర్వహణ తప్ప, ఏ ఇతర బోధనేతర పనులు చేయాం అని తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు, జిల్లా అధికారులు

**జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన జనసేన ప్రజా ప్రతినిధులు, పవన్ కళ్యాణ్ అభిమానులు.**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.): పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ ప్రాంత మత్స్యకారుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు,ఇందులో భాగంగా సముద్రంలో కాలుష్యం జరుగుతుందనీ మత్స్యకారులు ఆందోళన చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొనదల పవన్ కళ్యాణ్ కు గురువారం రాజమహేంద్రవరం (మధురపూడి) విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఆయన ప్రత్యేక విమానంలో ఉదయం ఇక్కడికి చేరుకున్నారు. పిఠాపురం పర్యటన నిమిత్తం విచ్చేసిన పవన్ కళ్యాణ్ని మధురపూడి విమానాశ్రయంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి జనసేన పార్టీ 'నా సేన కోసం.. నా వంతు' రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పూల మొక్కలను పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బత్తుల దంపతులతో కొద్దిసేపు పవన్ కళ్యాణ్ వారితో ఆత్మీయంగా సంభాషించారు. అలాగే జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణ నాయక్, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు రాజకీయ ప్రముఖులు పవన్ కళ్యాణ్ కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం బయలుదేరి వెళ్లారు. జిల్లా నలుమూలల నుంచి జన సేన ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి తరలి రావడంతో విమానాశ్రయ రహదారులు, ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది.



# సిజేరియన్ సెక్షన్ లపై సమీక్ష సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 9(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని సిజేరియన్ శస్త్ర చికిత్సలపై వేసిన ఆడిట్ టీం సభ్యులకు సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రులన్నీ కూడా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ను పొందాలని ఈ రెండింటి ద్వారా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు.ప్రతి ఆసుపత్రిలో జరిగిన సి సెక్షన్స్ పై ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని,లబ్ధిదారులకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు కనీస మౌలిక సదుపాయాలు అన్నిప్రైవేట్ఆసుపత్రుల్లో కల్పిస్తూ ముఖ్యంగా కూర్చోవడానికి కుర్చీలు,త్రాగునీటి వసతి,టాయిలెట్ ఫెసిలిటీస్,అదేవిధంగా వాహనాల కోసం పార్కింగ్ స్థలాన్ని,ఫైర్ ప్రమాద నివారణ వసతి కలిగి ఉండాలని, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను,టారిఫ్ చార్జీల చార్ట్ ను వెయిటింగ్ హాలులో ప్రదర్శించాలని తెలియజేశారు. అనవసర సిజేరియన్ శస్త్ర చికిత్సలను నివారించాలని,ఆర్ఎంపీలకు పీఎంపీలకు పర్సంటేజీల ఆశ చూపుతూ,అనవసర సిజేరియన్ శస్త్ర చికిత్సలను చేయరాదన్నారు.ప్రతి ఆసుపత్రిని మూడు నెలలకు ఒకసారి వెరిఫై చేయాలని ఆ విధంగా జిల్లాలో ప్రతినెల 300 ఆసుపత్రులను ఎంక్వయిరీ చేయాలని అన్నారు.అదేవిధంగా అనవసర అబార్షన్లు కూడా చేయరాదని అన్నారు.జిల్లాలో 176 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ప్రతి స్కానింగ్ సెంటర్లో అర్హులైన రేడియాలజిస్ట్ ద్వారానే స్కానింగ్ నిర్వహించాలని అనర్హుల ద్వారా స్కానింగ్ చేయరాదని,వైద్యులు కాని వారి ద్వారా వచ్చిన రిఫరల్ స్లిప్పులతో స్కానింగ్ చేయరాదని ఒకవేళ ఎవరైనా చేసిన యెడల పి సి పి ఎన్ డి టి యాక్ట్ నిబంధనలకు అనుగుణంగా ఆ స్కానింగ్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రమేష్,ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్వేత,డాక్టర్ సుప్రియ,డాక్టర్ అశ్విని వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



# గొల్లూర్ గ్రామంలో.. బిజెపిలో భారీ చేరికలు

**బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు యదేష్ ఆధ్వర్యంలో భారీ చేరికలు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామంలో.. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యదేశ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నుండి 25 మంది ముఖ్య నాయకులు బిజెపిపార్టీలోచేరారు నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కోపన్ చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేశ్ మాట్లాడుతూ .. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ రాము నాయక్, సిద్దతి మాధవ్ చారి, శ్రీనివాస్, దారా శ్రీనివాస్, దార మధు, ధార నరసింహ, తోపాటు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## బిజెపిలో చేరికల జోష్...

## బిఆర్ఎస్, కాంగ్రెస్ ల నుండి భారీగా చేరికలు

### ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరు - శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ గొల్లూరు గ్రామంలో ఈరోజు మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో



పలువురు బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుందే వెంకటేష్, మాజీ మండల్ అధ్యక్షులు మాధవచారి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబానికి అండగా

## జిల్లా బిఆర్ ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్

### తోట రామారావు చేయూత



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని కూరగాయల మార్కెట్లో సి హెచ్ వి కూరగాయల కమిషన్ మర్చంట్ లో దినసరి వేతనంతో జీవనాన్ని సాగిస్తున్న కొత్తూరు నివాసి అడపా సైదులు (హమాలి) ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదానికి గురైన సైదులను హుటా హుటిన టిఆర్ ఆర్ వెజిటేబుల్ అధినేత, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, టిఆర్ ఆర్ అర్థో హాస్పిటల్లో పూర్తి స్థాయి ఉచిత చికిత్స దిశగా సిఫార్సు చేశారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులకు ఏ కార్మికుడైన తన కుటుంబ సభ్యుడేనని వారిని ఆదుకోవటం వారు సంబోధించే కార్మిక నాయకుడిగా నా బాధ్యత అని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి వారి కుటుంబానికి టిఆర్ ఆర్ వెజిటబుల్ కమిషన్ మర్చంట్ తరపున రూ 5000 లు, సి హెచ్ వి కమిషన్ మర్చంట్ తరపున రూ 5000 లు తోటి హమాలి కార్మికుల తరపున రూ 5000 లను వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు కర్రె రమేష్, సైదులు, సత్యనారాయణ, బీరప్ప, బడిగే నరసింహ రవి, రామకృష్ణ, కమిషన్ మర్చంట్ హమాలీలు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం కోరుకొండ ప్రాంతాలలో

## ఘనంగా స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు వర్ధంతి వేడుకలు

### జక్కంపూడి విగ్రహాల వద్ద ఘన నివాళులు, అన్నదానాలు, ప్రత్యేక ప్రార్థనలు



రాజమహేంద్రవరం,కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.): మాజీ మంత్రి స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు వర్ధంతి వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జక్కంపూడి అభిమానులు



సంయుక్తంగా వివిధ ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. రాజమండ్రి స్థానిక కంబాలచెరువు సెంటర్లోని స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి పూలమాలలు వేసి



ఘన నివాళులు సమర్పించారు. అనంతరం పేదలకు, వృద్ధులకు అన్నదానాలు నిర్వహించారు.ఇక్కడి వర్ధంతి కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా హాజరయ్యారు . ఆయన చేతుల మీదుగా అన్న సమారాధన జరిపారు. వైసిపి జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ, పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు. అదేవిధంగా రాజానగరం నియోజకవర్గంలోనూ స్వర్గీయ రామ్మోహన్రావు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కోరుకొండ బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

### రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టు తాత్కాలిక నిలుపుదల



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలికంగా నిలుపుదల విధించింది. రిజర్వేషన్ల పరిమితి 50 శాతం మించకూడదని స్పష్టంగా చట్టం చెబుతున్నప్పటికీ, ప్రభుత్వం ఆ పరిమితిని దాటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..న్యాయస్థానం ఇచ్చిన స్టే ప్రభుత్వం తీసుకున్న తప్పు నిర్ణయానికి స్పష్టమైన ఉదాహరణ" అని వ్యాఖ్యానించారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "గ్రామాల్లో పరిపాలన స్తంభించిపోయింది. స్థానిక సంస్థల ద్వారా ప్రజాపాలన సక్రమంగా నడవడానికి ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గంలో ముందుకు రావాలి. ఇకనైనా చట్ట పరిమితుల్లోనే ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలి" అని సూచించారు.

## చలో బస్ భవన్.. బీఆర్ఎస్ నేతల అరెస్ట్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు "చలో బస్ భవన్"కు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో కేశంపేట మండలం నుంచి బస్ భవన్ కు బయలుదేరిన భారాస పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,మాజీ కేశంపేట సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్,మాజీ కోప్షన్ మెంబర్ జమాల్ ఖాన్ లకు పోలీసులు అప్రమత్తంగా ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకొని కేశంపేట పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని అన్నారు.ప్రజలపై పెంచిన బస్ చార్జీలు గుది బండగా మారయన్నారు. రైతులకు సకాలంలో యూరియా బస్తాలు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం అని ఏద్దేవా చేశారు.

# గుంతల రోడ్లకు మోక్షం ఎప్పుడో..?

### కనీసాని కి తట్ట మట్టి పోస్తే ఒట్టు. ఇవేమి రోడ్లు బాబోయ్

ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూర్ -తిమ్మారావుపేట రోడ్లు అధ్వానంగా మారి పెద్ద పెద్ద గుంతలు గా ఏర్పడ్డాయి. ఈ రోడ్లకు మరమ్మతులు మోక్షం ఇప్పట్లో లేనట్టే కనపడుతుంది. ఏన్కూర్-





తిమ్మారావుపేట, జన్నారం- పల్లిపాడు రహదారి రోడ్లన్నీ గుంతల మయంగా మారటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితిలో వాహనదారులు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై భారీ గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రోడ్ల ను పట్టించుకునే నాయకుడు కానీ , అధికారి కానీ లేడనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది. ఈ రహదారిపై ప్రమాదం అంచున ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో అయితే అర చేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు.

### ఎన్నికల వేళల్లో అయినా రోడ్లను బాగు చేస్తారా...

రోడ్లను బాగు చేస్తేనే ,ఓట్లు వేస్తామనే వ్యక్తులు లేకపోవటమే దీనికి ప్రధాన కారణమని ప్రధాన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుంతల్లో అక్కడక్కడ కంకర వేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయలేకపోతున్నారనే విమర్శలు



వినిపిస్తున్నాయి . రోడ్లు మొత్తం గుంతల మయం కావడంతో రాకపోకలు సాగించాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కనీసం గుంతలు పూడ్చి అయినా పుణ్యం కట్టుకోండి అంటూ అధికారులను, నాయకులను వేడుకుంటున్నారు. ఏన్కూర్ -



తిమ్మారావుపేట, ఏన్కూర్ - పల్లిపాడు రోడ్లు పై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఈ రోడ్లు గుంతల వల్ల అనేక ప్రమాదాలు జరిగిన ఘటనలు ఎన్నో ఉన్నప్పటికీ అధికారులు, నాయకులు స్పందించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గుంతల రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రాణాలు కాపాడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సిద్ధం

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్

### ఏపీలో విద్యా వ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం

### ఉపాధ్యాయుల సహకారం కావాలి



అమరావతి, ఉండవల్లి, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చించుకుని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు అంతర్ జిల్లా బదిలీల



ఉపాధ్యాయులు, భాషా పండితులతో మంత్రి సమావేశమయ్యారు. సమస్యలు పరిష్కరించినందుకు మంత్రికి ఉపాధ్యాయుల ధన్యవాదాలు తెలిపారు. టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను (మ్యూచువల్, స్పౌజ్) విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న భాషా పండితుల సమస్యను పరిష్కరించడం పట్ల మంత్రి నారా లోకేష్‌ను ప్రత్యేకంగా కలిసి ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. భాషా పండితులకు పదోన్నతులు కల్పించి విజయదశమి రోజున తమ జీవితాల్లో వెలుగులు నింపారని, దశాబ్దాల కలను సాకారం చేశారని వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తి చేశామని, వచ్చే నాలుగేళ్ల పాటు ఫలితాలపైనే దృష్టి సారిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం మాదిరిగా విద్యార్థులను డ్రాప్ బాక్స్‌లో పెట్టి దొంగలెక్కలు చూపబోమని, పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. విద్యాశాఖను ఛాలెంజింగ్‌గా తీసుకున్నామని, ఏపీలో విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం అని తెలిపారు. ఇందుకు ఉపాధ్యాయుల సహకారం కావాలని కోరారు. అభ్యసన ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారని, దీనిని అధిగమించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని, ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. విద్యావ్యవస్థలో మార్పునకు మీ అందరి సహకారం కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు బాగా చదువు చెబితే అదే పెద్ద గిఫ్ట్ టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపేలా రాష్ట్రవ్యాప్తంగా 'థాంక్యూ లోకేష్' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు మంత్రి స్పందిస్తూ అలాంటి కార్యక్రమాలేవీ వద్దని, విద్యార్థులకు చదువు బాగా చెబితే అదే పెద్ద గిఫ్ట్ అని వారితో చెప్పారు.

# ఆయుర్వేద వైద్య సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి

### భారతదేశ వ్యాప్త ప్రజల వ్యాధులను నయం చేసే డాక్టర్ జమాల్ ఖాన్ సేవలకు జాతీయస్థాయిలో గుర్తింపు రావాలి

### డాక్టర్ జమాల్ ఖాన్ సేవలకు పద్మశ్రీ పురస్కారాన్ని కేటాయించాలి

### డాక్టర్ జమాల్ ఖాన్ కు ఘన సత్కారం : ఆర్.పి.వి. సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆయుర్వేద విభాగంలో గత మూడు దశాబ్దాలుగా భారతదేశ వ్యాప్త ప్రజల వ్యాధులను నయం చేస్తూ



విశేష వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ సేవలు ప్రశంసనీయమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. జలుబు, దగ్గు, జ్వరం, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులను నయం చేస్తూ జడ్ భుటి (మూలికలు) ద్వారా కొన్ని వారాలలోనే ఆయా జబ్బులను నయం చేస్తూ ఆరోగ్యవంత (హెల్దీ ఇండియా)గా రూపు దిద్దుతున్న డాక్టర్ జమాల్ ఖాన్ సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. రోజుకు వేలాది మంది రోగులు ఆయన ఎంత దూరంలో ఉన్నా మారుమూల ప్రాంతంలో ఉన్నా కూడా మైదాన ప్రాంత, మహానగరాల వాసులు సైతం, ఫోను ద్వారా తెలుసుకుని, వైద్య సేవలు పొందుతున్నారని, అందరికీ వైద్యాన్ని అందించడం, తన జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవలలో నేను సైతం అంటూ డాక్టర్ జమాల్ ఖాన్ సేవలు మాటల్లో వర్ణించలేనివని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ఇతర 27 రాష్ట్రాల ప్రజలు ఈ ఆయుర్వేద వైద్యం ద్వారా తమ జబ్బులను నయం చేసుకుంటున్నారని జబ్బుల నుంచి విముక్తి పొందిన వారు నేరుగా పేర్కొంటున్నారని ఆయన వెల్లడించారు. సామాన్యులు , మధ్యతరగతి, ధనికులకు సైతం తక్కువ ధరతో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేస్తుండంతో డాక్టర్ జమాల్ ఖాన్ వైద్య సేవలు భారతదేశ వ్యాప్తంగా వ్యాప్తి చెందాయని అందుకు భారత ప్రభుత్వం ఈ ఆయుర్వేద విభాగాన్ని గుర్తించి ఈ సేవలను విస్తరింప చేస్తున్న డాక్టర్ జమాల్ ఖాన్ సేవలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు గుర్తించి దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పద్మశ్రీ పురస్కారానికి సిఫార్సు చేయాలని సయ్యద్ సాదిక్ అలి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ జమాల్ ఖాన్ వైద్య సేవలను కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించి, సేవలను పరిగణలోకి తీసుకుని పద్మశ్రీ పురస్కారం అందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వన్నె తీసుకొస్తున్న డాక్టర్ జమాల్ ఖాన్ కు సముచిత ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు.తొలుత డాక్టర్ జమాల్ ఖాన్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన అందిస్తున్న విశేష సేవలను ప్రత్యక్షంగా ప్రశంసించారు.. కరోనా సమయంలో కూడా లక్షలాదిమంది ప్రాణాలను కాపాడిన డాక్టర్ జమాల్ ఖాన్ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డాక్టర్ జమాల్ ఖాన్ కు అభినందనలు తెలిపిన వారిలో రాజ్యాంగ పరిక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ తెలంగాణ రాష్ట్ర ముఖ్య బాధ్యులు, తెలుగు రాష్ట్రాల ముఖ్య నేతలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య నాయకులు తదితరులున్నారు.

## చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దివ్యంగులకు రూ. 20,000 ఆర్థిక సహాయం చేసిన- ఎమ్మెల్యే



జీలుగుమిల్లి : (నేటి శుభోదయ): దివ్యాంగుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో జరగబోయే దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షో కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తమ చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.20,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం, కుక్కునూరు మండలం మారేడుబాక గ్రామంలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. సుప్రీం సినిమా ద్వారా ప్రసిద్ధి పొందిన దివ్యాంగుల డాన్స్ మాస్టర్ నాగేశ్వరరావు స్వయంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను కలసి ఆహ్వానించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బాలరాజు తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని సహాయాలను అందిస్తానని తెలిపారు. దివ్యాంగుల ప్రతిభకు తోడుగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఇవ్వడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం...

### ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ - కొవ్వాసు



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): గత వైసిపి పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి రాష్ట్రాన్ని అప్పుల మయం గా మార్చరని కూటమి అధికారంలో వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ దిశగా దీపం-2 పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, ప్రతి విద్యార్థికి నగదును అందజేస్తున్నామన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, అది సూపర్ హిట్ అయిందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పెట్టిన మొదటి సంతకం డీఎస్సీ నిర్వహించడం, అపాయింట్మెంట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరిగిందని క్రీడాకారులకు ప్రోత్సాహలు ఈ కూటమి ప్రభుత్వంలోనే జరిగిందని ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హర్షం వ్యక్తం చేశారు.

## 69వ ఎస్జిఎఫ్ అథ్లెటిక్స్ ప్రారంభం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలంలో (స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో )మండల విద్యాధికారి యం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల



స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, పాల్గొన్నాయి.ముఖ్యఅతిథిగా మండల తాహసిల్దార్ రాజేందర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి ,మండల మెడికల్ ఆఫీసర్ నిఖిత, కేశంపేట హౌస్ ఆఫీసర్ , సీఐ నరహరి, మరియు ట్రస్మా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మరియు ప్రైవేట్ పాఠశాలల కరస్పండెన్స్ గ్లోబల్ స్కూల్ రామకృష్ణ, ఎస్ ఆర్ కె తిరుపతి, హెడ్మోజ్ ప్రిన్సిపాల్ కిరణ్ రెడ్డి, కృష్ణ, రాము ప్రైవేట్ పాఠశాలల్లో కరెస్పాండెంట్స్, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో కరెస్పాండెంట్స్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు శంకర్ , రాజు , వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్ బాబు,కిష్టారెడ్డి, సిఆర్పిలు రామకృష్ణ మల్లేష్ మరియు ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు కేజీబీవీలు, ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు, క్రీడా ప్రాంగణంలో సిఐ నరహరి వాలీబాల్ క్రీడలను ప్రారంభిస్తూ విద్యార్థులు క్రీడల్లో ఎక్కువగా పాల్గొని క్రీడా స్పోర్ట్స్ కింద ఉద్యోగాలు ఉంటాయని అందుకు మీ భవిష్యత్తును ఆ కోణంలో ఆలోచించి ఆరోగ్యంగా ఉంటూ ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలిపారు, మండలంలో ఉన్న ప్రెస్ సంబంధిత రిపోర్టు శేఖర్,చక్రధర్, రామకృష్ణ,లక్ష్మణ్, వెంకటేష్ వివిధ పత్రిక రిపోర్టర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించాలని 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిని కలిసిన బాధిత రైతులు, గ్రామస్తులు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: కోరుకొండ భూములు రిజిస్ట్రేషన్ కొరకు ప్రభుత్వానికి తెలియపరచి, నిషేధిత భూముల సమస్యలు పరిష్కరించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని టిడిపి ఇన్చార్జ్, రూడా చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరిని బాధిత రైతులు, గ్రామస్తులు కలుసుకొని మొరపెట్టుకున్నారు. గురువారం కోరుకొండ, కాపవరం, శ్రీరంగపట్నం, గోనగూడెం తదితర గ్రామాల రైతులు బూరుగుపూడి గేటు వద్ద టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో వెంకటరమణ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు లేక కోరుకొండ ప్రాంత రైతులు, గ్రామస్తులు పడుతున్న



ఇబ్బందులు, అవస్థలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ను కూడా పలుమార్లు కలిసి మొరపెట్టుకున్నట్లు బాధిత రైతులు తెలియజేశారు. దీనికి సంబంధించిన ఫైలు ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని త్వరలోనే రైతులకు, కోరుకొండ గ్రామస్తులకు న్యాయం జరిగేలా స్థానిక ఎమ్మెల్యే బలరామకృష్ణతో కలిసి కృషి చేస్తామని బొడ్డు వెంకటరమణ చౌదరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఉప్పలపాటి వీరాస్వామి, రొంగల శ్రీనివాస్, మాతా సీతారాముడు, కాటూరి మోహన్ రావు, తనకాల రమణ, సూరంపూడి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సీల అందజేత

### 7 గురికి రూ.11.95 లక్షలు మంజూరు.

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



విజయవాడ రూరల్, అక్టోబర్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): ప్రజల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఏపీలో పెద్దఎత్తున సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందుతోందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కింద 7 గురు లబ్ధిదారులకు రూ.11.95 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ లను (ఎల్.ఓ.సి) గురువారం అందజేశారు.మైలవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొండితోక స్వామికి రూ.1 లక్ష, పలివెల శ్రీనివాసరావుకు రూ.1.20 లక్షలు, మసిముక్కు వెంకట సత్యనారాయణకు రూ.1.75



లక్షలు, జానలపాటి వెంకాయమ్మకు రూ.2 లక్షలు, షేక్ వలియా బీకి రూ.1.75 లక్షలు, బట్టు సునీతకుమారికి రూ.2.25 లక్షలు, శాఖమూరి వెంకటరత్నంకు రూ.2 లక్షలు ఎల్.ఓ.సిలు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలు, మధ్య తరగతి కుటుంబాలు, బలహీన వర్గాలకు వైద్య సహాయం అవసరమైన వారికి ఆర్థికసహాయం అందించ బడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ నుంచి వేగంగా ఆర్థిక సాయం మంజూరు అవుతోందన్నారు. ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. లబ్ధిదారుల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధించండి

### మీడియా అక్రెడిటేషన్ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్



నెల్లూరు, అక్టోబర్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గత ప్రభుత్వాల హయాంలో ఉన్న జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం పొదలకూరు లో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నెపల్లి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ రామ్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు పున్నమి పత్రిక ఎడిటర్ కోటేశ్వరరావు సతీమణి అకాల మరణానికి చింతిస్తూ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారిని పరామర్శించడం జరిగినదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సంక్షేమం కోసం అనేక జీ.ఓ.లను విడుదల చేసే ప్రభుత్వాలు మీడియా అక్రిడిటేషన్ జీ.ఓ. ఇచ్చి, నోటిఫికేషన్ విడుదల చేయడంలో తీవ్ర ఆలస్యం చేస్తూ ఉండటం వల్ల వర్కింగ్ జర్నలిస్టులు అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రాని మీడియా జర్నలిస్టులు అందరికీ సులభతరంగా అక్రిడేషన్ మంజూరు అయ్యే విధంగా జూలై లో ఇచ్చిన జీవో ప్రకారం తక్షణమే నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఉన్న జర్నలిస్టు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ,, సంక్షేమ నిధి తక్షణమే పునరుద్ధదించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డు పరిమితి రెండు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని శ్రీ రామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడమే కాక ఇంటి నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు పెన్షన్స్ సౌకర్యం అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వర్కింగ్ మీడియా ప్రతినిధులకు 15,000 పెన్షన్ సౌకర్యాన్ని కలిగించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల మీద, పత్రిక కార్యాలయాల మీద దాడులు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే మీడియా దాడుల నిరోధక కమిటీని ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం.పీ.ఎ నెల్లూరు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కామంచి హాజరత్ ప్రధాన కార్యదర్శి మేకల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు కల్లూరు సుధాకర్ రెడ్డి మరియు ఏ.పీ.ఎం.పీ.ఎ కుటుంబ సభ్యులు పొదలకూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనడం జరిగినది.

## క్యాన్సర్ నివారణ అవగాహనపై కాశీ నుంచి కన్యాకుమారి వరకు వైద్యుల సాహస సైకిల్ యాత్ర అభినందనీయం

### వైద్యుల సాహస సైకిల్ యాత్రకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘన స్వాగతం



నంద్యాల, నేటి శుభోదయ ::: ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్, బోన్ క్యాన్సర్ నివారణకు ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం కలిగించేందుకు యువ వైద్యుల సాహస ప్రయత్నం గొప్పదని, అందులో ఐదు మంది యువ మహిళా కూడా సైకిల్ తొక్కుతూ పాల్గొనడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి ( కాశీ ) నుంచి తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వరకు 15 మంది యువ వైద్యులు, అందులో 5 మంది యువ మహిళా వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేస్తూ బోన్ క్యాన్సర్



నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం కర్నూలు నగరంకు చేరుకున్నారు. నేటికీ సుమారు 3 వేల కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ కర్నూలు టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సాహస వైద్య బృందంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బి పి, షుగర్ కన్నా క్యాన్సర్ వ్యాధి ప్రజలను పీడిస్తుందని, కర్నూలు జిల్లాలో అత్యధిక క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు ఉండడం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి కుటుంబంలో ఒకరు క్యాన్సర్ జబ్బుతో భాద పడుతున్నారని, కలుషిత ఆహారం, వాతావరణంలో మార్పుల వల్ల క్యాన్సర్ జబ్బులు వస్తున్నాయని, ముందు శరీరంను పరీక్షించి వ్యాధి లక్షణాలు కనబడితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. కాన్సర్, బోన్ క్యాన్సర్ వ్యాధి నుంచి ప్రజలు మీకు మీరే కాపాడుకోవాలని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని, ముందుగా గుర్తిస్తే వ్యాధి పెరగకుండా అదుపు చేసుకోవచ్చని, వ్యాధిని నివారించుకోవచ్చని, దేశ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేయడం గొప్ప విషయం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాహస సైకిల్ యాత్ర చేస్తున్న 15 మంది వైద్య బృందం, వారి సహాయకులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలులోని ఆమె ఇంట్లో గురువారం రాత్రి బస ఏర్పాటు చేశారు. కర్నూలు టోల్ ప్లాజా వద్ద వైద్య బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో పాటు కర్నూలు డీ ఎస్ పి మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి,



వేముల శ్రీధర్ శెట్టి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, నాగభూషణం, గణేష్, కిషోర్ తదితరులు స్వాగతం పలికి కన్యాకుమారి వరకు మీ సాహస యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి వరకు వారి వెంట వచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బంది చర్యలు

### ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు

### స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి సంబంధిత నోడల్ అధికారులతో గురువారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎక్కడైనా కోర్టు కేసులు నమోదు అయ్యాయా, రీపోల్ జరిగిందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించాలని అన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు



కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ లేదా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేలా చూడాలని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 149 ఎంపిటిసి, 10 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ అధికంగా ఉంటుందని, అధికారులు నిబంధనల పట్ల అవగాహన లేని పక్షంలో విధుల నిర్వహణ కఠినతరం అవుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ హక్కులు, బాధ్యతలు సంపూర్ణంగా తెలిసి ఉండాలని, ప్రతి రూల్ పొజిషన్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అందించామని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ కు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి మండలానికి ఒకటి చొప్పున మొత్తం 20 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వీసెస్ బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 713 పోలింగ్ లొకేషన్స్ లలో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ను పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉన్న భవనాలను పరిశీలించడం జరిగిందని, బ్యాలెట్ పేపర్ ను పకడ్బందీగా ముద్రణ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు ఎన్నికలకు సంబంధించిన విషయాలు మీడియాకు తెలిసేలా చర్యలు చేపట్టామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిపోర్టింగ్ పక్కాగా జరిగేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చుల మానిటరింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్, అవసరమైన అకౌంటింగ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు.



ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య , డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డీఓ వెంకట రమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్కామ్ చేసింది వైసిపి ప్రభుత్వమే

## - వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గారావు



మాచర్ల ఆర్సి ఇన్చార్జి అక్టోబర్ 9 (నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన వడ్డెర సంఘ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు మాట్లాడుతూ అక్రమంగా మద్యం తయారీ అమ్మకాలు స్కాం చేసింది మీ వైసిపి ప్రభుత్వం జగన్, నువ్వు చేసిన అక్రమ మద్యం స్కాం ని కూటమి ప్రభుత్వం చేసిందని కూటమి ప్రభుత్వం పై నువ్వు చేసిన వ్యాఖ్యలు సరి కాదు అన్నారు అక్రమంగా మద్యం తయారీ చేసింది ఎవరు సరఫరా చేసింది ఎవరు అక్రమ మద్యాన్ని తరలించింది ఎవరు అక్రమ మద్యానికి 30,000 మందిని బానిసలుగా చేసి వారి మరణానికి కారణం ఎవరు.. మెడ్ డొనాలస్ కంపెనీ కి అక్రమ మద్యాన్ని తరలించింది ఎవరు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అక్రమ మద్యానికి పాల్పడిన 7 గురు పై సిట్ వేసి అరెస్టు చేసి శిక్ష అర్హుల అయినాక సిట్ లో వారి పేర్లు తీసివేసింది తప్పించింది నువ్వు కాదా అని మాట్లాడి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను విమర్శించిన..ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో దుర్గి గృహ నిర్మాణ కార్యాలయం



పల్నాడు జిల్లా ఇంచార్జ్ అక్టోబర్ 9(**నేటి శుభోదయ):** మండల కేంద్రమైన దుర్గిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, మండల సహాయక ఇంజనీరు (ఏఈ) కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ముళ్లపొదలు, చెట్లతో నిండిపోయి,




పక్షులు, గబ్బిలాల మలంతో దుర్గంధం వెదజల్లుతూ, పాములు, కీటకాలకు ఆవాసంగా మారింది. హౌసింగ్ ఏఈ రాణి విధులకు హాజరుకావడం లేదని, కార్యాలయాన్ని శుభ్రం చేసేవారు కూడా లేరని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేదల గృహ నిర్మాణ పథకాల అమలును పర్యవేక్షించాల్సిన కార్యాలయం ఇలా మారడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఉన్నతాధికారులు స్పందించి, ఏఈ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీనియర్ రిపోర్టర్ కు కేఎల్ఆర్ పరామర్శ



నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 9:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..విధి నిర్వాహణలో ఉన్న యాచారం సీనియర్ రిపోర్టర్ కాలె పెంటయ్య ఇటీవల యాక్సిడెంట్ లో గాయపడ్డారు. కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.... కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామంలో రిపోర్టర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చిన కిచ్చెన్నగారు.. కాలె పెంటయ్య పూర్తి ఆరోగ్యంగా కోలుకునే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొంత ఆర్థిక సహాయం అందించిన లక్ష్మారెడ్డి... ఆరోగ్య పరిస్థితిని వాకాబు చేశారు. కుటుంబానికి అండగా ఉండాలని కందుకూరు మండలం ఆకులమైలారం నాయకులకు కేఎల్ఆర్ సూచించారు. రిపోర్టర్ పెంటయ్యను పరామర్శించిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల నేతలు ఉన్నారు.

# పున్నా దినేష్-సుస్మితల నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న

## టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 09:): మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్నా నిర్మల గణేష్ కుమారుడు పున్న దినేష్,సుస్మితల ఎంగేజ్మెంట్ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్,బొడ్డుపల్లి మహేందర్,పగడాల ఎల్లయ్య, యూసఫ్ ఖాద్రి,జగన్నాథం,పెద్దవూర సైదులు,వరుణ్,చిలక రాజు సాయి జగదీష్ తదితరులు హాజరయ్యారు.వేడుకలో ఆనందోత్సాహాల నడుమ దంపతులను ఆశీర్వదించారు

# బిఆర్ఎస్ శ్రేణులు ముందస్తు అరెస్ట్




ఏన్కూర్, నేటి శుభోదయం:: హైదరాబాద్ లో బస్ భవన్ ముట్టడికి బయలుదేరుతున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులను ఏన్కూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. పెంచిన బస్ ఛార్జీలను తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు జరగబోయే ఆందోళనలో పాల్గొనడానికి సిద్ధమైన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వ్యాఖ్యానించారు.అరెస్టు చేసిన వారిలో యంద్రాతి మోహన్‌రావు, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, నామా వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, అజ్మీరా రైలు , చీటీ కోటేశ్వరరావు, దేవదాసు, గణేష్ బాబు తదితరులు ఉన్నారు.

# బీసీ లకు మళ్ళీ అన్యాయమే : ఆర్జేసి కృష్ణ



ఖమ్మం , నేటి శుభోదయ ::: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించటం తో బీసీ కులస్తులకు మళ్ళీ అన్యాయమే జరిగినట్లయ్యిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పేర్కొన్నారు. గురువారం ఖమ్మం ఆర్జే సి కళాశాలలో ఏర్పాటు చేసిన బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.ఉభయ సభల్లో ను బిల్లు ఆమోదం పొందాక ఇలా జరగడం అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని చూపుతుందన్నారు.చీకట్లో గొంగడి కప్పుకొని చాటుంగా రిజర్వేషన్ ఇవ్వొచ్చా లేదా అని ప్రభుత్వం చూస్తుందాని మండి పడ్డారు.జనాభా దామాషా ప్రకారం హక్కుగా రావాల్సిన రిజర్వేషన్లను అడ్డుకోవాలని హై కోర్టులో,సుప్రీంకోర్టులో కేసు వేశారని ఆరోపించారు. ఏది ఏమైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేనియెడల ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలన

### రూ.25.41 కోట్లతో మోడల్ స్టేషన్‌గా రూపుదిద్దుకుంటున్న రైల్వే స్టేషన్

### ప్రయాణికుల సౌకర్యాలే బీజేపీ ప్రభుత్వ ధ్యేయం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా కొనసాగు తున్నాయి. గురువారం ఈ పనుల పురోగతిని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి



కోటేశ్వరరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన రైల్వే అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను ఆధునిక సదుపాయాలతో



తీర్చిదిద్దుతున్నాం. ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.25.41 కోట్ల నిధులు కేటాయించబడి, పనులు దశలవారీగా వేగంగా సాగుతున్నాయి. ఈ స్టేషన్ ద్వారా రోజూ 83 రైళ్లు ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. సూపర్‌ఫాస్ట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ప్రధాన నగరాలకు వెళ్లే పలు రైళ్లు ఇక్కడ ఆగుతుండటంతో ఖమ్మం రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది" అని ఆయన తెలిపారు. స్టేషన్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రధాన భవనం ముఖద్వారం పునర్నిర్మాణం, ఆకర్షణీయమైన ప్రధాన ప్రవేశ ద్వారం నిర్మాణం, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, రెండు ఎస్కలేటర్లు, రెండు లిఫ్టులు ఏర్పాటు, ఆధునిక వేటింగ్ హాల్స్, శుభ్రమైన వాష్‌రూములు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, విస్తృత పార్కింగ్ సదుపాయాలు వంటి పనులు జరుగుతున్నాయి. అదనంగా ప్రయాణికుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ కంట్రోల్ రూమ్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రయాణికుల రక్షణ కోసం సిఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కూడా కొనసాగుతోంది. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోంది. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఖమ్మం రైల్వే స్టేషన్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మోడల్ స్టేషన్‌గా నిలుస్తుంది. ఇది ఖమ్మం ప్రజలకు



గర్వకారణంగా మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, పాలేరు నియోజకవర్గ మాజీ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ తొండెపు సైదేశ్వరరావు, జిల్లా నాయకులు వేల్పుల సుధాకర్, మంద సరస్వతి, మార్తి ప్రసాద్, ఈదుల భద్రం, గడిల నరేష్, ఆర్.వి.ఎస్. యాదవ్, దుద్దుకూరి కార్తీక్, పసుమర్తి సతీష్, డి.కొండ శ్యామ్, శాసనాల సాయిరాం, మండల నాయకులు పాలెపు రాము, కడుదుల ప్రభాకర్, నాగవల్లి రామచంద్రం, గుత్తా వంశీ, భూక్య బాలాజీ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయో దగా, ఈ మోసానికి అంతే లేదు

### విచ్చలవిడిగా రైతులకు అమ్మకం

### బయో మందులు వాడిన రైతుల మెడలకు ఉరి తాళ్ళు

### బయో మందులు అమ్మిన డీలర్లు విదేశాలలో షికార్లు

### నకిలీ మందులు అమ్మండి విదేశాలలో షికార్లు చేయండి

కంపెనీ యజమానులు డీలర్లు స్కీముల పేరుతో స్కాములు

తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: పురుగుమందు



షాపుల్లో బయో మందుల బాగోతం. అంతా ఇంకా కాదు.




శాతాలవారీగా లాభాలను పొందుతూ రైతులను నిండా ఉంచుతున్నారు 50 లీటర్ల అమ్మితే గోవా ట్రిప్. 100 లీటర్లు అమ్మితే బ్యాంకాక్ ట్రిప్. ఇంకా అదనంగా అయితే ఆస్ట్రేలియా,అమెరికా, లండన్, ప్యారిస్, లాంటి దేశాలలో అమాయక పేద రైతుల సొమ్ములతో డీలర్లు .ఇది ఒక భారీ కుంభకోణం రైతుల సొమ్ముతో విదేశాలు తిరిగే హక్కు వీరికి ఎవరిచ్చారు. రైతులకే తక్కువ దొరికి నాణ్యమైన మందులను అందించవచ్చు కదా ! ప్రతి సంవత్సరం ఖమ్మం జిల్లా నుండి విత్తనాలు, పురుగుమందుల వ్యాపారులు విదేశాలలో జల్సాలు చేసి రావటం ఆనవాయితీగా మారిపోయింది . ఈ మోసానికి అంతే లేదు. ఇది మొదలై పదేళ్లు దాటిపోయింది. విచ్చలవిడిగా రైతులకు బయో నకిలీ మందులు అంటగట్టి రూ. కోట్లు గడిస్తున్నారు. అసలే వర్షాభావం, అప్పుడప్పుడు భారీ వర్షాలు కలిసి ఏటా నష్టపోతున్న రైతులను ఈ మందులు మరింత కుదేలు చేస్తున్నాయి. అయినా బయో మందుల వ్యాపారులను వ్యవసాయ అధికారులు కట్టడి చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనికితోడు అధిక వర్షాల వల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. వీటి నివారణకు రైతులు అందుబాటులో ఉన్న వ్యాపారులనే ఆశ్రయించాల్సి వస్తోంది. వారు నకిలీ బయో మందులను రైతులకు అంటగట్టి జేబులు నింపుకుంటున్నారు.

**పెరిగిపోతున్న బయో మోసం**

ప్రస్తుత సాగు చేసిన పంటలపై చీడపీడల నివారణకు ఏ మందులు వాడాలో రైతులకు చెప్పేవారే లేరు. బయో మందుల వ్యాపారులు చెప్పిన మందులే వాడాల్సి వస్తోంది. వారు అడిగినంత డబ్బు ఇచ్చి నకిలీ మందులు తెచ్చి వినియోగిస్తున్నారు. మందులు పని చేస్తాయా లేదా? అనేదానితో నిమిత్తం లేకుండా ఏ మందులు అమ్మితే ఎక్కువ లాభాలు వస్తాయో వాటినే రైతులకు అంటగడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీని వల్ల రైతులు భారీగా మోసపోతున్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

## కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ

ఆరోగ్యం పట్ల మచిలీపట్నం అక్టోబర్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రభుత్వ వసతి గృహాల్లోనీ విద్యార్థుల సంక్షేమం ఆరోగ్యం తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా జిల్లాలోని 90 ప్రభుత్వ వసతి గృహాల్లో మంచినీటి ఉపరితల జలాశయాలను నెలకోసారి పరిశుభ్రం చేయాలన్నారు. ఇందుకోసం ఒక రిజిస్టర్ను నిర్వహించి స్థానిక ప్రజల సంతకాలు తీసుకోవాలన్నారు. అన్ని వసతి గృహాలను ఒకసారి పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం సంబంధిత మునిసిపాలిటీ, పంచాయతీలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల చుట్టుపక్కల చెత్తాచెదారాలను తొలగించాలన్నారు అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఒక యాప్ ను సిద్ధం చేసి ఈ పనులన్నిటిని అందులో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. మంచినీటి పరీక్షల పరికరాలను పరీక్షించే పరికరాలను సరఫరా చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్ తో సంప్రదించి వాటిని కొనుగోలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వసతి గృహంలో క్లోరినేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులకు నీరు, ఆహార నాణ్యతల పరీక్షలపైన శిక్షణ తరగతులు నిర్వహించి సరైన అవగాహన కలిగించాలన్నారు వైద్యాధికారులు, ఏఎన్ఎం లు ప్రతి నెల 3 వ గురువారం వసతి గృహాన్ని సందర్శించి



ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.వసతి గృహాల వంట వాళ్లతో పాటుగా మధ్యాహ్నం భోజనం వండే వంటవాళ్లకు కూడా హైజనిక్ స్థితులలో ఎలా వంట వండాలి, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసి చేపట్టవలసిన పనులు అన్నీ జరిగాయా లేదా పరిశీలించాలన్నారు. ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా అక్కడి నీటి నమూనాలను సేకరించి పరీక్షించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నీటిని తెప్పించి నీటి పరీక్ష పరికరాలు ఎలా పనిచేస్తాయో స్వయంగా పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.సి. సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డిఎంహెచ్వో డాక్టర్ ఏ వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, ఎన్ ఐ సి డి ఐ ఓ ఫణి కృష్ణ, ఎం ఐ హెచ్ పి ప్రాజెక్ట్ ఇంచార్జి డాక్టర్ సాయి కిరణ్, ఆహార భద్రత అధికారి గోపాలకృష్ణ, రుద్రవరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సింగరాయ, మైనార్టీస్ అధికారి బి రవి, వైద్యులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రయోజనకరంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పాటు

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### రైతాంగ సమస్యలపై ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

### కాలువలపై అత్యవసర పనులు చేయడంలో అలసత్వం వద్దు.

### ఇరిగేషన్ కార్పొరేషన్ నిధులతో గుడివాడలో సాగునీటి ప్రాజెక్టులు.

గుడివాడ, అక్టోబర్ 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ నియోజకవర్గంలో రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వేనిగండ్ల రాము తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణ అంచనాలను ఇప్పటికే ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు పంపినట్లు ఆయన చెప్పారు. స్థానిక రాజేందర్ నగర్ లోని తన స్వగృహంలో ఇరిగేషన్ మరియు డ్రైనేజీ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా కాలువలు, డ్రైన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. డిసెంబర్ లోపు ఎమర్జెన్సీ వర్కులను పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా



వడ్లమన్నాడు, కొమరవోలు గ్రామాల్లోని మేజర్ చానల్స్ మరియు బుడమేరులో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించేందుకు ప్రణాళికల రూపొందించామన్నారు. ఇప్పటికే అంచనాలను ఏపీ స్టేట్ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ లీలా కృష్ణకు అందించామన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ లీలా కృష్ణ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు విషయమై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. నియోజకవర్గంలోని కాలువలపై జరుగుతున్న అత్యాసర పనులు నిర్ణీత కాలంలో పూర్తిచేసేలా అధికారులకు సూచనలు చేశామన్నారు.ముఖ్యంగా బలహీనంగా ఉన్నచోట్ల కాలువల గట్లను పటిష్టం చేయడం, కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ డీఈఈలు నాగేంద్ర కుమార్, శ్రీను ఇరిగేషన్ డీఈఈ భరత్ , డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖల ఏఈలు అనీల్ ,కుమార్ ,అరుణ్ , లక్ష్మీ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసును ఛేదించిన పోలీసులు

## వివరాలను వెల్లడించిన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి నిందితులు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు ౨- కత్తులు,టూవీలర్, సెల్ ఫోన్లు స్వాధీనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో సంచలనం సృష్టించిన ఓ వ్యక్తి హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. నమ్మిన వ్యక్తే డబ్బుకోసం హతమార్చినట్లు తేల్చారు. ఈ సంఘటన కు సంబంధించిన సంచలన వివరాలను ఖమ్మంరూరల్ పోలీస్టేషన్లోని తన కార్యాలయంలో ఏసీపీ తిరుపతిరెడ్డి గురువారం వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఏ వన్ పరిమి అశోక్ ఎం.ఫార్మసీ వరకు చదువుకుని ఖమ్మం నగరంలో ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి కామేపల్లి మండలం కెప్టెన్ బంజరకు చెందిన గట్ల వెంకటేశ్వర్లు(40) గ్రంథాలయంలో పరిచయం అయ్యాడు. అది కాస్త ఇరువురి మధ్య స్వలింగ సంపర్కానికి దారి తీసింది. మృతుడు వెంకట్ చూడటానికి ధనవంతుడిలాగా ఉండటంతో పాటు అశోక్ వచ్చినప్పుడల్లా ఖర్చులకు అశోక్ కి డబ్బులు ఇస్తుండేవాడు. అశోక్కి ఖమ్మం నగరంలోని రేణు ఆసుపత్రిలో ఆయాగా పని చేస్తున్న తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన ఏ టూ కొమ్ము నగ్మాతో పరిచయం ఏర్పడి అది వివాహేతర సంబంధానికి దారి తీసింది. అలాగే తన స్వగ్రామంలో కూరగాయల సాగు చేసిన క్రమంలో డ్రిప్ ఇరిగేషన్



పనులు చేసుకునే బల్లెపల్లి, బాలపేటకి చెందిన ఏ త్రీ పెంటి కృష్ణయ్య అలియాస్ కృష్ణరామస్వామి పరిచయంతో స్నేహితులయ్యారు. ఈ సారి గట్ల వెంకటేశ్వర్లు రూమ్ కి వచ్చిన సమయంలో ఎలాగైన చంపి తన వద్ద ఉన్న బంగారం, డబ్బులను తీసుకోవాలని ముగ్గురు కుట్ర పన్నారు. అయితే హత్య చేయడం ఎలా అని ఏ త్రీ కృష్ణను ఏ వన్ అశోక్ అడగగా కత్తితో గొంతు బాగంలో నరకడం ద్వారా అరవకుండా చంపవచ్చని సలహ ఇచ్చాడు. అటు తరువాత ఏ వన్ అశోక్ సెల్ఫోన్ ద్వారా యుట్యూబ్లో లో ఒక మనిషిన చంపడం, శరీర భాగాలను విడిగా చేయడంఎలా అని సేర్చ్ చేసి తెలుసుకున్నాడు. దానికనుగుణంగానే సెప్టెంబర్ 15న కత్తులను తెచ్చుకోగా అదే రోజు రాత్రి మృతుడు ఇంటికి వచ్చి పడుకున్నాడు. ఈ క్రమంలో 16న తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో గొంతు బాగంపై బలంగా కత్తితో నరికి, మెడపై పలుమార్లు నరకి తల, మొండెం వేరు చేసాడు. ఆ క్రమంలో రూమ్ వైపు ఎవరు రాకుండా నగ్మాను కాపలాగా పెట్టాడు. అదే కత్తితో శరీరభాగాలను ముక్కలు, ముక్కలుగా నరికి దుప్పటిలో మూటగా కట్టి మోటర్ సైకిల్ పై తీసుకుని కరుణగిరి ప్రాంతంలో పొదలలో గల చెత్తలో పారేశాడు. ఈ కేసును కామేపల్లి మండలం కెప్టెన్ బంజరకు చెందిన కొండ యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో తెలీనట్లు వివరించారు. నిందితుడు ఉపయోగించిన హిరో గ్లామర్ ద్విచక్రవాహనం, మృతుని నుండి దోచుకున్న 2.7 తులాల బంగారు గొలుసు, అతని సెల్ఫోన్లు2, అలాగే నిందితులవి రెండు సెల్ఫోన్లు, నేరముకు ఉపయోగించిన రెండు కత్తులు,దుస్తులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు చేదనలో కీలకంగా పనిచేసిన సింగరేణి సిఐ తిరపతిరెడ్డి, కామేపల్లి ఎస్ఐ బి.సాయి, కారేపల్లి ఎస్ఐ బి.గోపి, కానిస్టేబుల్లు సంపత్, ఆనంద్, అంజీ, రాజేష్, ఉపేందర్, సైదాలను ఏసీపీ అభినందించారు.

## గ్రామ ఉద్యాన సహాయకులు దినేష్ పై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు




పులిచెర్ల, అక్టోబర్ 9,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం కమ్మపల్లి రైతు భరోసా కేంద్రం గ్రామ ఉద్యాన సహాయకుడు దినేష్(ఇటీవల జరిగిన బదిలీల్లో పెనుమూరు మండలానికి బదిలీ అయ్యారు) పై క్రమశిక్షణ చర్యలకు వ్యవసాయ శాఖ అధికారులు సంబంధిత శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. గత మే నెలలో పంపిణీ చేసిన రాయితీ వేరుశనగ విత్తనాల సొమ్ము రూ.2,14,500. చెల్లించని కారణంగా క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేశారు. అలాగే పుంగనూరు మండలం వనమల దిన్నె ఏఈఓ శివ శంకరప్ప రూ.6,33,343. సదుం మండలం నడిగడ్డ గ్రామ పట్టు పరిశ్రమ శాఖ సహాయకురాలు ఎలిజిబెత్ రాణి రూ.3,11,899. సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామ వ్యవసాయ సహాయకుడు నవీన్ రూ.3,84,380. సొమ్ము చెల్లించలేదు. దీంతో వీరిపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేసినట్టు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

## స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాలలో అభివృద్ధి పనులు కనుమరుగు

### సొంత నిధులతో కంకిరాల తాండకు రోడ్డుకు అటు ఇటు వైపు పిచ్చి మొక్కలు తొలగించిన జరుపుల రాజు నాయక్.



షాద్ నగర్,అక్టోబర్9(నేటి శుభోదయం): కంకిరాల తండా చౌరస్తా నుంచి తండా వరకు రోడ్డు ఇరువైపులా సొంత నిధులతో చెట్లు,పిచ్చిమొక్కలు డోజర్ సహాయంతో తొలగించడం జరిగిందని షాద్ నగర్ నియోజక వర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్ తెలిపారు.గురువారం పుట్టవానిగూడ గ్రామపంచాయతీ కంకిరాల తాండకు వెళ్లే రోడ్డు మార్గానికి రోడ్డుకు అటు ఇటు పిచ్చి మొక్కలతో విష సర్పాలు రాత్రి వేళలో రోడ్డుపై సంచరించడంతో భయభ్రాంతులకు స్థానిక ప్రజలు గురవుతున్నారన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. .ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలకు రాకపోకలు సాగించాలంటే విషసర్పాలతో సాహసం చేయవలసిందేనని ఆయన ఆరోపించారు.అంతేకాకుండా ప్రత్యేక అధికారులు మా గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో



పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి విష సర్పాలకు బలి కావాల్సిందేనని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా సంబంధిత స్పెషల్ అధికారులు స్పందించి పుట్టవానిగూడ గ్రామం,కంకిరాల తండాలకు రోడ్డుకు అటు ఇటు రెండు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్ నాయక్,జంగా శేఖర్,కేసారం శ్రీశైలం,రెడ్యా నాయక్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

### పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పులిచెర్ల, అక్టోబర్ 9,(నేటి శుభోదయ) :అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఆకేపాడులో గురువారం అన్నమయ్య జిల్లా వైసిపి విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం తథ్యం అని ఆయన అధికారం చేపట్టిన తరువాత కార్యకర్తలకు అధిక ప్రధాన్యత ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ



విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు మాల తోటి నరేష్, వైయస్సార్సీపీ జిల్లా యూత్ విభాగం కార్యవర్గ సభ్యుడు యుగంధర్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ కార్యదర్శి శామ్యూల్ , కలికిరి సోషల్ మీడియా అధ్యక్షులు భానుప్రకాష్, పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం నాశనం వెనుక వైసిపి కుట్ర

### ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 9(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు మీడియా సమావేశం ఏర్పటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దళితులు అందరు మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మరియు వైసిపి నాయకులు చేసే కుట్రలు నమ్మవద్దని చాలా అప్రమతంగా ఉండాలని దళితులకు దళిత సంఘాలకు తెలియజేస్తున్నాను ఎందుకంటే చిత్తూరు జిల్లా ఎదులకుప్పం మండలంలో గత ఐదు రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని నాశనం చేసి దళితులలో అలజడులు సృష్టించడానికి ఒక పెద్ద కుట్రకు తెర దీశారు కొన్ని సెల్ ఫోన్ సిగ్నల్స్ ద్వారా ట్రేస్ చేస్తే ఆ గ్రామంలో ఉన్న సర్పంచ్ గోవిందయ్య తో పాటు వైసిపి నాయకులు కలిసి కుట్రలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని నాశనం చేయడం జరిగింది దగ్గరలోని సీసీ ఫుటేజ్ ని పరిశీలించిన తర్వాత వైసిపి నాయకుల ఉద్దేశపూర్వక కుట్ర అని తెలిసింది కాబట్టి రాష్ట్రంలో ఉన్న దళితులందరు గమనించి ఈ వైసిపి నాయకులు మరియు జగన్మోహన్ రెడ్డి చేసే కుట్రలను గమనించి వారిని రాష్ట్రములో నుండి తరిమి కొట్టాలని ఈ సభా ముకంగా కోరుకుంటున్నాను నిజంగా దళితులకు మంచి చేసింది కూటమి ప్రభుత్వం అని వైసిపి ప్రభుత్వం కాదని దళితుల పక్షాన నిలబడేది టిడిపి పార్టీ, నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అని అన్నారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తూచ్చా తప్పకుండా అనుసరించేది నారా చంద్రబాబు నాయుడు ఒక్కడేనని అన్నారు ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు దళిత నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సన్మానించిన వల్లివేడు పృధ్విరెడ్డి



**పులిచెర్ల, అక్టోబర్ 9,(నేటి శుభోదయ) :తిరుపతిలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వల్లివేడు పృథ్వీ రెడ్డి. మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని. వల్లివేడు పృథ్వీ రెడ్డికి సూచించారు.**

## ఆశలు అడియశాలు అవుతాయా

### స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా

### ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉన్న అంశాలెమిటి

### ముందు అనుకున్న ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్లాన్ "బి" అమలు చేస్తుందా




రాజేంద్ర నగర్,అక్టోబర్ 9(నేటి శుభోదయ):ఎంతో ఉత్కంటంగా ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఎట్టకేలకు హైకోర్టు స్టే విధించడం తో నాయకులు,కార్యకర్తలు,ఆశవాహులు నిరాశలకు గురయ్యారు.రాష్టమంతా స్థానిక ఎన్నికలకు ఆశవాహులు సిద్ద అయ్యారు.అప్పుడే గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది.ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా రిజర్వేషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది.అన్ని పార్టీలు తమతమ నాయకులు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఒకవేళ ఎన్నికలు జరిగితే పార్టీ వ్యూహాలు ఎలా ఉండాలో బేరిజు వేసుకున్నారు.కానీ అన్ని అనుకున్నట్టే జరుగవు కదా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రిజర్వేషన్ పై స్టే విధించింది.మరి ఇప్పుడు ఎలా అనేది ప్రశ్నర్థకంగా మారింది.అసలు ఎన్నికలు జరుగుతాయా జరుగవా ఒకవేళ ఎన్నికలు నిర్వహించాలంటే ప్రభుత్వం ముందు అవకాశాలు ఉన్నాయా అంటే అవును 2 అవకాశాలు ఉన్నాయి అవి ఏంటంటే 1) హైకోర్టు స్టే పై సుప్రీం కోర్టు ను ఆశ్రయించడం అక్కడ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తే ఎన్నికలకు లైన్ క్లియర్ అవుతుంది.2) కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ పరంగా బీసీలకు 42% శాతం రిజెర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించడం. మరి కాంగ్రెస్ పార్టీ ముందుగా అలోచించి ఒకవేళ న్యాయస్థానం రిజెర్వేషన్ల పై స్టే విధిస్తే ప్లాన్ "బి" ప్రకారం ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుందా.అందుకే తమ పార్టీ నాయకులకు ముందుగానే దిశా నిర్దేశం చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపిందా చూద్దాం మరి ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకోని ఎన్నికలకు ముందుకు వెళుతుందో.?

## నిస్వార్థ సేవకుడికి నిజమైన గుర్తింపు

### వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వల్లివేడు పృథ్వి రెడ్డి.



పులిచెర్ల, అక్టోబర్ 9,(నేటి శుభోదయ) :వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా (పార్లమెంట్) వల్లివేడు పృథ్వి రెడ్డి అలియాస్ రాజారెడ్డిని నియమించారు. ఈ మేరకు వైసిపి రాష్ట్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వల్లివేడు పృథ్వి రెడ్డి ఆది నుంచి వైసీపీ పార్టీలో కొనసాగుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ పార్టీ బలోపేతానికి ముందుంటున్నారు. అధికారంలో ఉన్న లేకున్నా పదవులు ఆశించకుండా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలతో వైసిపి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.వల్లివేడు పృథ్వి రెడ్డి నియోజకవర్గం స్థాయిలో కాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొంది అనుచర వర్గాన్ని ఆదుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని.. తనను నియమించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వల్లివేడు పృథ్వి రెడ్డికి పదవి రావడంతో ఆయన అనుచరులు సంబరాలు చేసుకున్నారు.

## పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



మంథనిరూరల్ అక్టోబర్-09, నేటిశుభోదయ: మంథని మండలంలోని ఆరెంద జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో గురువారం 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి జడ్పీహెచ్ఎస్ ఆరెంద హెచ్ఎం నర్సింహ రావు ఆధ్వర్యం లో హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం అమరావతి, ఎస్తేర్ రాణి లు విద్యార్థులు రోజు వారి వక్తిగత పరిశుభ్రంగా ఎలా ఉండాలి, వ్యాధుల్లనుండి ఎలా కాపాడుకోవాలి, ఆడపిల్లలలో వచ్చేశారీరక మార్పులు, వాటికి అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు పొగాకు ఉత్పత్తులైన అంబార్, బీడీ, గుట్కా వాడటం వలన వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి, వ్యాధుల నివారణ చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీలత, సువార్త, గియశోద్దిన్, శ్రీలత, సి ఆర్ పి మల్లన్న, అమన్, ఆశ వర్కర్ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావం దీర్ఘకాలిక ఇంటి సమస్య పరిష్కారం



పులిచెర్ల, అక్టోబర్ 9,(నేటి శుభోదయ) :ప్రజలకు సేవ చేయాలని చిత్తశుద్ధి,విధులలో అంకితభావం, ఉంటే ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అవుతుందని నిరూపించారు పులిచెర్ల మండల తాసిల్దార్ జయసింహ. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ ముప్పిరెడ్డి గారి పల్లికి చెందిన ముంతాజ్ బికి గ్రామంలో సొంత ఇల్లు ఉన్నది.ఈ ఇంటి విషయమై ముంతాజ్ బికి తన కుమార్తె అల్లుడితో కొన్ని సంవత్సరాల క్రితం సమస్య ఏర్పడింది. ఈ విషయమై పలుసార్లు వారు గొడవలు పడడం పోలీస్ కేసులు పెట్టుకోవడం జరిగింది సమస్య ఎంతకు తీరక జటిలం కావడంతో తాసిల్దార్ జయసింహ దృష్టికి ఈ సమస్య వచ్చింది.. దీంతో తాసిల్దార్ జయసింహ ముంతాజ్ బి తో వారి కుటుంబ సభ్యులతో చర్చించి. గొడవలు పడితే జరిగే పరిణామాలు గురించి వివరించారు. సమస్య పరిష్కారం అయితే ఎంతో ప్రశాంతంగా ఉంటారని మానవతా దృక్పథంతో తాసిల్దార్ జయసింహ వారికి అన్ని విధాల నచ్చచెప్పడంతో వారు సమస్య పరిష్కారానికి ఒప్పుకున్నారు, దీంతో తాసిల్దార్ జయసింహ ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారి రెడ్డప్ప,ఇంటి తాళాలు తీయించారు. ఈ సమస్య పరిష్కారంలో ట్విస్ట్ ఏమిటంటే ఎవరైతే ఇంటికి తాళాలు వేశారో వారి దగ్గరే ఇంటికి తాళం తీయించడం, ఇలా దీర్ఘకాలంగా ఉన్న గ్రామంలోని ఇంటి సమస్యను చక్కటి పరిష్కారంతో తాసిల్దార్ జయసింహను గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## బాపట్ల జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని అంతర్గత రోడ్స్ నిర్మాణ ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్...



**బాపట్ల జిల్లా కలెక్టర్ న్యూ విసి హాల్ నందు ప్రభుత్వ శాఖల లోని ఇంజనీరింగ్ విభాగం కు సంబంధిత అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్.**






**చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహం దాడిపై బాపట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు...**

## శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, అక్టోబర్ 9,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి. శ్రీ దక్షిణ కాశీశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయంలో ఉదయం మహా గణపతి పూజ. స్వస్తి పుణ్యావచనం. కలశస్థాపన.. నిర్వహించారు అనంతరం రుద్ర హోమం జరిపి స్వామివారికి రుద్రాభిషేకం జరిపారు అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించి విశేష అలంకరణ చేశారు.అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిపారు. ఉభయదారులు బెంగళూరు వాస్తవ్యులు. జయమ్మ మునిరాజా కుటుంబ సభ్యులు. పులిచెర్ల మండలం కమ్మపల్లె వాస్తవ్యులు లెక్కల భరతమ్మ. లెక్కల చక్రపాణి. శ్రీ ప్రసన్నలక్ష్మి కుటుంబ సభ్యులు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎక్లాస్పూర్ విద్యార్థి ఎంపిక



మంథని రూరల్, అక్టోబర్-09, నేటిశుభోదయ: 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ ఎక్లాస్పూర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నార్ల రజిత ఎంపికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి తెలియజేశారు. 46 -48 కేజీల ల అమ్మాయిల విభాగంలో రజిత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి పోటీలలో బంగారు పతకాన్ని సాధించి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో 10, 11, 12వ తేదీలలో హనుమకొండ లో జరిగే ఆటువంటి పోటీల్లో పాల్గొనటకు అర్హత సాధించిందని పాఠశాల పిడి డాక్టర్. రవిదొమ్మటి తెలియజేశారు.రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించాలి

### హోంగార్డుల డ్రిల్ పరేడ్ను పరిశీలించిన జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్



(నేటి శుభోదయ): విధుల్లో అలసత్వం వహించకుండా అంకిత భావంతో పనిచేసి హోంగార్డులు పేరు తెచ్చుకోవాలని బాపట్ల జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ సూచించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం గ్రౌండ్లో హోంగార్డుల డ్రిల్ పరేడ్ను బాపట్ల జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల సబ్ డివిజన్లోని 15 పోలీస్ స్టేషన్లలో మరియు సర్కిల్ ఆఫీసులకు చెందిన హోంగార్డులందరూ డ్రిల్ పరేడ్ లో పాల్గొన్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ శరీర దారుఢ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. ఆరోగ్యంగా ఉండా లంటే ప్రతిరోజూ వాకింగ్, జాగింగ్ వ్యాయామాలు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో ఎవరైనా ఇబ్బందులకు గురైనట్లయితే ఉన్నతాధికారులకు తెలియపరచాలని చెప్పారు. హోంగార్డులకు సంబంధించిన వెల్ఫేర్ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. డ్రిల్ పరేడ్ల సబ్ డివిజన్ పరిధిలోని హోంగార్డులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మాచర్ల నియోజకవర్గ మండల ఇన్చార్జిల ముఖ్య సమావేశం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న పల్నాడు జిల్లా ఇన్చార్జి దొడ్డ రామకృష్ణ



నేటి శుభోదయ 9 అక్టోబర్ పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ : మందకృష్ణ ఆశయాలను కొనసాగిస్తాం నరసరావుపేటలో 21వ తారీకు జరగబోయే కృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయండి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని నాగార్జునసాగర్ లో ఏర్పాటుచేసిన ఐదు మండలాల ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దొడ్డ రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సమావేశంలో పల్నాడు జిల్లా ఇన్చార్జి దొడ్డ రామకృష్ణ మాట్లాడుతూ 21వ తారీకు నరసరావుపేటలో జరగబోయే మందకృష్ణ మాదిగ పర్యటనలో భాగంగా పల్నాడు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క మాదిగ తమ్ముళ్లు వేలాదిగా మంద కృష్ణ మాదిగ కు మద్దతుగా ఈ పర్యటనలో పాల్గొనాలని మాచర్ల నియోజకవర్గం లో మండలాల ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్ మాట్లాడుతూ రేపు నరసరావుపేట లో జరగబోయే మందకృష్ణ మాదిగ పర్యటనను ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలనిమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ నరసరావుపేటకు తరలిరావాలని రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ఐదు మండలాల ఇన్చార్జిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## పెంచిన్న చార్జీలను తగించలని బస్ భవన్ ను ముఠడికి వేలకుండ హౌస్ అరెస్ట్,పోలీస్ స్టేషన్ తరలించడం ఎందుకు

### మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్.

రాజేంద్రనగర్,అక్టోబర్9(నేటి శుభోదయ):ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్ కు పిలుపునిచ్చింది. మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ నాయకులు ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గర ఉన్న బస్ భవన్ కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో పోలీసులు వారిని గురువారం ఉదయం అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ బీఆర్ఎస్ కీలక నాయకులను,పార్టీ శ్రేణులను పోలీసులు నిర్బంధించి



అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ..అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి ప్రజల పై మోయలేని భారాన్ని వేస్తుందన్నారు.పెంచిన బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ శ్రేణుల అక్రమ అరెస్టుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రఘు యాదవ్,గుమ్మడి కుమార్,జగన్ సునీల్ లు ఉన్నారు.

## మంథని ప్రాంతానికి మారుపేరే మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు

### గౌడ సంఘం భవనం కు 20 లక్షలు

### మంత్రి కీ కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



మంథని, అక్టోబర్-09, నేటిశుభోదయ: గౌడ సంఘం భవనం కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగింది.మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మంథని నియోజకవర్గ గౌడ సోదరులు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు మాచిడి రవితేజ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు తాటి బాలయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ లు మాట్లాడుతూ.... మంథనిలో గౌడ సంఘం భవనం నిర్మించుకొని కమ్యూనిటీ హాల్ గా, అన్ని రకాలుగా మా గౌడ సంఘం కు ఉపయోగపడేటట్టుగా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎక్కడ ఏ అభివృద్ధి విషయంలోనైనా ముందు ఉండే నాయకుడు కూడా శ్రీధర్ బాబు అన్నారు.ప్రతిపక్ష నాయకులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి వాళ్ల కండ్లు ఓర్వలేకనే మాపై మాకాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తున్నారని అన్నారు.మీకు నోటికి వచ్చినటువంటి మాటలు ఏమో ఏమో మాట్లాడుతున్నారు, మీకేమైనా అనిపిస్తే అభివృద్ధి పథంలో మాకు సలహాలు ఇవ్వండి, ఆ సలహా సూచనతోనే ముందుకు వెళ్తాం, అంతే కానీ మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు.అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు దక్కుతుందన్నారు. గౌడ సంఘం భవనానికి నిధులు కేటాయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కు, దుద్దిళ్ళ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, గౌడ సంఘం నాయకులు, గౌడ కులం సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ హక్కులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం : సిద్ధినేని



ఖమ్మం, నేటి శుభోదయ ::: గవర్నర్ బిల్ పాస్ చేయకపోవడం వల్లే కోర్టు స్టే ఇది బిజెపి ద్వంద వైఖరి బిజెపి నాయకులను తరిమి తరిమి కొట్టాలి. బిజెపిలోని బీసీ నాయకులు అందరూ పార్టీకి పదవులకు రాజీనామా చేయాలి. బిసి జనాభా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర శాసనసభలో అన్ని పార్టీలతో ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కి రాష్ట్రపతికి పంపిస్తే దాన్ని ఆమోదింప చేయాల్సినటువంటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమోదింప చేయకుండా నిర్లక్ష్యంగా బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం వల్లే తెలంగాణలో ఎన్నికలకు స్టే వచ్చిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ వేసి జనాభా లెక్కలు ఇంటింటికి సర్వే చేసి 57 శాతం బీసీలు ఉన్నారని లెక్కలు తేల్చి 42 శాతం తెలంగాణ ప్రభుత్వం రిజర్వేషన్ ఇస్తుందని శాసనసభలో బిల్లు పెట్టగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి నటువంటి తీర్మానాన్ని గవర్నర్ కి రాష్ట్రపతికి పంపిస్తే బిల్ ఆమోదింపజేసి తెలంగాణ ప్రభుత్వానికి పంపించాల్సిన కేంద్ర ప్రభుత్వ బాధ్యతని విస్మరించడం వల్లే ఈరోజు అన్ని గ్రౌండ్స్ ఉండి కూడా రాష్ట్ర హైకోర్టులో స్టే రావడానికి ప్రధాన కారణం బిజెపి కేంద్ర ప్రభుత్వం వారు నియమించి నటువంటి గవర్నర్ నిర్లక్ష్యం వల్లే ఈరోజు తెలంగాణలో ఎన్నికలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకుందని బీసీల హక్కులకు ఆత్మగౌరానికి భంగం కలిగించిందని బిజెపిని ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టడం ఖాయం బిజెపి పార్టీకి భవిష్యత్తు లేకుండా చేస్తాం ఖబడ్దార్ బిజెపి బిజెపిలో ఉన్నటువంటి బీసీ బిడ్డలందరూ బిజెపి పార్టీకి పార్టీలో ఉన్న పదవులకి స్వచ్ఛందంగా రాజీనామా చేసి మీ నిరసన మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి లేదంటే మీకు భవిష్యత్తు ఉండదు మిమ్మల్ని రోడ్లమీద తిరగనీయం అని హెచ్చరించారు. తాత్కాలికంగా న్యాయస్థానం ఎన్నికలను నిలుపుదల చేసిన కోర్టు చెప్పినట్టుగా నెల రోజుల్లో న్యాయం గెలుస్తది బీసీలు గెలుస్తారు బీసీలకు సరైన రిజర్వేషన్ సరైన గౌరవం దక్కుతుందని ఎవరు అధైర్య పడొద్దు న్యాయం మన వైపు ఉందని ఆయన అన్నారు. బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ రాష్ట్రపతి ల దగ్గర ఉన్న బిల్లులను తక్షణమే ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు.

## జర్మనీ ప్రతినిధులతో సమావేశం అయినైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, నేటి శుభోదయ ::: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో జర్మనీ ప్రతినిధులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వినియోగాన్ని విస్తరించడం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. జర్మనీ ప్రతినిధులతో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న విషయాన్ని ఆయన వివరించారు. వ్యవసాయ పంపుసెట్లతోపాటు గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ విద్యుత్ అందించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. రైతులు, వినియోగదారులు ప్రతి నెలా స్థిరమైన ఆదాయం పొందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు. జర్మన్ ప్రతినిధులు సూచించిన సోలార్ సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఎలా అనుసంధానం చేయాలనే దానిపై విద్యుత్ శాఖ అధికారులు అధ్యయనం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సీఎండి అనిలా, జర్మనీ ప్రతినిధులు డాక్టర్ సెబాస్టియన్, డాక్టర్ రఘు చలిగంటి తదితరులు పాల్గొన్నారు.



## ఊహించినదే జరిగింది- నకిలీ జీఓతో సర్కార్ ఫెయిల్యూర్

### 42 శాతం బీసీ రిజర్వేషన్లపై రేవంత్ డ్రామా బట్టబయలు

### ప్రభుత్వ చేతగాని తనం వల్ల అయోమయంలో బీసీలు

### స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితం అయింది:మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి ఆగ్రహం




రాజేంద్రనగర్,అక్టోబర్ 9(నేటి శుభోదయ):స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందని మణికొండ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు,మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు.తెలంగాణ సమాజం ఎలక్షన్లు జరగవని ముందే ఊహించిందని,ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాల కాలనీ వృధా చేసిందని,తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు.డ్రామాలు ఆపి ఎలా ముందుకు వెళితే ఎలక్షన్లు జరుగుతాయనేది ఆలోచన చేయాలని,రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని,ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు.

## గోదావరి జిల్లాల్లో అట్ల తదియ సందడి



ఏలూరు, నేటి శుభోదయ ::: ఆడపిల్ల అంటే ఈడ పిల్ల కాదు "ఆడ'పిల్ల అంటారు. కానీ ఆడపిల్ల అంటే ఆడి పాడాల్సిన పిల్ల. ఆనందంగా ఉండాల్సిన పిల్ల అని చెబుతుంది ఆశ్వీయుజ బహుళ తదియ నాడు వచ్చే అట్ల తదియ. ఆడపిల్లే ఎందుకు ఆనందంగా ఉండాలి..? అనే సందేహం రావచ్చు. అట్ల తదియను కేవలం ఆడపిల్లల కోసమే కేటాయించడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఆరోగ్యకరమైన సంతానాన్ని కనాలన్నా, అత్తింటి గౌరవం నిలపాలన్నా అతివల చేతుల్లోనే ఉంటుంది. అందుకే స్త్రీలను గౌరవించాలనే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటు చేశారు. అట్లతద్దోయ్.. ఆరట్లోయ్.. ముద్దపప్పోయ్..మూడట్లోయ్... అంటూ స్త్రీలంతా ఉల్లాసంగా గడిపే ఈరోజున చేసే కార్యక్రమాలు, వంటకాలు వారి శారీరకంగా, మానసింగా ఎదిగేందుకు ఉపకరిస్తాయి. అందుకే ఇది అట్లా తదియ.అట్లతో అమ్మవారిని ఆరాధించే తదియ. ఈ సాంప్రదాయం గోదావరి జిల్లాలో అత్యధికంగా ఉంటుంది. ఈ వేడుకకు విదేశాల్లో ఉన్న అమ్మాయిలను కూడా తీసుకొస్తారంటే ఎంత ప్రాదాన్యత సంచరించుకుందో స్పష్టం అవుతుంది.ఈ యాంత్రిక జీవితంలో కూడా ఈ సాంప్రదాయాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు ఉభయ గోదావరి జిల్లాల వాసులు.గురువారం అట్లతద్ది సందడి తెల్లవారుజాము నుంచి సాయంత్రం నక్షత్రం (చుక్క)కనపడే వరకు కొనసాగుతూనే ఉంది. ఉదయం నుంచి రాత్రి వరకు ఉపవాసం ఉండడం... ఉయ్యాల్లో ఊగడం.. గోరింటాకు, పేరంటాలతో సరదాగా మారుతుంది. సాయంత్రం నదులు, కాలువలు వద్దకు గుంపులు గుంపులుగా మహిళలు వచ్చి గౌరమ్మ పూజ చేయడం పల్లెల్లో కనువిందు చేస్తుంది. పల్లె సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.

## ప్రముఖ ఆర్ టివీ చానల్ బాపట్ల జర్నలిస్ట్ శీలం సాగర్ పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం బాపట్ల జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో కేకు కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది



(నేటి శుభోదయ): ప్రముఖ ఆర్ టివీ చానల్ బాపట్ల జర్నలిస్ట్ శీలం సాగర్ పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం బాపట్ల జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో కేకు కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవ రెడ్డి,ప్రముఖ పాత్రికేయ మిత్రులు రాఘవ,ప్రసాద్,బడుగు భరత్,మురళి,మిఠాయి పొట్లం అనిల్, శిరిడీ సాయి మొబైల్స్ కుమార్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్ చార్జీలు తగ్గించాలని నిరసన తెలుపకుండా హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం రేవంత్ రెడ్డి సర్కారుకు సిగ్గుచేటు

### అడ్డగోలు పథకాలతో ప్రజలు అష్ట కష్టాలు పాలవుతున్న రేవంత్ రెడ్డి మూర?త్వపు పాలనతో ప్రజల బతుకులు ఆగమాగం:బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్.



రాజేంద్రనగర్,అక్టోబర్ 9(నేటి శుభోదయ):ఆర్టిసి చార్జీల పెంపుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన చలో బస్ బస్భవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో ముందస్తుగా అక్రమంగా హౌస్ అరెస్టులు పోలీస్ స్టేషన్లో నిర్బంధం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు.ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచడాని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఉద్రిక్తతల మధ్య బస్సు భవన్ ముట్టడి విజయవంతమైందని రావులకోళ్ల నాగరాజు అన్నారు.ముందస్తుగా అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్కు తరలించడం ప్రజాస్వామ్య ని అపహాస్యం చేయడమేనని రావుల కోళ్ల నాగరాజు అన్నారు.మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు అని ప్రగల్బాలు పలికి బస్సులు ఎక్కువ ఏర్పాటు చేయకుండా ఉన్న బస్సులు తగ్గించి మహిళలని ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బస్సు చార్జీలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.మహిళలకు ఫ్రీ బస్సు పేరుతో మహిళలను మభ్యపెడుతూ పురుష సమాజానికి ఆర్టీసీ టికెట్ ధరను డబల్ చేయడం పురుషులను మోసం చేయడమేనని,ఏ విధంగా ఫ్రి బస్సు సౌకర్యం ఎట్లా అయితదని నాగరాజు ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలను మోసం చేయడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆర్టీసీకి 1353 కోట్ల బకాయిలు ఇవ్వకుండా ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే విధంగా ఉద్యోగులను మోసం చేస్తుందని రావులకోళ్ల నాగరాజు అన్నారు.ఈ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని రావులకోల నాగరాజు అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాని రవికుమార్,శాంతి నాయక్,చంద్రశేఖర్,సుగుణ, స్వర్ణ,దేవి,శ్యాముల్ తో కలిసి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ..ఆర్టీసీ పెంచిన చార్జీలు తగ్గించాలని మహిళలకు ఫ్రీ బస్సు పేరుతో పురుషులకు డబల్ రేటు టికెట్ ధరను పెంచడం ఏమిటని రాముడు యాదవ్ ప్రశ్నించారు.పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. మధ్యతరగతి ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని,ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపకుండా అక్రమంగా అరెస్టులతో అణిచివేతకు పాల్పడుతున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించి నిర్బంధించడం హేయమైన చర్య అని రాముడు యాదవ్ అన్నారు.



## శంషాబాద్ ఆర్.జి.ఐ పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకులు



రాజేంద్ర నగర్,అక్టోబర్9(నేటి శుభోదయ):కాంగ్రెస్ సర్కార్ పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలంటూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో బస్ భవన్ ముందస్తు అరెస్టులు ఆర్జీఐ ఏ.పీ ఎస్ లో చిన్న గండు రాజేందర్ జిల్లా కార్యదర్శి,వీరమల్ల హనుమంత ముదిరాజ్ శంషాబాద్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్.

## పిండిప్రోలు గ్రామంలో విషాదం ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి



తిరుమలాయపాలెం అక్టోబర్ 9 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో విషాద ఘటన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కంపాటి ఆషా కుమారి భర్త నాగేశ్వరరావు వయసు 42 బుధవారం పశువుల గడ్డి కోస్తూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి పిండిప్రోలు గ్రామానికి



చెందిన కాంపాటి నాగేశ్వరరావు భార్య ఆశా కుమారి మధ్యాహ్నం సమయం లో తన వ్యవసాయ చేను లో బావి పక్కన పశువుల మేత గడ్డి కోస్తూ బావిలో జారిపడిందని గ్రామస్తులు గమనించి బయటికి తీసేలోపే ఆమె మృతి చెందింది ఈ ఘటనపై తిరుమలాయపాలెం పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు మృతురాలికి 14 సంవత్సరాల కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినారు ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నేతలు నేతలు కుటుంబ సభ్యుల ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు గ్రామం మొత్తం విషాద ఛాయలు అలుముకున్నాయి మృతురాలి భర్త కాంపాటి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శిధిలవ స్థితిలో ఉన్న గ్రంథాలయ భవనం..



### ఆక్రమణకు గురైన

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయం): నియోజకవర్గ కేంద్రంలో మాత్రం గ్రంథాలయం గూడు చెదిరిపోయి సుమారు10 ఏళ్ళు దాటిన శిథిల భవనాన్ని మళ్లీ నిర్మించడం లేదు. ప్రత్తిపాడు ప్రధాన రహదారి పక్కనే ఈ భవనం ముందు భాగం పూర్తిగా ఆక్రమించేశారు. గొలుసు దుకాణాలు వెలిశాయి. నియోజకవర్గ కేంద్రంలో గ్రంథాలయం ఉండాలని 1980లో విద్యావంతులు భావించి ఇక్కడ ఏర్పాటు చేయించారు. అప్పట్లో పంచాయతీ కార్యాలయ భవనంలో రెండు గదులు కేటాయించి గ్రంథాలయాన్ని నిర్వహించేవారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంగా గ్రంథాలయాన్ని మెయిన్ రోడ్డులోని వేణుగోపాలస్వామి ఆలయ సమీపంలోని భవనంలోకి మార్చారు. ఆ భవనం శిథిల స్థితికి చేరడంతో ఇప్పుడు పరాయి పంచన ఉనికి లేదు. 2012 వరకు గ్రంథాలయ సేవలను ఎందరో ఉద్యోగార్థులు వినియోగించుకున్నారు. రోజుకు 100 మందికి తగ్గకుండా వచ్చేవారు. ఆధునిక, ప్రాచీన కవుల రచనలు, అన్ని రకాల మ్యాగజైన్లు, పత్రికలు వచ్చేవి. పాఠ కులు, విద్యార్థుల సృజనకు, మేధకు పోటీపెట్టేలా ఉత్సవాలు జరిగేవి పెంకులు జారిపోతున్నా గ్రంథాలయం నడిచేది.. ! ఆతర్వాత నిర్వహించే పరిస్థితి లేక శిథిల గూడును నిర్మిం చేందుకు పలుమార్లు విఫలయత్నం చేశారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ గ్రంథాలయం ముందు భాగాన్ని ఆక్ర మించారు. సుమారు 10 సెంట్లు ఉండే గ్రంథాలయం స్థలం కుచించుకుపోయింది. దుకాణాల వ్యర్థాలు సామగ్రితో ఆవరణలో వేయగా.. మద్యపానానికి వేదికగా వాడుతున్నారు. రాజారామ్మోహన్రాయ్ లైబ్రరీ ట్రస్టు ద్వారా గ్రంథాలయ నిర్మాణానికి జరిగిన ప్రయత్నం ఫలించలేదు. ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు ఈ గ్రంథాలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక్కడ మరో పంచన నిర్వహిస్తున్న గ్రంథాలయం ఉందో లేదో తెలియని పరిస్థితిలో ఉంది. ఈ గ్రంథాలయం పై సంబంధిత శాఖ ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. దీనిపై అధికారులు దృష్టిసారించి ప్రత్తిపాడు గ్రంథాలయానికి పూర్వవైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు



## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలు విడుదల చేయాలి

### పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలు వెంటనే విడుదల చేసి బి ఏ ఎస్ పాఠశాలలు నిరాటంకంగా కొనసాగేలా తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు .ఈ సోమవారం నుంచి తమ పిల్లలను బి ఏ ఎస్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలకు రాకుండా మూసివేసారని తెలిపారు. ప్రభుత్వం బిఎఎస్ పాఠశాలలకు రాష్ట్రవ్యాప్తంగా 180 కోట్ల రూపాయలు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా గత మూడు సంవత్సరాలుగా తాత్సారం చేసినందువలన బి ఏ ఎస్ పాఠశాలలను మూసివేసారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 8 బి ఏ ఎస్ పాఠశాలల్లో చదువులు కొనసాగడం లేదని దీంతో తమ పిల్లలు ఇళ్ల వద్దనే గత నాలుగు రోజులుగా ఉంటున్నారని వాపోయారు. ఇందుకు స్పందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పాఠశాలలు నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బి ఏ ఎస్ పాఠశాలల రియంబర్స్మెంట్ బకాయిలను 180 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ బి ఏ ఎస్ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులు పంటల సాగును నమోదు చేసుకోవాలి

### ఏఓ యం రాధ



నేలకొండపల్లి, నేటి శుభోదయ: సాగు చేసిన పంటలను రైతులు వ్యవసాయ శాఖ వద్ద నమోదు చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి యం. రాధ అన్నారు. మంగాపురంతండా, చెన్నారం లో గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆమే పరిశీలించి మాట్లాడారు. రైతాంగం సాగు చేసిన పంటల వివరాలను రైతులందరూ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వారి పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ ఏడాది డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుందన్నారు. పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు అక్టోబర్ 25 లోపు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

## చలో బస్ భవన్ పిలుపు మేరకు మణికొండ మునిసిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీశ్ రావుతో కదం తొక్కిన గులాబీ దండు



రాజేంద్రనగర్,అక్టోబర్ 9(నేటి శుభోదయ):భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ ఇచ్చిన చలో బస్ భవన్ పిలుపు మేరకు మణికొండ మునిసిపాలిటీ నుండి బయలు దేరి పుప్పాలగూడ నివాసి హరీశ్ రావును కలసి వారి వెంట మెహదీపట్నం వద్ద బస్సు టిక్కెట్లు తీసుకుని మరీ బస్ భవన్ కు తరలి వెళ్ళిన స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,శ్రీశైలం,భాను చందర్,సుమనళిని,మహేందర్,సింగదాసరి శ్రీబాబు,రాజేంద్ర ప్రసాద్,విజయ లక్ష్మి,బాబు రావు,యాలల కిరణ్ తది తరులు బస్ భవన్ నిరసనలో పాల్గొన్నారు.ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తూ ఆరు గ్యారంటీలు ఆరబెట్టి 420 హామీలు తుంగలో త్రొక్కి ఇంట్లోని ఆడవాళ్ల కేమో అందల మెక్కించి ఫ్రీ బస్ అని మగవాళ్ళకు డబుల్ ఛార్జీలను ముక్కు పిండి వసులు చేయడం ఆనవాయితి కాగా బస్సు ఛార్జీలను రౌండ్ ఫిగర్ పేరిట ఒకసారి,టోల్ గేట్ గురించి ఒకసారి,విద్యార్థుల బస్సు పాసుల రెట్లు పెంచి, పండుగల సందర్భంగా రెట్టింపు చేస్తూ,ఎలెక్ట్రిక్ బస్సుల పేరిట మరో మారు ఛార్జీలను పెంచుతూ,ప్రజాస్వామ్య వ్యవస్తకే గొడ్డలి పెట్టుగా వ్యవహరిస్తూ అందుకు సంబంధించిన విషయమై సంబంధిత అధికారులను కలసి వినతి పత్రం ఇవ్వడానికి పార్టీ రాష్ట శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులు,కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు బయలు దెరకుండా హౌస్ అరెస్ట్ పేర ఇంటి నుండి బయటకు రాకుండా అడ్డుకోవడం పోలీసు యంత్రాంగం చేసిన ప్రయత్నం కాగా ప్రజాస్వామ్యం మొత్తంగా కాగడా పెట్టీ వెతికిన కానరాణి పరిస్థితిలో కొంతమందినీ పోలీస్ స్టేషన్ లలో నిర్బంధించి,కొంతమందినీ వెళ్ళడానికి అనుమతించిన దరిమిలా తమ తమ ఏరియాల నుండి భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బస్సు టిక్కెట్లు తీసుకుని మరీ బస్ భవన్కు రావడం మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డినీ కలవడం కాగా,అక్కడ మిగిలిన కార్యకర్తలను పోలీసులు దౌర్జన్యముగా అరెస్టులు చేయడం జరిగినది.











## రాష్ట్రంలో భారీగా అఖిల భారత సర్వీసు అధికారులు బదిలీ

### 31 మంది అఖిల భారత సర్వీసు అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం

అమరావతి, నేటి శుభోదయ ::: కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా చక్రధర్ బాబు ను నియమించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ గా మనజీర్ జిలాని, ఏపీపీఎస్సీ సెక్రటరీగా రవిసుభాష్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీగా శివశంకర్ లోతేటి, పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్ గా ఎస్. ఢిల్లీ రావు ను నియమించారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గా పీ. రంజిత్ బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సీఎండీగా అరుణ్ బాబు, సీసీఎల్ఏ సెక్రటరీగా జే.వీ. మురళి, సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీగా టీ.ఎస్. చేతన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్ చైర్మన్ గా బీ. నవ్య, ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీగా ప్రవీణ్ ఆదిత్య, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ గా కే.ఎస్. విశ్వనాథన్ ను నియమించారు. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గా గోవిందరావు, ఏపీపీఎస్సీ కమిషన్ సెక్రటరీగా ఎస్.చిన్నరాముడు, ఏపీ ట్రాన్స్పోర్ట్ జేఎండీగా జీ. సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్ గా ఎస్ఎస్. భావన, సాంఘిక సంక్షేమ డిప్యూటీ సెక్రటరీగా సీ. విష్ణు చరణ్, వైద్యారోగ్య శాఖ డిప్యూటీ సెక్రటరీగా ఎస్ఎస్. శోభిక, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవోగా అభిషేక్ కుమార్, నంద్యాల జాయింట్ కలెక్టర్ గా కొల్లాబత్తుల కార్తీక్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ గా శుభమ్ బన్సల్, ఏలూరు జాయింట్ కలెక్టర్ గా అభిషేక్ గౌడ ను నియమించారు. కర్నూలు జాయింట్ కలెక్టర్ గా నూరుల్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ గా రాహుల్ మీనా, కాకినాడ జాయింట్ కలెక్టర్ గా అపూర్వ భరత్,శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ గా మౌర్య భరద్వాజ్, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ సెక్రటరీగా సహదిత్ వెంకట్ త్రివినాగ్,ఏపీ డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా కొమ్మిశెట్టి మురళీధర్, లెదర్ ఇండస్ట్రీస్ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీగా ప్రసన్న వెంకటేష్, స్టెప్ కమిషనర్ గా ఎస్. భరణి ,అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా తిరుమణి శ్రీపూజ (ఈటీవీ) ను నియమించారు.

## నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణ అభివృద్ధి పనులపై మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేస్తున్న పనులను ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యత ను పర్యవేక్షించాలని, పనులలో లోపం కనిపిస్తే ఉపేక్షించబోమని తెలిపారు. ప్రకాశ్ నగర్, గాంధీనగర్, ద్వారకనగర్, చర్చి కాంపౌండ్ రోడ్, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో పూర్తికాగా, ఎన్ఎస్పీ క్యాంపు, కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లికూడలి ప్రాంతాల్లో కొనసాగుతున్న పనుల ఫోటోలను కలెక్టర్ పరిశీలించారు. ఖమ్మం నగరం అందంగా ఉంటేనే జిల్లా అభివృద్ధి కనబడుతుందని అన్నారు. సెంటర్ డివైడర్లు, సర్కిల్ లకు రంగులు వేయాలని, ప్రమాదాల సూచికలు పెట్టాలని అన్నారు. నూతన టెక్నాలజీ తో నగరంలో గుంతలు పూడిచివేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష లో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రంజిత్, కృష్ణలాల్ తదితరులు పాల్గొన్నారు.





## శరభవరం మాజీ సర్పంచ్ అటికే కుటుంబాన్ని పరామర్శించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామ మాజీ సర్పంచ్ అటికే సత్య వతి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఆమె స్వగృహం నందు ఆమె కుటుంబం సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ కుమారులను ఓదార్చారు. వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, రామిశెట్టి దొరబాబు, అమరాధి కాశి, గువేరా,రంగనాథం అబ్బాయి, బర్రె రామకృష్ణ, సుగసాని సూర్య ప్రకాశ రావు, దూల్ల నాగ సూర్యం, తదితరులు పాల్గొన్నారు.



## సమరశీల పోరాటాలకు యువత సిద్ధం కావాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ : యువజన సమస్యలపై రానున్న కాలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు యువత సిద్ధం కావాలని డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ రాథోడ్ పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) పాలేరు డివిజన్ నూతన అధ్యక్షులుగా మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన భూక్య వనజ రాథోడ్ గత బుధవారం తిరుమలయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో జరిగిన 13వ మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొలుత డివైఎఫ్ఐ పతాకాన్ని సంఘం సీనియర్ నాయకులు పొన్నం మురళి ఆవిష్కరించారు. అనంతరం విప్లవ వీరులు భగత్ సింగ్, చేగువేరా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన మహాసభలో 27 మందితో కూడిన నూతన డివిజన్ కమిటీని, 13 మందిని ఆఫీస్ బేరర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ నూతన అధ్యక్షురాలు భూక్య వనజ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువజన, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే యువత పట్ల వారికి ఉపాధి ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఫలితంగా సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాల్సిన యువత నేడు చదువును నిర్లక్ష్యం చేస్తూ, సామాజిక బాధ్యతలను విస్మరించి, చెడు వ్యసనాలకు బానిసలై తమ విలువైన జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం, దేశం సమాజం అభివృద్ధి సాధించాలంటే పాలకులు యువత పట్ల సరైన దృష్టి సారించాలని, సామాజిక చైతన్యాన్ని పెంచాలన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువత ఆశలను నిర్వీర్యం చేస్తూ మతం పేరుతో కులం పేరుతో వారి మధ్య అంతరాలను సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను విస్మరించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. సమాజంలో అంతరాలు పోవాలంటే యువత సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతం కావాలని, తద్వారా పాలకుల విధానాలలో మార్పు తెచ్చేందుకు యువజన సమస్యలు పరిష్కరించేందుకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ నాయకులు రాసాల నవీన్, దొండా నరసింహారావు, బొడ్డు వెంకటేశ్వర్లు (సెల్వరాజ్), షేక్ జానీ, పెదపాక వినయ్, రాయపాటి సిద్దు, కొలికపొంగు సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల లో ఐ జె యూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాస్ కి ఘన సన్మానం





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 09 నేటి శుభోదయ: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టులకు ఇంటి నివేష స్థలాల కోసం ఎమ్మెల్యే తో మాట్లాడటం... జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చేలా కృషి చేయడం ... జర్నలిస్టుల కోసం ఫండ్ ఏర్పాటు చేసి అందర్నీ ఆదుకునే దిశగా చర్చ జరిగింది. మాచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి, ఐ జె యూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యూనియన్ నేతలు, జర్నలిస్టులు పాల్గొన్నారు

## రైతులకు పోలం పిలుస్తుంది పై అవగాహన




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): రైతులు తమ పొలంలో పురుగు మందులు పిచికారి చేసే విధానంలో జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి జె అమృత అన్నారు. గురువారం మండలంలోని రాచపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో అమృత వ్యవసాయ క్షేత్రంలో రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. పురుగు మందుల వల్ల వచ్చే అనర్థాలు అధికంగా వాడితే జరిగే పరిణామాలను రైతులకు వివరించారు. అనంతరం పొలంబడి కిట్స్ రైతులకు అందజేసి పురుగుమందు పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ, గ్రామ వ్యవసాయ సహాయకులు, పకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడుకోటేశ్వరరావు ఆదర్శనీయుడు..

### ఆర్ఎస్ఎస్ నేత, రిటైర్డ్ ఎంఈఓ ముక్కు సుబ్రమణ్యం



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): ఆర్ఎస్ఎస్ నేత రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ప్రత్తిపాడుకు చెందిన బర్రె కోటేశ్వరరావు ఆదర్శనీయుడని ఆర్ఎస్ఎస్ నేత, రిటైర్డ్ ఎంఈఓ ముక్కు సుబ్రమణ్యం తదితర ప్రముఖులు కొనియాడారు. కోటేశ్వరరావు మాస్టర్ సంతాప సభ గురువారం ప్రత్తిపాడు లో జరిగింది. రాజకీయ విద్యారంగా ప్రముఖులు మాస్టారుకు నివాళులర్పించారు. సంతాప సభలో వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, యోగా గురువుగా, ఆర్ఎస్ఎస్ నాయకుడిగా కోటేశ్వర మాస్టారు సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా, బీజేపీ నేత కర్రి ధర్మరాజు, రంగస్థలం నటుడు తోట రాఘవరావు, విశ్రాంత ఉపాధ్యాయులు చుక్కల సత్యనారాయణ, వత్సవాయి జగన్నాథరాజు, న్యాయవాది ఆకుల హరిబాబు తదితరులు వున్నారు

## ఎమ్మెల్యే సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలిసిన

### రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కు జీవితాంతం రుణపడి ఉంటానని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ) అన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి నుండి భారీ కార్ల ర్యాలీగా కూటమి నాయకులతో పెదశంకర్లపూడి టిడిపి కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞత తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభకి పుష్పగుచ్చం అందజేసి భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి విధేయుడుగా ఉంటూ ఫలితాలు ఆశించకుండా సేవలందిస్తున్న శివకు కూటమి ప్రభుత్వం పదవి బాధ్యత కల్పించడం శుభపరిణామం అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయాణం చేయడంతో పాటు ప్రజలకు సేవలు అందించాలని సత్యప్రభ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత యాళ్ల జగదీష్, పర్వత సురేష్, బద్ది రామారావు,కీర్తి సుభాష్, గాబు కృష్ణమూర్తి, ఈగల దేవుళ్ళు,కేలంగి జనార్ధన్, తవ్వల రాజేష్ కుమార్, బచ్చల గంగ, దేశలంక వెంకటరమణ,కొయ్య రమణ, కంచిపోయిన శ్రీను, రౌతు శివ, వీర్ల సూరిబాబు, బొమ్మిడి సత్తిబాబు, ఓరుగంటి శివ, గాబు శివ, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్ ఎర్రంశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు



## జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సత్య ప్రభ



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణం, అటవీ, విజ్ఞానశాస్త్ర మరియు సాంకేతిక శాఖల మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ గురువారం కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర సమస్యలపై మెమోరాండం సమర్పించిన ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయక బృందం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర సమస్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయక బృందం కలిసి మెమోరాండం సమర్పించారు. గవర్నని కలిసిన వారిలో ఆమ్



ఆద్మీ పార్టీ కన్వీనర్ శీర రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోకల వరదరాజ సాంచి, మహిళ కన్వీనర్ డాక్టర్ శీతల్ మధాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి కాళ్ళూరి కృష్ణమోహన్ వంటి ప్రముఖులు ఉన్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి బృందం చర్చించిన ప్రధాన అంశాలు. ఉప్పాడ సముద్ర జలాల కాలుష్యం పై జాతీయ హరిత ట్రిబ్యునల్ రిపోర్ట్ ఆధారంగా మత్స్యకార సమస్యల పరిష్కారానికి, హైలేవల్ కమిటీ లో సభ్యులుగా పొల్యూషన్ అధికారులు, మత్స్యకారులు, పౌరసమాజం నుంచి మేధావులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు వుండే విధంగా ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నారు. కోరుకొండ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ సమస్య గూర్చి వివరించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రైతులు, గ్రామస్తుల బాధలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. – వైద్య కళాశాలలను పి.పి.పి. మోడల్లో ఇవ్వాలన్న నిర్ణయాన్ని రద్దు చేయడం. ఫీజు రియంబర్స్మెంట్ అంశంపై ప్రైవేట్ కాలేజీల వేధింపులు గూర్చి వివరించారు. ఈ విషయాలపై రాష్ట్ర గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమోహన్ తెలియజేశారు. కాగా ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు చేపట్టిన ఈ కార్యక్రమాలపై స్థానిక నాయకులు, మేధావులు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రేసన్ ఫార్మా యజమాని రంగనాథన్‌ను అరెస్టు చేసిన సిట్

చెన్నై : చెన్నై కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా కంపెనీ యజమాని జి. రంగనాథన్‌ను మధ్యప్రదేశ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం చెన్నైలో అరెస్టు చేసింది. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కలుషిత దగ్గు సిరప్ తాగి పదుల సంఖ్యలో చిన్నారులు మృతి చెందారు. చిన్నారులు తాగిన కలుషిత దగ్గు సిరప్‌ను తయారు చేశారనే ఆరోపణలపై రంగనాథన్‌ను సిట్‌బృందం ఈరోజు ఉదయం అరెస్టు చేశారు. మధ్యప్రదేశ్ సిట్ బృందం, చెన్నైలోని అశోక్‌నగర్ పోలీసు బృందం కలిసి కోడంబాక్కంలోని అతని నివాసంలో ఉన్న రంగనాథన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే అతనిని అరెస్టు చేసిన తర్వాత సిట్ బృందం, చెన్నై పోలీసులు సంయుక్తంగా కాంచీపురంలోని సుంగువర్‌చత్రంలోని రంగన్‌నాథ్ మందుల తయారీ కంపెనీ యూనిట్‌లో ఉత్పత్తి రికార్డులు, నమూనాలను పరిశీలించడానికి సోదాలు నిర్వహించారు. ఈ విషయంపై మధ్యప్రదేశ్ పోలీసులు రంగనాథన్‌పై భారతీయ న్యాయ సంహిత చట్టాలు, నిబంధనల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే చెన్నై- బెంగళూరు హైవే వెంబడి ఉన్న అతని మందుల కంపెనీని సీల్ చేశారు. కోడంబాక్కంలోని అతని రిజిస్టర్ కార్యాలయాన్ని పోలీసులు మూసివేశారు.

## నకిలీ మద్యంపై దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు

అమరావతి : నకిలీ మద్యం కేసుపై ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన అద్దెపల్లి జనార్దన్ రావు కనుసన్నల్లోనే నకిలీ మద్యం వ్యవహారం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. తమిళనాడు, ఒడిశాకు చెందిన వారు కూడా ఇందులో ఉన్నారు. తెనాలికి సంబంధించిన కొడాలి శ్రీనివాస్ కూడా ఉన్నారని ఆయన వెల్లడించారు. ఇందులో ప్రధానంగా రాక్ స్టార్, ఆంధ్ర వైన్స్.. రెండు కంపెనీలు ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జనార్దన్ రావ్ కు షాపులు ఉన్నాయి. ఎక్సయిజ్ శాఖ ప్రస్తుతం చాలా పకడ్బందీగా అమలు చేస్తున్నాం. అన్ని బ్రాండ్స్ మద్యం. ప్రస్తుతం అందుబాటులో ఉంది. నకిలీ మద్యాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నకిలీ మద్యం పై విచారణకు ఆదేశాలు ఇచ్చారు. జయచంద్రా రెడ్డి ని పార్టీ నుంచి సస్పెండ్ చేశాం.. అధికారులు కూడా ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు. నకిలీ మద్యంపై విచారణ జరుగుతోంది. దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరించారు. వైఎస్ జగన్ దుర్మార్గపు ఆలోచనతో ఉన్నారు. టెలీ కాన్ఫరెన్స్ పెట్టి.. ఎవరు ఎలా చనిపోయినా.. నకిలీ మద్యం వల్లే అని ప్రచారం చేయిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## క్రాస్నా హెూర్కెకు సాహిత్యంలో నోబెల్ ప్రైజ్..

**న్యూఢిల్లీ,:** నోబెల్ పురస్కారాల విజేతల పేర్లను కమిటీ ప్రకటిస్తుంది. తాజాగా గురువారం సాహిత్యంలో నోబెల్ బహుమతి గెలుచుకున్న విజేత పేరును నోబెల్ కమిటి వెల్లడించింది. హంగేరియన్ రచయిత క్రాస్నా హెూర్కెకి సాహిత్యంలో నోబెల్ అవార్డ్ వరించింది. క్రాస్నా హెూర్కె మధ్య యూరోపియన్ సంప్రదాయంలో ఒక గొప్ప ఇతిహాస రచయితగా ప్రత్యేకతను సంతరించుకున్నారు. 1954లో ఆగ్నేయ హంగేరీలోని గ్యులా అనే చిన్న పట్టణంలో క్రాస్నాహెూర్కై జన్మించారు. ఆయన రొమేనియన్ సరిహద్దుకు సమీపంలో జన్మించారు. ఆయన మొట్టమొదటి నవల 1985లో ప్రచురించారు. దాని పేరు 'సాటంటాంగో'. ఈ రచన హంగేరీలో సాహిత్య సంచలనం సృష్టించింది. తర్వాత ఆయన రాసిన 'హెర్ష్ 07769' జర్మన్ దేశంలోని సామాజిక అశాంతిని చిత్రీకరించింది. ఈ రచనను గొప్ప సమకాలీన జర్మన్ నవలగా పాఠకులు అభివర్ణించారు. అపోకలిప్టిక్ భయానక పరిస్థితుల మధ్య, కళ శక్తిని పునరుద్ఘాటించే ఆయన దార్శనిక కృషికి తాజా నోబెల్ బహుమతి ఆయనను వరించింది. ఈ బహుమతిని స్వీడిష్ అకాడమీ ప్రదానం చేస్తుంది. దీని విలువ 11 మిలియన్ కిరీటాలు (1.2 మిలియన్లు). గత ఏడాది సాహిత్యంలో నోబెల్ బహుమతిని దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్ గెలుచుకున్నారు. 2025లో ఇప్పటి వరకు వైద్యం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రాలలో నోబెల్‌లు ప్రకటించారు. తాజాగా ప్రకటించిన సాహిత్యంలో నోబెల్ బహుమతితో ఈ వారంలో ప్రకటించిన నోబెల్ బహుమతులు నాలుగుకు చేరుకున్నాయి.

## యూపీ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్.. సీఎం యోగిపై మాయావతి ప్రశంసలు..



**న్యూఢిల్లీ,:** ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ(బీఎస్పీ) అధినేత్రి మాయావతి గురువారం ప్రశంసలు కురిపించారు. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), తన ప్రభుత్వ హయాంలో నిర్మించిన సంస్థలు, దళిత స్మారక చిహ్నాల నిర్వహణ విషయంలో అఖిలేష్ యాదవ్ రెండు ముఖాలతో వ్యహరించారని విమర్శించారు. లక్నోలో బిఎస్పి వ్యవస్థాపకుడు కాన్షీరామ్ 19వ వర్ధంతి సందర్భంగా జరిగిన ర్యాలీలో ప్రసంగించిన మాయావతి.. దళిత నేతల స్మారక చిహ్నాలను చక్కగా నిర్వహిస్తున్నారని సీఎం యోగిని ప్రశంసించారు. అఖిలేష్ యాదవ్ అధికారంలో ఉన్నప్పుడు వీటిని పట్టించుకోలేదని విమర్శించారు. "సందర్శకుల నుండి వసూలు చేసిన టికెట్ డబ్బును నిర్వహణ కోసం ఉపయోగించాలని నేను ముఖ్యమంత్రికి లేఖ రాశాను. ఈ డబ్బును వేరే చోటికి మళ్లించబోమని, నిర్వహణ కోసం మాత్రమే ఉపయోగిస్తామని బిజెపి ప్రభుత్వం మాకు హామీ ఇచ్చింది, వారు మాట నిలబెట్టుకున్నందుకు మా పార్టీ వారికి కృతజ్ఞతలు తెలుపుతోంది," అని ఆమె ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దళితుల స్మారక చిహ్నాలకు, పార్కుల్ని అఖిలేష్ యాదవ్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, వాటి నిర్వహణకు ఆయన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేనది అన్నారు. వారు అధికారంలో లేనప్పుడు కాన్షీరామ్ వంటి నేతల గౌరవార్థం సెమినార్లు నిర్వహిస్తామని హడావుడి చేస్తారని చెప్పారు. తన హయాంలో అనేక యూనివర్సిటీలు, సంస్థలకు కాన్షీరామ్ పేరు పెడితే అఖిలేష్ సర్కార్ వాటన్నింటిని మూసేసిందని చెప్పారు. వారు అధికారంలో ఉన్నప్పుడు దళితులు, వెనకబడిన వారు, మైనారిటీలను గుర్తుంచుకోరని దుయ్యబట్టారు.

# ఆయన బలం.. జన బలం

## నవ యువ నిర్మాణ్ నే ఆయన సంకల్పం.



జూబ్లీహిల్స్ అక్టోబర్ 09 ( నేటి శుభోదయప్రతినిధి): రాజకీయంగా ఎన్నో ఎదురు దెబ్బలు, మరెన్నో అవమానాలు కానీ ఏనాడు అదరలేదు , బెదరలేదు. ఆస్తులు ఉన్నా ఆర్భాటం కనపడలేదు. ఇది జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నిక అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రస్తావన.. 2009 ప్రారంభమైన ఆయన రాజకీయ అరంగేట్రం గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలతోనే కొనసాగింది. 2014 ఎంఐఎం పార్టీ నుండి పోటీ చేసి 41 వేల 656 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. 2018 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. మాగంటి గోపీనాథ్ మృతి తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని పార్టీలలో పలువురు నేతలు తమకే టికెట్ అంటూ ప్రచారము హెూరెత్తించారు. అందరికంటే ముందుగానే బిఆర్ఎస్ పార్టీ మాగంటి గోపీనాథ్ భార్య సునీత మాగంటి బరిలో నిలబెట్టారు. ఇక కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అంజన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్ , సిఎన్ రెడ్డి పేర్లు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. అప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇన్చార్జ్ మంత్రులుగా పొన్న ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు జూబ్లీహిల్స్ లో గత నెల రోజులుగా కార్యక్రమాలు చేస్తూ స్థానిక నాయకుల బలాబలాలను ఏఐసీసీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో అనేక సామాజిక అంశాలు, స్థానిక అంశాలను పరిగణలోకి తీసుకొని నవీన్ యాదవ్ కి టికెట్ కేటాస్తున్నట్లు ప్రకటించారు.

### ప్రజలలో అభిమానం...

జూబ్లీహిల్స్ ప్రజలలో నవీన్ యాదవ్ పై అభిమానం ఉంది. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఆయనకు మెరుగైన ఓట్లు రావడమే అందుకు నిదర్శనం. ఈ ఉప ఎన్నికలో ఎంఐఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నవీన్ యాదవ్ కి మద్దతు ఇస్తున్నట్లు వినిపిస్తోంది. ఇదే కనుక నిజమైతే ఒకవైపు ముస్లిం మైనార్టీల మద్దతు, మరోవైపు హిందూ ప్రజల మద్దతు ఆయనకు విజయ అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది. 2014లో పోటీ చేసినప్పుడు వచ్చిన ఓట్లు 41,656 , ఈ ఉప ఎన్నికల్లో అందరి మద్దతుతో డబల్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. మూడుసార్లు జూబ్లీహిల్స్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసినప్పటికీ ఆయన స్థానంలో పోటీ చేస్తున్న మాగంటి సునీత కు ప్రజలు పట్టం కడతారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇప్పటివరకు అయితే జూబ్లీహిల్స్ ప్రచారంలో కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో దూసుకుపోయింది. అధికారంలో ఉన్న పార్టీ కావడంతో కొంత మేలు జరిగే అవకాశం ఉన్నట్లు ప్రజల భావిస్తున్నారు.

## సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టితో మంత్రి తుమ్మల సమావేశం

### సీతారామ ప్రాజెక్టు పనుల వేగవంతానికి చర్యలు మంత్రి తుమ్మల వెల్లడి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు పై కీలక చర్చ జరిగింది. మంత్రి తుమ్మల ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, పెండింగ్ పనుల పరిష్కారం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. గురువారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి దిశానిర్దేశకంగా నిలిచింది. ఖమ్మం జిల్లా అభివృద్ధి బాటలకు మంత్రి తుమ్మల సూచించిన అన్ని ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేషనల్ హైవే పనుల పురోగతి, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపన, భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల, పలు గ్రామీణ రహదారులు, నీటిపారుదల, విద్యుత్, భూసేకరణ సంబంధిత అంశాలు కూడా చర్చకు వచ్చాయి. అభివృద్ధి ఎజెండాగా సాగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ అంశం ప్రధాన చర్చగా నిలిచింది. మంత్రి తుమ్మల ఈ అంశాలపై పూర్తి వివరాలు అందించి, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టేలా సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రాజెక్టు పరిధిలో రైతుల భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను మంత్రి తుమ్మల వివరంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. భూ సేకరణ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మంత్రి తుమ్మల సీఎంను కోరగా తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలు కాపాడుతూ, పనులను వేగంగా పూర్తి చేసే దిశగా స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం%-%భద్రాద్రి జిల్లాల్లో సాగునీరు విస్తీర్ణం గణనీయంగా పెరగడం, వ్యవసాయ రంగం బలపడడం, రైతుల ఆదాయాలు పెరగడం వంటి అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రానికి ఆర్థిక, సామాజికంగా సీతారామ ప్రాజెక్టు కీలక మలుపుగా నిలవనుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఖమ్మం - దేవరపల్లి, అమరావతి - నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేల భూసేకరణకు అడ్డంకులు తొలగించాలని రెవిన్యూ యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారు. ఈ నూతన హైవేల ఇరువైపులా ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులపై సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు, అవసరమైతే ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించి సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను శరే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం ఎర్త్ సైన్స్ స్ యూనివర్సిటీ నూతన భవనాల నిర్మాణానికి రూ.1000 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్టు మంత్రి తెలిపారు. మొదటి సరిగా ప్రారంబిస్తున్న మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ స్ యూనివర్సిటీ తరగతులను గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు మంత్రి తుమ్మల ఆహ్వానించగా, ఎన్నికల కోడ్ ముగియగానే తగు సమయం చూసుకొని వస్తానని తెలిపారు. భద్రాచలం కరకట్ట విస్తరణ పనుల గురించి గౌరవ ముఖ్యమంత్రి కి, ఉపముఖ్యమంత్రి కి వివరించి భద్రాచలం పట్టణాన్ని శాశ్వతంగా గోదావరి వరద నుండి విముక్తి చేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల చేసిన ప్రతిపాదనలపై సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన నిధులు మంజూరు చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పల్లెల్లో పులి పంజా

దట్టమైన అడవుల్లో సంచరించే పెద్దపులులు, చిరుతలు జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. ఆహారం, నీటి కోసం అటవీ సమీప గ్రామాల్లో, కొండ కింద శివారు గ్రామాల్లో వన్యప్రాణుల సంచారం అధికమైంది. నల్లమల అటవీ ప్రాంతంతో పాటు, వెలిగొండ రిజర్వ్ ఫారెస్టు సమీప గ్రామాల్లో చిరుతలు, పెద్దపులులు తరచూ స్థానికుల కంటపడుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వణికిపోతున్నారు. పొలాల్లో పనులకు వెళ్లేందుకు రైతులు, పశువులను మేపేందుకు అడవిలోకి వెళ్లేందుకు పశుపోషకులు జంకుతున్నారు.

కనిగిరిరూరల్/పెద్దదోర్నాల: నల్లమలలో కొన్ని రోజులుగా వన్యప్రాణుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇటీవల జరిగిన పులుల గణనలో పులుల సంతతి పెరిగిన విషయం తేలింది. ప్రసుతం నల్లమల అభయారణ్యంలో 85 వరకు పెద్దపులులు, లెక్కకు మించిన చిరుత పులులు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వర్షాకాలం ఆరంభమైన నాటి నుంచి భారీ స్థాయిలో వర్షాలు కురవకపోవటంతో నల్లమలలో కొంత మేర నీటికి ఇబ్బందులతో పాటు పులుల ఆహార సమస్యలను తీర్చే సాంబార్, కణుతుల వంటి భారీ వన్యప్రాణుల సంచారం లేకపోవటంతో పులులకు ఆహార కొరత ఏర్పడింది. నీరు, ఆహారాన్ని వెతుక్కుంటూ పులులు అటవీ సమీప గ్రామాలకు వస్తుండటంతో స్థానికుల కంటపడుతున్నాయి. కొన్నిసార్లు పశువులపై దాడి చేస్తున్నాయి. ప్రకాశం జిల్లా కనిగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సుమారు 48,500 హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. 7 సెక్షన్‌లు, 16 బీట్‌లు ఉన్నాయి. ప్రధానంగా భైరవకోన, వెలిగొండ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని ప్రాంతాల్లో సుమారు 15 నుంచి 20 వరకు చిరుత పులులు సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కనిగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని వెలిగొండ రిజర్వ్ ఫారెస్ట్‌లోని నాగిరెడ్డిపల్లి, వెదుళ్లచెరువు, గుడిపాటిపల్లి బీట్‌ల పరిధిలోని కొండ కింద శివారు గ్రామాల్లో చిరుత పులి సంచరిస్తోంది. వారం రోజుల క్రితం మరపగుంట్లలో పులి సంచరిస్తున్నట్లు ప్రచురం జరిగింది. ఫారెస్ట్ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పాదముద్రలు సేకరించి 3, 4 ఇంచుల పొడవు ఉన్నట్లు తెలిపారు. పాద ముద్రలను బట్టి అది పెద్దపులి కాదని నిర్ధారించారు. పెద్దపులి పాద ముద్రలు 7, 8 ఇంచుల పొడవు ఉంటాయన్నారు. అక్కడ ఉన్న పాదముద్రల నమూనాలను బట్టి చిరుత పులి, లేదా జంగు పిల్లి అయి ఉంటుందని ఫారెస్ట్ అధికారులు వెల్లడించారు. తాజుగా గత శనివారం రాత్రి ఇమ్మడిచెరువు, రాళ్లపల్లి మధ్య ప్రాంత పొలాల్లో, గ్రామ శివార్లలో బైక్‌పై వెళ్తున్న ఒకరు పులిని చూసినట్లు చెప్పాడు. దీంతో ఆదివారం ఫారెస్ట్ అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి పాదముద్రల నమూనాలను సేకరించారు. ఆ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇటీవల తుంగోడు, చెన్నపునాయిునిపల్లి, మైలుచర్ల బొంతవారిపల్లి, పిల్లిపల్లి బీట్‌లలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో వన్య ప్రాణులతో పాటు చిరుత పులులు కనిపించినట్లు ఫారెస్ట్ అధికారులు వెల్లడించారు.



### యర్రగొండపాలెం రేంజ్ పరిధిలోనూ..

యర్రగొండపాలెం రేంజి పరిధిలోని కొలుకుల బీట్‌లో పెద్దపులి కనబడటంతో రైతులు భయంలో వణికిపోతున్నారు. గత ఆదివారం వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతులకు పెద్దపులి కనిపించింది. దీంతో పొలాలకు వెళ్తున్న రైతులతో పాటు రైతు కూలీలు సైతం భయాందోళనతో వణికిపోతున్నారు. కొలుకుల బీటులోని అటవీ ప్రాంతంలో పెద్దదోర్నాల మండల పరిదిలోని పెద్ద'మ్మలాపురం రైతులకు చెందిన వ్యవసాయ భూములు ఎక్కువగా ఉండటంతో తరచూ వన్యప్రాణులతో సమస్యలు ఎదురవుతున్నాయి. పెద్దపులి సంచారం ఉన్న దేవలూడు ప్రాంతంలో గతంలోనే అటవీశాఖ బేస్ క్యాంపును ఏర్పాటు చేసింది. పులులకు ఆహారం దొరక్క పశువుల మందలు ఉన్న పెద్దదోర్నాల మండలం గండిచెరువు సమీప ప్రాంతాల్లో పెద్దపులుల సంచారం ఎక్కువగా ఉందని పశువుల కాపరులు పేర్కొంటున్నారు. దీనికి తోడు దేవలూడు ప్రాంతంలో నీటి నిల్వలు అధికంగా ఉండటం కూడా పుయిుల సంచారానికి మరో కారణమని పలువురు పేర్కొంటున్నారు. గతంలో పాలుట్లలో తన పొలానికి వెళ్లి తిరిగి వస్తున్న రైతు బాలునాయక్‌పై పెద్దపులి దాడి చేసి గాయపర్చగా, బొమ్మలాపురానికి చెందిన ఓ రైతు ఎద్దును సైతం పులి హతమార్చింది. గ్రామానికి చెందిన దేవలూడు, గండి చెరువు ప్రాంతాల్లోనే ఎక్కువ వ్యవసాయ భూములు ఉండటంతో బొమ్మలాపురం వాసులు ఆందోళున చెందుతున్నారు.

### గిద్దలూరు నియోజకవర్గంలోనూ..

అర్ధవీడు మండలంలోని కొొుత్తూరు, దొనకొండ, వెలగలపాయ, బొల్లుపల్లి, అచ్చంపేట, మాగుటూరు, మోహిద్దీన్‌పురం గ్రామాల పరిధిులో తరచూ పులి సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెలగలపాయ, దొనకొండ, మాగుటూరు సమీపంలోని అటవీ ప్రాంతాల్లో మేతకు వెళ్లిన పశువులపై పులి దాడి చేసి చంపేసిన ఘటనలు ఉన్నాయి. మొహిద్దీన్‌పురం వద్ద కారులో వెళ్తున్న కొందరికి పులి రోడ్డు దాటుతూ కనిపించిందని స్థానికులు చెబుతున్నారు. కంభం మండలంలోని దర్గా కొండ సమీపంలో నెల రోజుల క్రితం పులి అడుగులు కనిపించడంతో ఫారెస్టు అధికారులు పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని సూరేపల్లి సమీపంలో కొండవద్ద పులి అడుగులు ఉన్నాయని స్థానికులు చెప్పగా ఫారెస్టు అధికారులు ట్రాప్ కెమెరాలు బిగించి పరిశీలించారు. వన్యప్రాణులు జనావాసాల్లోకి రాకుండా అటవీ శాఖాధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, అటవీ ప్రాంతాల్లో నీటివనరులు ఏర్పాటు చేయాలని అటవీ సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### పులి సంచారంపై వివరాలు సేకరించాం

పులి సంచారానికి సంబంధించిన వివరాలను సేకరించాం. ఆ ప్రాంతంలో పులి కాలి గుర్తులు లభించాయి. దేములూడు అటవీ ప్రాంతం కాబట్టి పులుల సంచారం ఉంది. పెద్దుబొమ్మలాపురంలో పులి సంచారంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టాం. రైతులు కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవాలి.

### ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం

కనిగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్ద పులులు లేవు. భైరవకోన, వెలిగొండ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో సుమారు 15 నుంచి 20 వరకు చిరుత పులులు ఉన్నాయి. వారం రోజుల నుంచి నాగిరెడ్డిపల్లి, వెదుళ్లచెరువు, గుడిపాటిపల్లి బీట్ పరిధిలోని గ్రామాల్లో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేస్తున్నాం. మన ప్రాంతంలో పెద్ద పులులు లేవు. అయినా కొండ కింద గ్రామాల ప్రజలు ఆరుబయట రాత్రి వేళ నిద్రించవద్దు. పొలాలకు వెళ్లే రైతులు, మేతకు అడవుల్లోకి వెళ్లే వారు ఒంటరిగా పోవద్దు. గ్రామ మొదట్లోనే పశువులను మేపుకోండి. నీటి కోసం, ఆహారం కోసం రాత్రిపూట వన్య ప్రాణులు అడవి నుంచి బయటకు వచ్చే అవకాశం ఉంది.

# శాంతి ప్రణాళిక మొదటి దశకు ఇజ్రాయిల్-హమాస్ ఆమోదం



కైరో : గాజా శాంతి ప్రణాళిక మొదటి దశకు ఇజ్రాయిల్- హమాస్‌లు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించారు. రెండు సంవత్సరాల యుద్ధంలో అతిపెద్ద పురోగతి అయిన శాంతి ప్రణాళిక వివరాలను వెల్లడించారు. యుద్ధాన్ని నిలిపివేయడం, కొంత మంది బందీలను, బదులుగా ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ తెలిపారు. గాజాలో యుద్ధాన్ని ముగించే ఒప్పందం మొదటి దశలోభాగంగా.. 2,000 మంది పాలస్తీనా ఖైదీలకు బదులుగా హమాస్ 20మంది జీవించి ఉన్న బందీలను మార్పిడి చేస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒప్పందం అమలు అయిన 72 గంటల్లోగా ఈ మార్పిడి ఉంటుందని పేర్కొన్నాయి. 2023 అక్టోబర్ 7న యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇజ్రాయిల్ అరెస్ట్ చేసిన జీవిత ఖైదు విధించబడిన 250 మంది పాలస్తీనియన్లను మరియు 1,700మంది ఇతరులకు బదులుగా బందీల విడుదల ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. గాజా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ఈజిప్ట్ అనుబంధ మీడియా అల్ -కహెరా తెలిపింది. గాజాలో ఇజ్రాయిల్ మరియు హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ ప్రణాళిక మొదటి దశపై ఒప్పందం గురువారం నుండి అమల్లోకి రానుదందని మీడియా తెలిపింది.

### కేబినెట్ ఆమోదం తర్వాతే గాజా ఒప్పందం అమలు : ఇజ్రాయిల్

గాజాలో బందీలను విడుదల చేసే ఒప్పందం కేబినెట్ ఆమోదం పొందిన తర్వాతే అమల్లోకి వస్తుందని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ కార్యాలయం గురువారం తెలిపింది. సాయంత్రం సమయంలో జరిగే కేబినెట్ సమావేశంలో ఒప్పందం ఆమోదించబడిన తర్వాతే 72 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుందని నెతన్యాహూ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. బందీలు, పాలస్తీనా ఖైదీల మార్పిడికి సంబంధించిన గాజా ఒప్పందం మొదటి దశకు ఇజ్రాయిల్ మరియు హమాస్ అంగీకరించాయని ట్రంప్ వెల్లడించిన తర్వాత నెతన్యాహూ కార్యాలయం ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

# ముగ్గురు యుడిఎఫ్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ తీర్మానం ఆమోదం



తిరువనంతపురం : శాసనసభలో భద్రతా సిబ్బందిపై దాడికి యత్నించిన ముగ్గురు యుడిఎఫ్ ఎమ్మెల్యేలను కేరళ అసెంబ్లీ గురువారం సస్పెండ్ చేసింది.యుడిఎఫ్ సభ్యులు రోజి ఎం.జాన్, ఎం.విన్సెంట్, సనీష్ కుమార్‌లు సస్పెండ్‌కు గురయ్యారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల మిగిలిన కాలానికి సభకు హాజరుకాకుండా నిషేధిస్తూ కేరళ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అసెంబ్లీ గురువారం ఆమోదించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఎం.బి. రాజేష్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్పీకర్ ఎ.ఎన్.షమ్సీర్‌పై యుడిఎఫ్ సభ్యులు భౌతికంగా దాడి చేయకుండా రక్షణగా నిలిచిన మహిళలు సహా వాచ్ అండ్ వార్డ్ సిబ్బందిని తీవ్రంగా గాయపరిచి, అన్ని హద్దులను దాటారని అన్నారు. యుడిఎఫ్ హింసాత్మక దాడిలో మార్షల్ చీఫ్ ఎం.శిబు కుడి చేతికి తీవ్ర గాయమైందని అన్నారు. ప్రస్తుతం ఆయనకు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయనకు అత్యవసర శస్త్ర చికిత్స జరగాల్సి వుందని అన్నారు. అక్టోబర్ 6న అసెంబ్లీ తిరిగి ప్రారంభమైనప్పటి నుండి యుడిఎఫ్ సభలో తిరుగుబాటు ధోరణిలో వ్యవహరిస్తోందని, శబరిమల అంశంపై హైకోర్టు ఆదేశించిన క్రైమ్ బ్రాంచ్ విచారణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. పదేపదే అసెంబ్లీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తోందని అన్నారు. కీలక బిల్లులపై చర్చలకు దూరంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు వారిపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేసిందని అన్నారు. శబరిమల అంశంపై వాయిదా చర్చకు ప్రభుత్వం అంగీకరించిందని కానీ రాజకీయ ప్రయోజనాల కోసం అబద్దాల ముసుగు వేసేందుకు యత్నిస్తున్న యుడిఎఫ్ ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించిందని అన్నారు. అసెంబ్లీ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు యత్నించిన స్పీకర్ మధ్యవర్తిత్వాన్ని యుడిఎఫ్ తోసిపుచ్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పైకి సైతం వారు దూసుకువచ్చారని, అడ్డుకున్న వాచ్ అండ్ వార్ సిబ్బందిపై పదేపదే దాడి చేశారని అన్నారు. ఎమ్మెల్యే వి.డి.సతీసన్ సభలో భీభత్సం సృష్టించారని అన్నారు. ప్రభుత్వ తీర్మానాన్ని ట్రెజరీ బెంచ్‌లు వాయిస్ ఓటు ద్వారా ఆమోదించాయి.

# జార్ఖండ్‌లో గత పదేళ్లలో

## ఎన్నడూ లేనంత భారీ వర్షపాతం : 458 మంది మృతి



రాంచీ : ఈ ఏడాది జార్ఖండ్‌లో గత పదేళ్లలో ఎన్నడూ లేనంత భారీ వర్షపాతం నమోదైంది. వాతావరణ మార్పుల వల్ల సంభవించిన భారీ వర్షాలకు ఈ ఏడాది 458 మంది మృతి చెందారని తాజాగా రాంచీ వాతావరణశాఖ కేంద్ర డైరెక్టర్ అభిషేక్ ఆనంద్ మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు 1,199.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 18 శాతం ఎక్కువ. విపరీతంగా కురిసిన వర్షాల వల్ల 467 ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇక పాక్షికంగా 8 వేల ఇళ్లు దెబ్బతిన్నాయి. రాంచీ, గుమ్లా, లోహర్‌దాగా, సిమ్‌దేగా జిల్లాల్లో 2,390 హెక్టార్ల పంట నష్టపోయింది. ఒక్క సాహిబ్‌గంజ్‌లోనే గంగా నది నీటిమట్టం పెరగడం వల్ల దాదాపు 20 వేల మంది నిరాశ్రయులయ్యారు. కాగా, ఈ నేపథ్యంలో రాంచీ వాతావరణ కేంద్ర డైరెక్టర్ అభిషేక్ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. 'గత దశాబ్దంలో రాష్ట్రంలో ఇదే అత్యధిక వర్షపాతం. చివరగా 2016లో 1,101.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీనితో పోల్చినా ఈ ఏడాది కురిసిన వర్షపాతం (1,199.5 మి.మీ) ఎక్కువ. వాతావరణ మార్పు, బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. అల్పపీడన కదలికలు కూడా జార?ండ్‌వైపు కదిలాయి. ఈ సీజన్‌లో బంగాళాఖాతంలో అసాధారణంగా ఏర్పడిన అల్పపీడనాల వల్ల తూర్పు, ఆగేయ జిల్లాల్లో తరచూ భారీ వర్షాలు కురిశాయి' అని ఆయన అన్నారు. జార?ండ్‌లో 1,669.5 మి.మీ వర్షపాతంతో తూర్పు సింగ్‌భూమ్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో సరైకేలా %-% ఖర్సవాన్ 1,526.3 మి.మీ, రాంచీ 1,550.2 మి.మీతో నిలిచాయి. వర్షపాతం తగ్గుముఖం పట్టినప్పటికీ అక్టోబర్ 12 వరకు కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

# ప్రజారవాణా వ్యవస్థ కాస్తా.. 'లాభాపేక్ష'కు దారిగా మారింది




ప్రజా రవాణా.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉండేది. ఇదే సూత్రంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకూ పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులు, కార్మికులు, కష్ట జీవులకు ఎంతో ఉపయోగపడుతోంది ఎర్రబస్సు. ఇదే కోవలో ప్యాసింజరు రైళ్లు, ఎమ్ఎమ్‌టీఎస్‌లు జిల్లాలు, రాష్ట్రాల మధ్య వారధిగా నిలిచాయి. ప్రయాణీకులు అతి తక్కువ ఛార్జీతో ఎక్కువ దూరం ప్రయాణించేలా చూడటమే వీటి ముఖ్యోద్దేశం. దాదాపు మూడు, నాలుగు తరాలు ఇలాంటి ప్రజారవాణా వ్యవస్థలు పరిఢవిల్లాయి. కానీ సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావంతో ప్రజారవాణా వ్యవస్థ కాస్తా.. 'లాభాపేక్ష'కు దారిగా మారింది. రద్దీ ఉన్న రూట్లలోనే వీటిని నడుపుతామనే దిశగా ప్రభుత్వాల చర్యలుంటున్నాయి. నిన్నటికి నిన్న పెద్ద పండుగ దసరాకు ఊరెళ్లిన జనానికి 'ప్రజారవాణా' చుక్కలు చూపించింది. ప్రయాణీకుల సంఖ్యకు సరిపడా బస్సులు లేకపోవటం ఒక ఎత్తయితే.. ఉన్న బస్సుల్లోనూ ఛార్జీలను డబుల్ చేయటం, మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించిన బస్సుల సంఖ్యను తగ్గించటంతో ప్రజలు 'ఇదేం ప్రయాణంరా బాబూ.. ఇల్లు గుల్ల, ఒళ్లు గుల్ల..' అనుకున్నారు. ఇదే సమయంలో ఇటు హైదరాబాద్ నగరంలో సైతం సిటీ బస్సు ఛార్జీలను ప్రభుత్వం అమాంతం పెంచేసింది. జంటనగరాల్లో మొదటి మూడు స్టేజీలకు రూ.5, నాలుగో స్టేజీకి రూ.10 చొప్పున పెంచుతూ నిర్ణయించటంతో జనాల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కొత్త డిపోలు, కొత్త ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం ఈ మేరకు ఛార్జీలను పెంచక తప్పటం లేదంటూ ఆర్టీసీ ప్రకటించటం విడ్డూరం. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించకుండా ఇలా ప్రజలపై అదనపు భారాలేయటం శోచనీయం. మరోవైపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక భాగం పల్లెలు ఎర్రబస్సు సౌకర్యానికి దూరమయ్యాయి. వ్యక్తిగత వాహనాలు, ఆటోలు పెరిగిపోవటంతో బస్సుల్లో ఎవరూ ఎక్కటం లేదనే కారణంగా వాటిని ఆపేశామంటూ అధికారులు సెలవివ్వటం గమనార్హం. వాస్తవానికి ప్రజలందరికీ అవసరమైన సమయాల్లో వాటిని తిప్పితే కచ్చితంగా ప్రజలు బస్సులనే ఆదరిస్తారు. అలాగాకుండా బస్సు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో.. గంటల తరబడి రోడ్లపై నిరీక్షించాల్సి రావటంతో విసుగెత్తిన ప్రయాణీకులు.. గత్యంతరం లేక ప్రయివేటు, వ్యక్తిగత వాహనాలను ఆశ్రయిస్తున్న దుస్థితి. ఆర్టీసీ యాజమాన్యం కొత్తబస్సులను కొనుగోలు చేయకపోవటం, ఒకవేళ కొన్నా ఎలక్ట్రిక్ బస్సులకే ప్రాధాన్యమివ్వటం, ఉన్న బస్సులు కాలం చెల్లినవి కావటంతో ప్రజా రవాణా వ్యవస్థ నానాటికీ కుంచించుకుపోతున్నది. దీంతో వ్యక్తిగత వాహనాల సంఖ్య పెరగటమే కాదు.. ప్రయివేటు ట్రావెల్స్ పంట పండుతోంది. ప్రజారవాణా వ్యవస్థ స్థానంలో ఇదే ప్రయివేటుకు లాభసాటి వ్యాపారంగా మారింది. ఇక కరోనాను సాకుగా చూపి.. కేంద్ర ప్రభుత్వం రైళ్లలో ప్రయాణించే పేద ప్రయాణీకుల పట్ల చూపిన వివక్ష, నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు. ఉన్న ప్యాసింజర్ రైళ్లన్నింటినీ (ఒకటీ అరా మినహా) ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి.. వాటి ఛార్జీలను పెంచి, ఆగాల్సిన స్టేషన్ల సంఖ్యను సగానికి సగం తగ్గించి, రైలు బండిని పేదోడికి దాదాపు దూరం చేసింది మోడీ సర్కారు. అదేమంటే 'వందేభారత్ రైళ్లను వేస్తున్నాం.. అత్యాధునిక స్టేషన్లను నిర్మిస్తున్నా మంటూ' గొప్పలు చెబుతున్నారే తప్ప ప్యాసింజర్ రైళ్ల గురించి పట్టించుకోవటం లేదు. ఫలితంగా దసరా పండక్కి రైళు లేక, ఉన్నా వాటిలో బెర్తులు లేక,

ఛార్జీలు తడిసి మోపెడై సగటు ప్రయాణీకుడు నానా అవస్థలు పడ్డాడు. హైదరాబాద్ మహా నగరంలో చౌకరవాణా సదుపాయమైన ఎమ్ఎమ్‌టీఎస్‌లు నామ్‌కే వాస్తేగా మారగా.. మెట్రో రైళ్లు ప్రారంభం నాటి నుంచి నేటివరకూ మూడంటే మూడే బోగీలతో తిరుగుతున్నాయి. దీంతో రద్దీ సమయాల్లో లోకల్ ఆటోల్లో కంటే దారుణంగా మెట్రోల్లో ప్రయాణీకులు ఒకరినొకరు తోసుకుంటూ, తొక్కుకుంటూ ప్రయాణించాల్సి వస్తోంది. వర్షాకాలం, విపరీతమైన ట్రాఫిక్ జామ్‌ల నేపథ్యంలో గత్యంతరం లేని పరిస్థితుల్లో మెట్రోల్లో అవస్థలు పడుతూ జనాలు ప్రయాణం సాగిస్తున్నారు. వెరసి.. రాష్ట్రంలో అటు పల్లెలు, ఇటు పట్టణాల్లో ప్రయాణమంటేనే ప్రజలు బెదిరిపోయే పరిస్థితి. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా పౌర సమాజం మేల్కొనాలి. వాయుకాలుష్యం, విపరీతమైన ట్రాఫిక్‌జామ్‌లు, ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న ఛార్జీలను అరికట్టాలంటే ప్రజారవాణా వ్యవస్థే ఏకైక ప్రత్యామ్నాయ మార్గమనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. అందుకవసరమైన ప్రజాఉద్యమాలు రావాలి. 'ప్రజా రవాణా వ్యవస్థ- సామాన్యుడి హక్కు' అనే చైతన్యంతో పోరాటాలకు ప్రజలు కదలాలి.

# కీలకంగా బీహార్ ఎన్నికలు



ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకంగా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను మంగళవారం ఆదేశించింది. తుది జాబితాలో తొలగింపునకు గురైన వారి అప్పీల్ హక్కుతో పాటు, ముసాయిదా జాబితాతో పోలిస్తే కొత్తగా ఓటు హక్కు పొందిన లక్షలాది మంది గుర్తింపునకు సంబంధించి కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం ఎన్నో ప్రశ్నలు వేసింది. ఓటర్ల జాబితాను పారదర్శకంగా ఉంచాలని ఇసికి సూచించింది. తుది జాబితా ప్రకారం 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అధికారిక లెక్కల ప్రకారమే బీహార్‌లో వయోజన జనాభా ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి 8.22 కోట్లు! దీనిని పరిగణలోకి తీసుకుంటే బీహార్ జనాభాలో పది శాతం మంది ఓటు హక్కు కోల్పోయారు. దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక రాష్ట్రంలో ఇంతమంది ఓటుహక్కు కోల్పోవడం ఒక రికార్డు! అంతేకాదు, ముసాయిదా జాబితాలో ఓటు హక్కు కోల్పోయిన వారిలో 25 శాతం, తుది జాబితాలో ఓటు హక్కు కోల్పోయిన వారిలో 34 శాతం మంది ముస్లింలే! మొత్తం మీద ఆరు లక్షల మంది ముస్లింలు ఓటర్ల జాబితా నుండి తొలగింపునకు గురైనట్లు వార్తలు వస్తున్నాయి. దీని లక్ష్యం ఏమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మహిళల ఓట్లు కూడా పెద్ద సంఖ్యలో గల్లంతైనట్లు చెబుతున్నారు. ముసాయిదాతో పోలిస్తే తుది జాబితాలో కొత్తగా ఓటర్ల జాబితాలో స్థానం పొందిన వాటిలో లక్షల సంఖ్యలో నకిలీ పేర్లు ఉన్నాయన్న అంశం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టు పరిశీలనలో ఉంది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌కు తాజాగా చేసిన ఆదేశాలు ప్రాధాన్యత నంతరించుకున్నాయి. అయితే, ఇప్పటికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిన ఇసి వాటిని ఏమాత్రం పాటిస్తుందో వేచి చూడాల్సిందే! మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. దీనిని దృష్టిలో ఉంచుకునే దళితులు, మైనార్టీల ఓటు హక్కుకు గండికొట్టే ప్రతి ప్రయత్నాన్ని చివరి వరకు అడ్డుకోవాల్సి ఉంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! ఈ తరహా కృషి దేశ లౌకిక పునాదిని కాపాడే ప్రజా ఓటుకు దారితీస్తుంది. అదే జరిగితే మరోసారి దేశానికి దిశా నిర్దేశం చేసిన ఘనత బీహార్‌కు దక్కుతుంది.




# గంగపుత్రుల ఘోష



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత సొంత నియోజకవర్గాల్లో గంగపుత్రులు ఆగ్రహించారు. దీనికి ప్రధాన కారణం పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం. తమ ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందనే అభద్రతా భావం. ఇలాంటి పరిస్థితుల్లో గంగపుత్రులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఉప్పాడ వద్ద పరిశ్రమల వ్యర్థాలతో సముద్రం కలుషితం అవుతున్నదని, ఒ.ఎన్.జి.సి కార్యకలాపాల వల్ల వేటకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ వారు రోడ్ల మీదకు వచ్చారు. ఇటు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో కాలుష్యకారకమైన బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ నిరసన తెలియచేస్తున్న మత్స్యకారులు హోంమంత్రిని నిలదీయాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా తీర ప్రాంతాన్ని కాలుష్య ప్రాంతంగా మార్చటం పర్యావరణానికి తీవ్ర ప్రమాదం. మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోతుంది. భూగర్భ జలాలు కలుషితమౌతాయి. పెట్టుబడులకు సింగిల్ విండో పథకం ద్వారా అనుమతులు ఇస్తున్నారు. దీనితో పెట్టుబడిదారులు ముఖ్యంగా ఫార్మా కంపెనీలు ఈ ప్రాంతంలో విస్తరిస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. తీర ప్రాంత మత్స్యకారులు ఉపాధి లేక వలస బాట పడుతున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో 'బల్క్ డ్రగ్ పార్క్ వద్దు, గంగమ్మ తల్లి ముద్దు' అంటూ స్థానిక మత్స్యకారులు, ప్రజలు గత 25 రోజుల నుండి నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. బల్క్‌డ్రగ్ పార్క్ కోసం 2025 ఆగస్టు 6న పోలీసుల నిర్బంధంతో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి, గృహ నిర్బంధాలు ప్రయోగించారు. అయినప్పటికీ స్థానిక టిడిపి, జనసేన, వైసిపి పార్టీల శ్రేణులు, సాంప్రదాయ మత్స్యకారులు పాల్గొని ముక్త కంఠంతో వ్యతిరేకించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా బల్క్ డ్రగ్ పార్కుకు కావలసిన రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపట్టింది. దీంతో ఆగ్రహించిన మత్స్యకారులు నిరసనకు దిగారు. పోలీసులు మొదట అనుమతి ఇవ్వలేదు. మండుటెండల్లోను తమ గ్రామంలో కాలుతున్న ఇసుకలో కూర్చొని పట్టుదలగా గొడుగులతో నిరసన కార్యక్రమం మొదలుపెట్టారు. వారి పోరాటానికి అన్ని పక్షాలవారు మద్దతు తెలపడంతో టెంట్ వేసుకోవడానికి పోలీసులు అనుమతులు ఇచ్చారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్నారు. ఇంతలోనే బల్క్ డ్రగ్ పార్కు సమీపంలో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టారు. దీనితో స్థానిక మత్స్యకారులు పోరాటాన్ని ఉధృతం చేశారు. చివరికి, 'సెప్టెంబర్ 30న వచ్చి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాన'నే వీడియో సందేశాన్ని హోం మంత్రి ప్రజలకు పంపించారు. దీనితో మత్స్యకారులు తమ సమస్య పరిష్కారం అవుతుందని ఎదురు చూశారు. ఒకరోజు ముందుగానే సెప్టెంబర్ 29న హోం మంత్రి రాజయ్యపేటలో మత్స్యకారులు చేస్తున్న దీక్షా శిబిరం వద్దకు చేరుకొని%ొ%దసరా తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వద్దకు తీసుకెళ్తానని, ఒక కమిటీగా ఏర్పాటు కావాలని సూచించారు. దీనితో అసంతృప్తిగా ఉన్న మత్స్యకారులు తీవ్ర నిరసన తెలియజేశారు. మంత్రి ప్రతిపాదనను స్థానిక ప్రజలు ఎవరూ అంగీకరించలేదు. ప్రజల నుండి తీవ్ర నిరసనను ఎదుర్కొనవలసి వచ్చింది. దీనితో హోం మంత్రి ఒక మెట్టు దిగి పనులు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. ఇది తాత్కాలికమైన ప్రకటన అని స్థానిక మత్స్యకారులకు అర్థమైంది. రాష్ట్ర మంత్రుల నియోజకవర్గాల్లోనే ఇలా వుంటే మిగతా చోట్ల పరిస్థితి ఎలా వుంటుందో అర్థం చేసుకోవచ్చు. మత్స్య సంపదను అభివృద్ధి చేసేందుకుగాను ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో 45 రోజులు పాటు హాలిడే ప్రకటిస్తారు. అలాంటిది 365 రోజులూ పరిశ్రమలు ఉండి, సముద్రం విషతుల్యంగా మారితే తమ జీవన పరిస్థితి ఏమిటనే ఆందోళన వారికి వుంది. ఇప్పటికే హెటిరో మందుల కంపెనీ వల్ల ఈ ప్రాంత మత్స్యకారులకు సముద్రంలో వేట జరగక వలసలు పోయి పస్తులుంటున్నారు. అలాంటిది 'రేపు బల్క్ డ్రగ్ పార్క్ వస్తే మా జీవితాలకు భద్రతత ఏమిట'ని మత్స్యకారులు కుమిలిపోతున్నారు. గత ఎన్నికల ముందు రాజయ్యపేట గ్రామాన్ని సందర్శించిన వంగలపూడి అనిత విషతుల్య పరిశ్రమలకు తాను వ్యతిరేకమని తెలిపారు. హెటిరో పైప్‌లైన్ వేయడంతో చేపలు చనిపోతున్నాయని, 13 సంవత్సరాల పిల్లల నుండి పెద్ద వయస్సువారి వరకు అనేక వ్యాధులతో బాధపడుతున్నారని ఆమె అన్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు, కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధులు రావడానికి ప్రధాన కారణం హెటిరో డ్రగ్ కాలుష్యమని స్వయంగా ఒప్పుకున్నారు. గ్రామ సభలు పెట్టకుండా, ప్రజల ఆమోదం లేకుండా బల్క్‌డిగ్ కంపెనీకి అనుమతులు ఇవ్వబోమని వాగ్దానం చేశారు. ఏవైనా డబ్బులిచ్చి కొనుగోలు చేయగలంగాని, ప్రాణాలను కొనలేమన్నారు. పోరాటాలతోనే రాజయ్యపేటను రక్షించుకోవాలని నాడు హితవు పలికారు. దీంతో అత్యంత విశ్వాసంతో అత్యధిక మెజారిటీతో కూటమిని గెలిపిస్తే నేడు కూటమి ప్రభుత్వం దానికి భిన్నంగా చర్యలు తీసుకోవడంతో మత్స్యకారులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌కు 1270 ఎకరాల భూమి కావాల్సి ఉంది. ఇందులో 450 ఎకరాల భూములు మాత్రమే ప్రభుత్వం సేకరించింది. ఇంకో 820 ఎకరాలు భూములను సేకరించాల్సి వుంది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీతో వర్చువల్‌గా శంకుస్థాపన చేయించింది. ఆ రోజున గ్రామ ప్రజలను పోలీసులు నిర్బంధించారు. పోలీసు నిర్బంధాన్ని అధిగమించిమరీ ప్లేట్లు పట్టుకొని నిరసన తెలియజేశారు. ప్రభుత్వం ఆగకుండా నిర్మాణ పనులు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుండి చట్టాన్ని గౌరవించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నది. పోలీసులు కూడా అత్యుత్సాహంతో అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అయినప్పటికీ ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజలు పోరాటం కొనసాగిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 2020 మార్చి 20న ప్రమోషన్ ఆఫ్ బల్క్‌డ్రగ్ పార్క్ పథకాన్ని ఆమోదించింది. హిమాచల్‌ప్రదేశ్ ఉనా జిల్లా హరోలిలో, గుజరాత్ భరూచ్ జిల్లా జంబుసర్‌లో, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ తొండంగిలో మొదటి దశ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా కాకినాడ ప్రజలు పోరాటం చేయడం వల్ల నేడు నక్కపల్లి ప్రాంతం రాజయ్యపేటలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. దీనిని స్థానిక మత్స్యకారులు, ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలకు పోకుండా పర్యావరణాన్ని నాశనం చేసి ప్రజల జీవనానికి తీవ్ర విఘాతం కలిగించే బల్క్‌డ్రగ్ పార్కును రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620